2-2Pg1FS.qxd:2-2Pg1FS.qxd 1/1/02 8:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

మహిళా సంఘాల బలోపేతానికి 'షీమార్ట్'లు 5లో
ఐదు మెడికల్ హాబ్‌లు, లక్ష ఎహెచ్‌పిలు

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
2-2-2026 సోమవారం సంపుటి: 31 సంచిక: 362 పేజీలు: 16 వెల: 6.50

# ఉన్నత విద్య కోసం మరో పథకం
## పావలా వడ్డీకే రూ.10లక్షల రుణం



**విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు మరో పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఇది ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులుగా వరంగా మారుతుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.
ఉన్నత విద్య కోసం విద్యార్థులు రుణాలు తీసుకోవడానికి ఎటువంటి సెక్యూరిటీ అవసరం లేకుండా, పావలా వడ్డీకే రుణాలను ప్రభుత్వం అందిస్తుందని, ఆ పావలా వడ్డీ భారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ప్రస్తుతం దీనిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం కోసం కసరత్తు చేస్తున్నారు.ఇప్పటికే ఏపీలోని విద్యార్థులకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ క్రమంలోనే కేంద్రం అమలు చేసే పీఎం విద్యాలక్ష్మి పథకంతో దీనిని అనుసంధానం చేసి విద్యార్థులకు వెసులుబాటు కల్పించనున్నారు.
కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం అందుబాటులోకి తీసుకు వచ్చిన పీఎం విద్యాలక్ష్మి పథకం కింద పదిలక్షల రూపాయల వరకు లోన్ తీసుకోవచ్చు.
నాలుగున్నర లక్షల లోన్ పైన ప్రభుత్వమే వడ్డీని భరిస్తుంది. ఇక ఈ లోన్ విషయంలో అర్హత ఉన్న వారికి మూడు విడతల్లో రుణాలను ఇస్తుంది. వీరికి మూడు విడతల్లో రుణాలు మంజూరు కానీ పక్షంలో 15 రోజులలోగా ఈమెయిల్ ద్వారా సమాచారం అందుతుంది.
ఈ పథకం కింద విదేశాలలో విద్యను అభ్యసించాలి అనుకునే వారు కూడా దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది.



ఆదివారం పార్లమెంటుకు బడ్జెట్‌ను సమర్పిస్తున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# 3 కర్తవ్యాల కొత్త పద్దు

### ధరలు తగ్గేవి..
విదేశీ పర్యాటక ప్యాకేజీలు, విదేశీ విద్య, సోలార్ ప్యానెల్స్, కేన్సర్ తదితర ప్రాణాధార 17 ఔషధాలు, అణు విద్యుత్ పరికరాలు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, భారత్‌లో తయారయ్యే స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లెట్లు

### పెరిగేవి..
విలాసవంతమైన వాచ్‌లు, ఆల్కహాల్, సిగరెట్లు, పాన్ మసాలా, కాఫీ రోస్టింగ్ యంత్రాలు, కొన్ని రకాల ఎరువులు, కెమెరాలు. ఆదాయం వివరాలు సరిగా చూపని వారికి విధించే జరిమానా 100% పెంపు

**2026-27 కేంద్రబడ్జెట్‌లో 6 కీలకరంగాల్లో సంస్కరణలు**

**మొత్తం బడ్జెట్: రూ.53.47లక్షల కోట్లు**

**రెవెన్యూ వసూళ్లు: రూ.35.33లక్షల కోట్లు**

**ద్రవ్యలోటు: 4.3%గా అంచనా**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1:** కొత్త ఆర్థికసంవత్సరానికి గాను ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ రూ.53.47 లక్షలకోట్లతోకూడిన బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించారు. గత ఏడాది బడ్జెట్ అంచనాలతోపోలిస్తే స్వల్పంగా బడ్జెట్ స్వరూపం మారింది. ఆదాయ వనరులు రూ.35,33,150 కోట్లు కాగా మూలధన రాబడులే రూ.18,14,165 కోట్లుగా ఉన్నాయి. ఈ మొత్తం రాబడులు 53,47,315 కోట్లుగా పద్దుల్లో పేర్కొన్నారు.ఇక మొత్తంవ్యయం కూడా గత యేడాదితో పోలిస్తే సమాంతరంగాపెరుగుతూ వచ్చింది. గత ఏడాది బడ్జెట్ సవరణ అంచనాల్లో రూ. 49,64,842 కోట్లుగా ఉంటే ఈ ఏడాది బడ్జెట్ అంచనాలు రూ.53,47,315 >>2



# ఇది సంస్కరణల ఎక్స్‌ప్రెస్
## బడ్జెట్‌పై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** "నేటి బడ్జెటు చరిత్రాత్మకమైందనీ, దేశ మహిళల సాధికార భావనకు ఇది అద్దం పడుతోందనీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్ణించారు. భవిష్యత్తుకు రోడ్ మ్యాప్‌గా నిలుస్తుందని చెప్పారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. చరిత్రాత్మక బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మహిళా ఆర్థిక మంత్రిగా వరుసగా తొమ్మిదో సారి దేశ బడ్జెటును ప్రవేశపెట్టి, రికార్డును నెలకొల్పారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ప్రధాని మోడీ తన స్పందనను >>2

# ఎపికి భారీ కేటాయింపులు

**విజయవాడ,ఫిబ్రవరి 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అభివృద్ధికి తాజా బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారీగానే నిధులు కేటాయించారు. అమరావతి రాజధాని అభివృద్ధికి (ఏడీబీ నిధులు) రూ.1128.91 కోట్లు.అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కోసం (జపాన్ నిధులు) రూ.432.09 కోట్లు ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్టులకు రూ.500.99 కోట్లు ఏపీ పట్టణ మంచి, మురుగు నీటిపారుదల నిర్వహణకు రూ.800 కోట్లు ప్రకృతి వ్యవసాయానికి రూ.155.32 కోట్లు రహదారులు, వంతెనల పునర్‌నిర్మాణం కోసం రూ.350 కోట్లు కేటాయించారు.కేంద్ర బడ్జెట్‌లో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీకి సంబంధించి పలు కీలక ప్రకటనలను చేశారు. ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేందుకు చర్యలు తీసుకుంటామని నిర్మలా సీతారామన్ తెలిపారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం 4 రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ మేరకు బడ్జెట్ ప్రసంగంలో ఆమె పేర్కొన్నారు. ఏపీ, ఒడిశా, కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో ప్రత్యేక మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్ నెలకొల్పుతామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మైక్రోవేవ్ , సోలార్ ప్యానళ్లు, క్యాన్సర్ ఔషధాలపై పన్నులు తగ్గిస్తున్నామన్నారు. సెంట్రల్ ఎక్సైజ్ నుంచి బయో గ్యాస్ ద్వారా ఉత్పత్తి అయ్యే సీఎన్ జీకి >>2



## టిటిడి ఇఒ సింఘాల్‌పై బదలీ వేటు
### అదనపు ఇఒ వెంకయ్య చౌదరికి బాధ్యతలు
### ప్రభుత్వ ఆదేశాలు పాటించాల్సిందేనన్న సింఘాల్

**తిరుమల, ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో 2019లో టెండర్ నిబంధనలు సడలించి,ఇష్టానుసారం వ్యవహరించారనే సిబిఐ సిట్ అధికారుల నివేదికలు ప్రామాణికంగా అప్పటి, ప్రస్తుతం టిటిడి ఇఒగా కొనసాగుతున్న అనిల్‌కుమార్ సింఘాల్‌పై ప్రభుత్వం బదలీ వేటువేసింది. ఆదివారం మధ్యాహ్నం రాష్ట్రప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందగానే ఆగమేఘాలపై ఆయన ఇఒ పదవి నుండి తప్పుకుని ఇన్‌ఛార్జి ఇఒగా ప్రస్తుత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి ఆయన అదనపు >>2



## టిటిడి కొత్త ఇఒగా ముద్దాడ రవిచంద్ర 2లో

## పిపిపి విధానంలో 12 రోడ్ల విస్తరణ



**విజయవాడ.ఫిబ్రవరి1. ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పీపీపీ) విధానంలో నగరాల్లో రోడ్లను అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలు కీలక ప్రాంతాల్లో, రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రహదారులు, ప్రధాన కూడళ్లలో పీపీపీ విధానంలో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. సీఎం ఆదేశాలతో ఇప్పటికే కొన్నిచోట్ల డీపీఆర్ లు సైతం అధికారులు సిద్ధం చేశారు. ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పీపీపీ రోడ్ల నిర్మాణంలో భాగస్వామం వహించే ప్రైవేటు నిర్మాణ సంస్థలు 15-30 ఏళ్లపాటు నిర్వహణ బాధ్యతలు వారే చేపడతారు. ఆర్‌అండ్‌బీ రహదారుల్లో వాహన రద్దీ అత్యధికంగా ఉన్న 12 రాష్ట్ర రోడ్లను విస్తరించనున్నారు.పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేపట్టే రహదారులకు రూ.5,233 కోట్లు నిర్మాణ అంచనాగా ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానం . హైబ్రీడ్ యాన్యుటీ మోడల్ (హాం)లలో ఈ రోడ్ల విస్తరణకు అధికారులు 2 ప్రతిపాదనలు ఇచ్చారు. పీపీపీ విధానంలో విస్తరణకు ప్రభుత్వం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో 709 కిలో మీటర్ల పనులు చేపట్టనున్నారు. కొన్ని రోడ్లను 4 లైన్లు, మరికొన్నింటిని 10 మీటర్ల వెడల్పుతో 2 లైన్లుగా విస్తరించనున్నారు. తొలుత పీపీపీ విధానంలో 18 రోడ్లను విస్తరించాలని భావించారు. అదే విధంగా సలహా సంస్థ ద్వారా అధ్యయనం కూడా చేయించారు. వీటిలో 12 రహదారుల విస్తరణకు అవకాశం ఉందని తేలింది. మిగిలిన 6 రోడ్లను విస్తరిస్తే కాంట్రాక్టర్లకు గిట్టుబాటు కాదని, వయబిలిటీ గ్యాప్ ఫండ్‌గా ప్రభుత్వం >>2

# జోగి రమేష్ ఇంటికి నిప్పు



## ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత

**విజయవాడ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు , మంత్రి లోకేశ్‌పై నిన్న అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నేత జోగి రమేశ్‌కు వ్యాఖ్యాల పట్ల టీడీపీ శ్రేణులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసాయి. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు జోగి ఇంటికి నిప్పంటించారు. భారీగా మోహరించిన పోలీసులు ఆందోళనకారులను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మైలవరం, విజయవాడడ పశ్చిమ, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం ప్రాంతాల నుంచి తెదేపా కార్యకర్తల భారీగా తరలి రావడంతో ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత నెలకొంది. తెదేపా శ్రేణులు ముట్టడికి వస్తున్నాయని తెలిసి జోగి రమేష్ ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. ఆయన తండ్రి జోగి మోహనరావు, సతీమణి శకుంతల దేవి, చిన్న కుమారుడు రోహిత్, దాడి సమయంలో ఇంట్లోనే ఉన్నారు. దాడి సమాచారం తెలుసుకుని వైకాపా శ్రేణులు కూడా అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అప్రమత్తమై ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. వైకాపా నేతలు, కార్యకర్తలు జోగి నివాసంలోకి వెళ్లగా తెదేపా కార్యకర్తలు ఇబ్రహీంపట్నం రింగ్ వద్దకు చేరుకుని >>2



2-Pg2exHNWMJQE.qxd:2-Pg2exHNWMJQE.qxd 1/1/02 7:49 AM Page 1



# 3 కర్తవ్యాల కొత్త పద్దు

>> కోట్లుగా ఉంటాయని ఆర్థికమంత్రి వివరించారు. ఇక మూలధన వ్యయం ఈ సారం గణనీయంగా పెరిగింది. గత ఏడాది సవరించిన అంచనాలకంటే ఈసారి బడ్జెట్ అంచనాలు రూ.17,14,523 కోట్లుగా ఉన్నాయి. ఇక రెవెన్యూలోటు రూ.5,92,344 కోట్లుగా ఉంటే ప్రభావిత రెవెన్యూ లోటు రూ.99,642 కోట్లుగా అంచనావేసారు. ఇక ఆర్థికలోటు ఈసారి రూ.16,95,768 కోట్లుగాచూపించారు. రుణేతర రాబడులు వ్యయం మొత్తం 53.5 లక్షలకోట్లుగా అంచనావేసారు. వీటిలో రుణేతర రాబడులు 36.5 లక్షలుకోట్లుగా అంచనావేసారు. కేంద్రం నికర పన్నురాబడులు రూ.28.7 లక్షలకోట్లు ఉంటాయని అంచనాగా ఉంది. మార్కెట్లనుంచి రుణసమీకరణలు రూ.11.7 లక్షలకోట్లవరకూ ఉంటాయని బడ్జెట్‌లోప్రస్తావించారు. సవరించిన మొత్తం వ్యయం రూ.49.6 లక్షలకోట్లుగా ఉంటుంది. వాటిలోమూలధన వ్యయం రూ.11 లక్షలకోట్లు దాటింది. అంటే ఈసారి మూలధన వ్యయాన్ని గణనీయంగా పెంచింది. ఆర్థికలోటును 2026-27 ఆర్థికసంవత్సరానికి స్థూల దేశీయోత్పత్తిలో 4.3శాతంగా ఉంటుందని పద్దుల్లో చూపించారు. 2025-26లో ఆర్థికలోటు బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా 4.4శాతంగానే చూపించారు. ఇక రుణం, జిడిపి నిష్పత్తినిచూస్తే కొత్త సంవత్సరంలో జిడిపిలో 55.6శాతంగా ఉంటుందని అంచనావేసారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌ప్రసంగంలో కొత్త పార్లమెంటుభవనం కర్తవ్యభవన్‌లో మొట్టమొదటి బడ్జెట్‌అని చెపుతూ మూడు కర్తవ్యాలదిశగా తమ బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. సుస్థిర ఆర్థికవృద్ధి, ఉత్పాదకతను పెంచుకోవడం, పోటీతత్వానికి అనుగుణంగా సామర్థ్యం పెంపు, గ్లోబల్ అనిశ్చితిని మనకు అనుకూలంగా మార్చుకోవడం ప్రధానలక్ష్యంగా ఉంచుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ సామర్థ్యం పెంచుకోడానికి అనువైన వాతావరణం కల్పించడంతోపాటు భారత్ ఆర్థికవృద్ధి బాటలో ప్రజలను భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉందని ఆర్థిక మంత్రి వివరించారు. సబ్‌కాసాత్‌సబ్‌కా వికాస్ లక్ష్యంగాచేసుకుని వికసిత్‌భారత్ లక్ష్యసాధన దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆర్థికమంత్రి వివరించారు. కేంద్రంనుంచి నికర పన్ను వసూళ్లు 28.7 లక్షలకోట్లుగా ఉన్నాయి. మార్కెట్లనుంచి రుణసమీకరణలు మొత్తం రూ.17.2 లక్షలకోట్లవరకూ ఉండవచ్చని వీటిలో సెక్యూరిటీలపరంగా కూడా రూ.11.7 లక్షలకోట్లమొత్తం ఉందన్నారు. ఆపరేషన్‌సిందూర్ సామర్థ్యంతో రక్షణ వ్యయాన్ని మరింతగాపెంచారు. కొత్త బడ్జెట్‌లో రూ.7.85 లక్షలకోట్లు కేటాయించారు. గత ఏడాది బడ్జెట్‌లో కేటాయింపులు రూ.6.81 లక్షలకోట్లకంటే ఎనిమిదిశాతం ఎక్కువగా ఉంది. ఇక ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి కొత్త ఆదాయపు పన్నుచట్టం అమలులోకి వస్తుందని కేంద్ర మంత్రి ప్రకటించారు.

**శాఖల వారీగా కేటాయింపులు (రూ.కోట్లలో)**

| | |
|---|---|
| ఆర్థికశాఖ | రూ.19,72,509.48 |
| రక్షణశాఖ | రూ.7,84,678.28 |
| రోడ్డురవాణా హైవేలు.. | రూ.3,09,875.30 |
| రైల్వేలు | రూ.2,81,377.32 |
| హోం వ్యవహారాలు | రూ.2,55,233.53 |
| వినియోగరంగం | |
| ఆహార ప్రజాపంపిణీ | రూ.2,39,521.37 |
| రసాయనాలు | |
| ఎరువులు | రూ.17,70,061.47 |
| వ్యవసాయం | |
| రైతు సంక్షేమం | రూ.1,40,528.78 |
| విద్యశాఖ | రూ.1,39,289.48 |
| ఆరోగ్యం | |
| కుటుంబసంక్షేమం | రూ.1,06,530.42 |
| కమ్యూనికేషన్లు | రూ.1,02,267.02 |
| జల్‌శక్తి | రూ.94,807.84 |
| హౌసింగ్ | రూ.85,522,39 |
| సైన్స్ టెక్నాలజీ | రూ.38,260.94 |
| పునరుత్పత్తి విద్యుత్ | రూ.32,914.67 |
| కార్మిక, ఉపాధిరంగం | రూ.32,666.31 |
| పెట్రోలియం, గ్యాస్ | రూ.30,44.3.22 |
| విద్యుత్ | రూ.29,996,85 |
| మహిళా శిశుసంక్షేమం. | రూ.38,183.06 |
| ఎంఎస్ఎంఇ రంగం | రూ.24,566.27 |
| అణువిద్యుత్ | రూ.24,123.92 |
| విదేశాంగశాఖ | రూ.22,118.97 |
| ఎలక్ట్రానిక్స్ ఐటిశాఖ | రూ.21,632.96 |
| వాణిజ్యం పరిశ్రమలు | రూ.17,843.90 |
| గిరిజన వ్యవహారాలు | రూ.15,421.97 |
| సామాజిక న్యాయం | |
| సాధికారత | రూ.15,357.31 |
| ఖగోళ అంతరిక్షవిభాగం | రూ.13,705.63 |
| వృత్తినైపుణ్యం | రూ.9885.80 |
| మత్స్య,పశుసంవర్ధకశాఖ | రూ.8915.26 |
| భారీ పరిశ్రమలు | రూ.7839.90 |
| ఈశాన్యరాష్ట్రాలఅభివృద్ధి | రూ.6812.30 |
| కార్పొరేట్ వ్యవహారాలు | రూ.5561.86 |
| న్యాయశాఖ | రూ.5513.39 |
| అర్థగణాంకశాఖ | రూ.5502.89 |
| వస్త్రపరిశ్రమ | రూ.5279.01 |
| ఓడరేవులు,వాటర్‌వేస్ | రూ.5164.80 |
| యువజన, క్రీడలు | రూ.4479.88 |
| ఆయుష్ | రూ.4408.93 |
| ఆహారశుద్ధిపరిశ్రమలు | రూ.4064.16 |
| గనులశాఖ | రూ.3806.45 |
| ఎర్త్‌సైన్సెస్ | రూ.3789.23 |
| పర్యావరణం, అడవులు | |
| వాతావరణ మార్పులు | రూ.3759.46 |
| బొగ్గు | రూ.3635.32 |
| సాంస్కృతికం | రూ.3416.63 |
| మైనార్టీ వ్యవహారాలు | రూ.3,400 |
| ప్రజాఫిర్యాదులు | |
| పింఛన్లు | రూ.2662.01 |
| పర్యాటకరంగం | రూ.2438.40 |
| పౌరవిమానయానం | రూ.2102.87 |
| ప్రెసిడెంట్,పార్లమెంట్ | |
| యుపిఎస్‌సి | రూ.2083.83 |
| సహకారరంగం | రూ.1744.74 |
| ప్రణాళికా విభాగం | రూ.1232.16 |
| పంచాయితీరాజ్ | రూ.1190.16 |
| ఉక్కు పరిశ్రమలు | రూ.443.18 |
| పార్లమెంటరీ వ్యవహారాలు | రూ.68.45 |



ఆదివారం శాంతిపురం మండలం తుమ్మిశి వద్ద సంజీవని ప్రాజెక్టు గురించి ప్రజలతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

## శ్రీవారితో పెట్టుకుంటే ఈ జన్మలోనే శిక్ష: సిఎం చంద్రబాబు

**కుప్పం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామితో ఎవరైనా పెట్టుకుంటే ఈ జన్మలోనే శిక్ష ఉంటుందని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో మీడియా సమావేశం సందర్భంగా సిఎం తిరుమలడ్డూ వివాదంపై పాత్రికేయులతో మాట్లాడారు. తిరుమల శ్రీవారు తమ కులదైవం అని తాను నమ్మే దేవుడని పేర్కొన్నారు. తిరుమలకు పూర్వవైభవం తేవాలని కృషి చేస్తున్నటు చెప్పారు కల్తీ నెయ్యి వ్యవహారంలో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డిడిబి)నివేదికఅందించిందని అందులో కల్తీ నెయ్యి అని నివేదికలో పేర్కొన్నారన్నారు. దీనిపై సిట్ దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వగా తాను క్షమాపణలు చెప్పాలని నానాయాగీ చేశారన్నారు. తాను సిఎంగా ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా శ్రీవారి దర్శనం కోసం మహాద్వారం గుండా వెళ్లే అవకాశం ఉన్నా తాను వెళ్లనన్నారు. సామాన్యభక్తుడిగానే స్వామివారి దర్శనానికి వెళ్తానని పేర్కొన్నారు. అపచారం, మహాపాపం చేసి కప్పిపుచ్చుకునేందుకు తిరిగి తనపైనే దాడి చేస్తున్నారన్నారు.

## కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తున్నా: డి.సిఎం పవన్



**విజయవాడ.ఫిబ్రవరి 1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోదీ దార్శనిక నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం సమర్పించిన 2026- 2027 కేంద్ర బడ్జెట్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. భారతదేశ ఆర్థిక పునాదులను బలోపేతం చేసే భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని సంస్కరణల ఆధారిత, యువత ప్రేరేపిత బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని తాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానుని తెలిపారు.ఈ బడ్జెట్ భారతదేశం ..వికసిత్ భారత్ వైపు ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ఉపాధి కల్పన, ఆవిష్కరణ, నగర ఆర్థిక ప్రాంతాలు, హైస్పీడ్ రైలు కారిడార్లపై ప్రాధాన్యత ప్రాంతాలు, రంగాల్లో వృద్ధిని పునర్నిర్మిస్తుందని పేర్కొన్నారు. ప్రధాన కేంద్రాలను అనుసంధానించే హై స్పీడ్ రైలు లింక్‌ల అభివృద్ధి ద్వారా.. మౌలిక సదుపాయాల కల్పనతో లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తుందని చెప్పారు. అలాగే స్థిరమైన రవాణాను ప్రోత్సహిస్తుందని వివరించారు. ఏపీ కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో అరుదైన భూమి కారిడార్లు, తూర్పు తీర పారిశ్రామిక కారిడార్, మెరుగైన ప్రజా మూలధన వ్యయం, మత్స్యకార అభివృద్ధి, తీరప్రాంత లాజిస్టిక్స్‌కు ప్రాధాన్యత ఇచ్చారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఏపీ వ్యాప్తంగా పెట్టుబడి వృద్ధి, పెద్ద ఎత్తున ఉపాధి, సమగ్ర అభివృద్ధిని సాధిస్తాయని తెలిపారు. రాష్ట్రాలకు సాధికారత కల్పించడం, మధ్యతరగతిని బలోపేతం చేయడం ద్వారా స్వావలంబనతో కూడిన భారతదేశాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## నేటి నుంచి మంత్రి నారాయణ నాలుగురోజుల విదేశీ పర్యటన

**విజయవాడ.ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:**అధికారిక పర్యటన కోసం మంత్రి నారాయణ యూకే, ఖతార్ లలో పర్యటించనున్నారు. ఈ నెల 2,3 తేదీల్లో లండన్, 4,5 తేదీల్లో దోహాలో మంత్రి పర్యటన చేయనున్నారు. మంత్రితో పాటు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్ వెళ్లనున్నారు. అమరావతి నిర్మాణంలో పలు ప్రాజెక్టుల అభివృద్ధికి లండన్, దోహాలో అధ్యయనానికి మంత్రి బృందం వెళ్తున్నట్లు సమాచారం. అమరావతిలో టూరిజం ప్రాజెక్టులు, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం పలు ప్రాంతాలను మంత్రి పరిశీలించనున్నారు. అనంతరం 5న అమరావతికి మంత్రి బృందం చేరుకోనున్నారు.

## ఎపికి భారీ కేటాయింపులు

>> మినహాయింపు ఇస్తామన్నారు. మైక్రో అవెన్స్ పై, పౌర విమానాల విడిభాగాలపై పన్ను తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఏపీలో గూగుల్ భారీ డేటా సెంటర్ ఏర్పాటుపై బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ స్పష్టత గూగుల్ మాత్రమే కాదు, రైడెన్ ఇన్ఫో డేటా సెంటర్, మరిన్ని డేటా సెంటర్ల ఏర్పాటుకు కేంద్ర ఈ నిర్ణయంతో రెడ్ కార్పెట్ పరిచింది. టాక్స్ హాలిడే ప్రకటించి కేంద్రం తీసుకున్న నిర్ణయం ద్వారా విదేశీ పెట్టుబడులు పెరగడమే కాకుండా, దేశంలో ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా సృష్టించబడతాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఆయా ప్రాంతాలలో పెట్టుబడులు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే ప్రకటించడం ద్వారా భారత్‌ను గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ టాక్స్ హాలిడే నిర్ణయంతో క్లౌడ్ సేవలు సంస్థలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

## ఇది సంస్కరణల ఎక్స్‌ప్రెస్

>> తెలియజేస్తూ సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. "ఈ బడ్జెట్ అనేక అవకాశాలకు రాచబాటను వేసింది ఇది భారత వర్తమాన కలల్ని నెరవేర్చడంతో పాటు, ఉజ్వల భవితకు బలమైన పునాదిని కూడా వేస్తుంది" అని ప్రధానమంత్రి తెలిపారు. 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు భారత్‌కు ఈ బడ్జెటు రెక్కలు తొడుగుతుందని ఆయన స్పష్టం చేశారు. భారత్‌లో ప్రస్తుతం సంస్కరణల ఎక్స్‌ప్రెస్ పరుగులు తీస్తోందనీ, ఈ బడ్జెటుతో ఈ ఎక్స్‌ప్రెస్ ఒక కొత్త శక్తినే కాకుండా ఓ కొత్త జోరును కూడా అందుకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌లో వృద్ధిలోకి రావాలని తపించిపోతున్న, ధైర్యవంతులైన, ప్రతిభావంతులైన యువతకు వారు ఉవ్వెత్తున ఎగరడానికి విశాల గగనాన్ని బడ్జెటు వారి ఎదుట ఆవిష్కరించిందని ఆయన అన్నారు. ద్రవ్య లోటును తగ్గించడం, ధరల పెరుగుదలకు కళ్లెం వేయడం, అదే సమయంలో అధిక మూలధన వ్యయానికీ, అధిక అభివృద్ధికీ పూచీని ఇవ్వడం.. వీటిపై దృష్టిని కేంద్రీకరించిన అద్వితీయ బడ్జెటు ఇదని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.భారత్‌లోని 140 కోట్ల మంది పౌరులు సంతృప్తి చెందడం లేదనీ, త్వరలో ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని దేశ ప్రజలు దృఢంగా తీర్మానించుకొన్నారనీ ఆయన స్పష్టం చేశారు. ఇది లక్షలాది భారతీయుల ఉమ్మడి సంకల్పమని ఆయన అన్నారు.

## పిపిపి విధానంలో 12 రాష్ట్ర రోడ్ల విస్తరణ

>> ఎక్కువ నిధులు వెచ్చించాల్సి ఉంటుందని, భూ సేకరణకు కూడా బాగా ఖర్చు చేయాల్సి వస్తుందని గుర్తించారు. దీంతో ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం 51 కిలో మీటర్లు, గుంటూరుపర్చూరు 41కి.మీ., ఏలూరుమేడిశెట్టివారి పాలెం 70 కి.మీ., విజయనగరంపాలకొండ రోడ్ 70 కి.మీ., రాజంపేటగూడూరు 94 కి.మీ., కళింగపట్నంశ్రీకాకుళంపార్వతీపురం రోడ్ 108కి.మీ., విస్తరణను ప్రస్తుతం చేపట్టాలి అనుకోవడం లేదు. రహదారులను విస్తరించాక 15 నుంచి 30 ఏళ్ల పాటు కాంట్రాక్టర్లు నిర్వహణ బాధ్యతలు చూడనున్నారు.రోడ్ల విస్తరణకు రూ.5,233 కోట్లు నిర్మాణ వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. భూ సేకరణకు, రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ లైన్లను పక్కకు జరపనున్నారు. వీటి యుటిలిటీస్ షిఫ్టింగ్‌కు కలిపి సుమారుగా రూ.2,459 కోట్లు అవుతుంది. ఈ ఖర్చును అంతా రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. 12 రోడ్ల విస్తరణ పనులు కాంట్రాక్టర్లు చేశారు. వీరు పలు చోట్ల టోల్ వసూలు చేస్తారు. అయినా సరే ఆ ఫీజులు ఏమాత్రం సరిపోవు. దీంతో కాంట్రాక్టర్లకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.1,691 కోట్ల మేర బీవోటీ కేటాయించారు. అసలు బీవోటీ అనగా నిర్మించు, నిర్వహించు, బదలాయించు అని అర్థం. గడువు ఉన్నంత కాలం మాత్రమే కలిపి చెల్లిస్తారు. ఇందులో రాష్ట్రం రూ.622 కోట్లు, కేంద్రం రూ.1,069 కోట్లు చెల్లించనున్నాయి. మంగళగిరితెనాలినారాకోడూరు, గుంటూరు బాపట్ల (రెండు రోడ్లూ కలిపి) 89 కిమీ 4 నాలు వరుసల్లోరూ.865 కోట్లతో నరసాపురం- తాడేపల్లిగూడెం 51కిమీ4వరుసలో రూ. 419కోట్లుతో.కాకినాడ- రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు 60కిలో మీటర్లు 4వరుసల్లో రూ.680 కోట్లుతో ఒంగోలు- పొదిలిబెస్తవారిపేట 109కి.మీ4/2 వరుసల్లో రూ.611కోట్లు చిలక పాలెం - రామభద్రపురంరాయగడ131కిలో మీటరు 4/2 వరుసల్లో రూ.1,172 కోట్లుతో సోమందేపలి- హిందూపురం- తూముకుంట రోడ్డు 39కిలో మీటర్లు4/2 వరుసల్లో రూ.270 కోట్లు నర్సీపట్నం -తాళ్లపాలెం 31కిమీ రోడ్డు2వరుసల్లో రూ.101కోట్లుతో కాకినాడ- జొన్నాడ రోడ్డు43 కిలో మీటర్లు 2వరుసల్లో రూ.425కోట్లుతో దామాజీపలి- నాయనపల్లి రోడ్డు 60కిలో మీటర్లు 2 వరుసల్లో రూ.338కోట్లుతో,ప్యాపిలి- బనగానపల్లి54కిమీ రోడ్డు 2 వరుసల్లో రూ.171 కోట్లుజమ్మల మదుగ- కొలిమిగుండ్ల రోడ్డు 42కిలో మీటర్లు రూ.181 కోట్లు పీపీపీ పద్ధతిలో నిర్మిస్తారు.



ఆదివారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు హల్వా తినిపిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## హైకోర్టులో అంబటి భార్య హౌస్ మోషన్ పిటిషన్

**విజయవాడ,ఫిబ్రవరి 1, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి అంబటి రాంబాబు అర్ధాంగి విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. తనతో పాటు సుమారు 60 మందిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని ఆరోపిస్తూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే, తాడేపల్లిలో పోలీసులు తనను, తనతో ఉన్నవారిని అక్రమంగా నిర్బంధంలో ఉంచారని విజయలక్ష్మి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఉందని, తనకు భద్రత కల్పించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని ఆమె ఆరోపించారు.ఈ నేపథ్యంలో తనకు, తన కుటుంబానికి రక్షణగా 24 గంటల పాటు పోలీసు భద్రతను ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని ఆమె కోర్టును అభ్యర్థించారు. పోలీసులు తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నారని, ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ హౌస్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరపాల్సి ఉంది.

## జోగి రమేష్ ఇంటికి నిప్పు

>> నిరసన తెలుపుతున్నారు. కల్తీ మాటలతో తెదేపా కల్తిగా మారింది. మంత్రి లోకేశ్‌కు చిప్ దెబ్బతింది. బుద్ధి తక్కువ రాజకీయాలు మానుకోవాలి. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని నాశనం చేశారు. తిరుపతి లడ్డూలో కల్తీ అంటూ చేసిన ప్రచారాన్ని సిట్ నిగ్గు తేల్చింది. తెదేపా నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పూజా కార్యక్రమాలు నిర్వహించా అంటూ జోగి రమేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇంకా పత్రికలో రాయలేని భాషలో లోకేశ్‌ను దూషించారు. ఇబ్రహీంపట్నం ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం జోగి రమేష్ మీడియాతో మాట్లాడారు. తెదేపా కల్తీ నాయకత్వంలో నడుస్తోంది. తిరుపతి లడ్డూ కల్తీ అన్నావు, పరకామణి కేసు అన్నావు. కల్తీ మద్యం అని కేసు పెట్టావు. కల్తీ మద్యం కేసుపై మాట్లాడుకోవడానికి చంద్రబాబు, లోకేశ్ రండి. సొంత సిట్ వేసుకొని నన్ను జైల్లో పెట్టి రాక్షసానందం పొందారు అంటూ ఆవేశంగా మాట్లాడారు.ఈ మాటలను టీడీపీ కార్యకర్తలు తీవ్రంగా పరిగణించి ఆయన ఇంటిపై దాడి చేసారు.

## మాజీ మంత్రి జోగి రమేశ్‌కు మాజీ సిఎం జగన్ ఫోన్

**విజయవాడ.ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేశ్‌ను వైసిపి నేత వైయస్. జగన్ పరామర్శించారు.జోగి రమేశ్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన వైయస్.జగన్ ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్న జగన్ ప్రశ్నించేవారిని భయపెట్టడానికే చంద్ర బాబు హింసాజ్వాలను రాజేస్తున్నారన్న వైయస్.జగన్ అవే మంటలు చంద్రబాబు సర్కార్‌ను దహించి వేయక తప్పదన్న వైయస్.జగన్ పార్టీ మొత్తం అండగా ఉంటుందంటూ జోగి రమేశ్‌కు ధైర్యం వైయస్.జగన్ చెప్పారు.

## టిటిడి కొత్త ఇఒగా ముద్దాడ రవిచంద్ర

**తిరుమల, ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన వ్యవహారాలు చక్కబెట్టేందుకు ఇఒగా నియమితులైన సీనియర్ ఐఎఎస్ అధికారి, సిఎం కార్యాలయం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర నిజాయితీ. సమర్థవంతమైన అధికారి అని అధికార వర్గాల్లో చర్చమొదలైంది. ఏశాఖలో ఏ బాధ్యతల్లో ఉన్నా తనకు అప్పగించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించే అధికారిగా రవిచంద్ర పేరుతెచ్చుకున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వ్యక్తిగత పేరు కంటే ప్రభుత్వానికి పేరురావాలని ఆయన కష్టపడి పనిచేసే తత్వం అలవరచుకున్నారనేది ఆయన అనుచరుల మాట. 1996 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన శ్రీకాకుళం జిల్లా వాసి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003లో రంగారెడ్డిజిల్లా సంయుక్తకలెక్టర్‌గా అప్పట్లో సంచలనం సృష్టించారు. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో మంచి అధికారిగా పేరుంది. 2008-2009లో ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా, అంతకుముందు డిఆర్‌డిఎ పిడిగా బాధ్యతలు నిర్వహించారు, చిత్తూరుజిల్లాతో మంచి అనుబంధం కలిగి ఉన్నారు. జిల్లా కలెక్టర్‌గా ఆయన జిల్లాప్రజలకు చేరువై అనేక సమస్యలు పరిష్కారంలో తనదైన శైలిలో పాలనసాగించారని అధికారవర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఆయన ఆర్థికశాఖ, సాంఘిక సంక్షేమం, వైద్యఆరోగ్యశాఖల్లో కీలక పదవుల్లో సమర్థవంతమైన పనితీరు సాగించారు. ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేషీలో ముఖ్యకార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రానున్న మార్చిలో ఆయన రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూడా నియమితులయ్యేందుకు రంగం సిద్ధమైంది. అయితే అనూహ్యంగా టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ బదిలీతో ఆ స్థానంలో ఎంతో కీలకమైన, దేవుని చెంత విధులు నిర్వహించే అవకాశం,అదృష్టం కలిగింది. టిటిడి ఇఒగా నియమితులైన రవిచంద్ర త్వరలోనే తిరుమలకు చేరుకుని అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు. అప్పటివరకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇన్‌ఛార్జి ఇఒగా కొనసాగుతారు.

## టిటిడి ఇఒ సింఘాల్‌పై బదలీ వేటు

>> బాధ్యతలు అప్పగించారు. చివరగా ఆదివారం ఉదయం ఇఒ హోదాలో అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు ఇష్టదైవం తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని భారమైన హృదయంతో ఆలయం వెలుపలకు వచ్చారు. ప్రభుత్వం తీసుకునే ఎలాంటి నిర్ణయాలు, ఆదేశాలను అమలుచేయాల్సిందేనని తనను కలసిన మీడియాప్రతినిధులతో తెలిపారు. దేవుని చెంత రెండవసారి పనిచేసే అవకాశం కలగడం, ఆ స్వామివారి ఆశీస్సులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సీనియర్ ఐఎఎస్ అధికారి అయిన అనిల్‌కుమార్‌సింఘాల్ టిటిడి పాలనలో అనుభవం ఉండటంతో గతంలో 2017 నుండి 2020అక్టోబర్ వరకు ఇఒగా ఆయన సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. పలు సంస్కరణలు, నూతన దర్శన విధానాల అమలులో కొంతవరకు సఫలీకృతులయ్యారు. 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కూడా ఏడునెలలు ఇఒగా పనిచేశారు. ఆ సమయంలో అప్పటి వైసిపి నేతృత్వంలోని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన కొలువుదీరిన బోర్డు పెద్దలు నెయ్యి టెండర్లులో నిబంధనలు పూర్తిగా మార్పుచేసి తమకు అనుకూలంగా మార్చుకున్నా ఇఒ హోదాలో అధికారులతో కలసి దీన్ని అడ్డుకోలేదనే తాజాగా సిబిఐ సిట్ నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా ఐదునెలలుగా ఇఒగా రెండవసారి వచ్చి కొనసాగుతున్న సింఘాల్ తప్పిదం ఉందని స్పష్టం కావడంతో బదిలీ చేసింది.సిఎం చంద్రబాబునాయుడు 2025లో జరిగిన కొన్ని తప్పిదాలతో ,బోర్డుతో సఖ్యంగా లేరనే ప్రభావంతో అప్పటి ఇఒ శ్యామలరావును బదిలీ చేసి ఆ స్థానంలో టిటిడిలో ప్రక్షాళనకు,గతంలో అదుపుతప్పిన అస్తవ్యస్థ పాలనను గాడిలో పెట్టడానికి సింఘాల్‌ను ఇఒగా నియమించడం ప్రత్యేకత .అయితే ఇప్పుడు ఆయనపై వచ్చిన ఆరోపణలు, సిట్ నివేదికలతో ఇఒ పదవినుండి తప్పించి సాధారణ పరిపాలన విభాగంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులు వెలువడ్డాయి.

**'కల్తీనెయ్యి'పాపంలో ఇంకెందరిపై వేటో?:** 2019-24 మధ్యకాలంలో వైసిపి నేతృత్వంలోని టిటిడి బోర్డు పెద్దలు చేసిన తప్పిదాలు, అక్రమాలకు లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనే పాపంలో రానున్న రోజుల్లో ఇంకెందరిపై వేటు పడుతుందనేది టిటిడి వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. పాలనలో సమర్థవంతమైన అధికారిగా పేరుతెచ్చుకున్న సింఘాల్‌నే కల్తీనెయ్యిఘటనలో సిఎం ఉపేక్షించలేదు. ఈ నేపథ్యంలో టిటిడిలో ప్రస్తుతం ముఖ్య గణాంకాధికారి(ఎఫ్ఎసిఎఒ)గా కొనసాగుతున్న ఓ.బాలాజీపై కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం.ఇంకా గత టిటిడి బోర్డు పెద్దలు, కొందరు టిటిడి అధికారులు మాజీ జిఎం పేరూరు జగదీశ్వర్‌రెడ్డి, పి.వెంకటరామసుబ్రమణ్యం, పి.మురళీకృష్ణ తోబాటు ఇలా వరుసగా టిటిడి ఎస్వీ గోశాల మాజీ డైరెక్టర్ డాక్టర్ హరినాధరెడ్డి, డెయిరీ టెక్నాలజీ నిపుణులు డాక్టర్ ఎం.మహేందర్, డాక్టర్ వి.వెంకటసుబ్రమణియన్, ఎం.విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ బత్తులసురేంద్రనాథ్, డాక్టర్ కె.జయ రాజారావులను నిందితులుగా సిట్ పేర్కొని ఛార్జిషీట్ దాఖలు చేయడంతో అధికారుల ప్రమేయంపై ఏం జరగుతుందనేది అంతుచిక్కని విషయమే.

## అంబటి రాంబాబుకు 14 రోజులు రిమాండ్

గుంటూరు,ఫిబ్రవరి 1: ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలుచేసారన్న ఆరోపణలపై అరెస్టు అయిన వైఎస్సార్సీపీనేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు 14 రోజులు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. అంబటిని శాంతిభద్రతల దృష్ట్యా రాజమండ్రి జైలుకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్యపరీక్షలు పూర్తిచేసిన తర్వాత అంబటిని స్పెషల్‌మొబైల్‌కోర్టులో హాజరపరిచిన పోలీసులు అంబటి వివాదాస్పద ప్రకటనలతో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నదని ఆయనపై 16 కేసులు నమోదయి ఉన్నాయని పోలీసులు వాదనలు వినిపించారు. కుట్రపూరితంగానే కేసులునమోదుచేసారని వాదనలు చేసినా న్యాయమూర్తి మాత్రం 14 రోజులు రిమాండ్ విధించారు. మరో కేసులో స్టేషన్ బెయిల్ లభించింది.

## వారం - వర్జ్యం

02-02-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, శ్రవణ కార్తె
కృ.పాడ్యమి రా.1.55
ఆశ్లేష రా.10.51
వర్జ్యం : ఉ.10.33-12.06
దు.మ.12.45-1.31, 2)మ.3.02-3.48
శుభసమయం : ఉ.6.15-7.00, సా.6.15-7.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా వుంటుంది.వస్త్ర లాభం.

**వృషభం:** ముఖ్యమైన విషయాలలో ఆచితూచి ముందుకు సాగండి. వివాదాలకు దూరంగా వుండండి.కొత్త మిత్రులు పరిచయం.

**మిథునం:**సన్నిహితులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో మెలుకువ అవసరం. ధన లాభం.

**కర్కాటకం:**భూ వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.శ్రమ అధికం.

**సింహం:** జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య:** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఋణాలు తీరుతాయి.

**తుల :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. ఆదాయ, వ్యయాలలో సమతుల్యత లభిస్తుంది.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృశ్చికం:**కారణం లేని చికాకులు చోటు చేసుకుంటాయి. పెద్దల సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. శ్రమ అధికం.

**ధనుస్సు:** ఒకే సమయంలో అనేకమైన పనులు సానుకూలపరుచుకోవలసి వస్తుంది. వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:**కార్యాలయంలో స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు.వాహన సౌలభ్యం.

**కుంభం:**కుటుంబ సభ్యులతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు సమసిపోయే విధంగా సూచిస్తోంది.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** తొందరపాటుతనం వద్దు. దూరప్రాంతాల నుండి అందిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3-2P g3exHMNWJQE.qxd OK:3-2P g3exHMNWJQE.qxd 1/1/02 8:02 AM Page 1





వివేకానంద మానవ వికాస కేంద్ర ప్రారంభోత్సవంలో వెంకయ్యనాయుడు, గౌతమానంద మహరాజ్, కొరటాల శివ, గోకరాజు గంగరాజు తదితరులు

# మానవత్వమే దైవత్వం

## అదే వివేకానందుని కీలక సందేశం

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: మానవత్వమే దైవత్వమని, అదే వివేకానందుని కీలక సందేశమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖానించారు రామకృష్ణ మిషన్ అంటే విలువలు నేర్పే విశ్వవిద్యాలయం... సమాజ నిర్మాణానికి శక్తి కేంద్రమని అభిప్రాయపడ్డారు. రామకృష్ణ మిషన్ నేతృత్వంలో నిర్మితమై ప్రారంభించుకున్న విహెచ్ఇసి కేవలం భవన నిర్మాణం కాదన్నారు. శీలసంపదకు నిలయం సాక్షాత్తు దేవాలయంగా ఆయన అభివర్ణించారు. యువత భవితకు విహెచ్ఇసి ఒక విజ్ఞాన దీపికగా వెలుగులు పంచుతుందని మాజీ ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. విజయవాడ గాంధీనగర్‌లో రూ. 8.5 కోట్లతో నిర్మించిన వివేకానంద మానవ వికాస కేంద్ర ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వీహెచ్ఈసీ భవనంలోని రెండో అంతస్తులో వివేకానంద మానవ వికాస కేంద్ర ప్రారంభోత్సవంలో భక్తి, దేశభక్తి వంటి అంశాలపై చేసిన ఇచ్చిన ప్రవచన సందేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన పుస్తక విక్రయశాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించారు. బిజెపి శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజుతో కలిసి భవన నిర్మాణ ఫలకాన్ని గౌతమానంద మహరాజ్ సహా స్వామీజీల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, సినీ దర్శకులు కొరటాల శివ, విజయవాడ రామకృష్ణ మిషన్ కార్యదర్శి వినిశ్చలానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి శ్రీ నరసింహస్వామి వార్లకు అపూర్వస్వాగతం

# పవిత్ర కృష్ణానదిలో మంగళగిరి శ్రీ నారసింహుని నౌకావిహారం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పవిత్ర కృష్ణానదిలో మంగళగిరి శ్రీ నారసింహుని నౌకావిహారం చేశారు చిద్విలాసంగా నౌకలపై అర్చకస్వాముల పూజాదికాలు అందుకుంటూ బెజవాడ భక్తజనాన్ని అనుగ్రహించారు. సీతానగరంకు విచ్చేసిన శ్రీ మంగళగిరి శ్రీ నారసింహ స్వామి అమ్మవార్లకు ఇంద్రకీలాద్రి నుండి అంగరంగవైభవంగా అపూర్వస్వాగతం లభించింది. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, ఫల పుష్పాలను ఇఒ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి, అధికారులు పాల్గొని సమర్పించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**పెద్దఎత్తున విరాళాలు:** దుర్గమ్మవారి ఆలయానికి ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు విరాళాలు అందించారు. హైదరాబాద్‌కు చెందిన మేరుగు గోపాల్ యాదవ్, వారి కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళాన్ని డెవలప్‌మెంట్ ట్రస్టుకు గోల్డ్ స్కీంకు అందించారు. వీరు గత 20 ఏళ్లుగా ప్రతి మాఘపౌర్ణమికి విరాళాలు అందిస్తున్నారు. ఇంకా నిత్యాన్నదాన పథకానికి రు.1,11,111ల విరాళాన్ని విజయవాడకు చెందిన వీరమాచనేనిన విజయ్ శ్రీనివాస్, వారి కుటుంబసభ్యులతో కలిసి విరాళం అందించారు. మచిలీపట్నంకు చెందిన దిలీప్ శేషుకుమార్, నాగవెంకట రత్న తేజస్విని, రామ్‌చరణ్, యశస్వి రు.1,01,116ల విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. విజయవాడకు చెందిన కొమ్మవరపు వెంకట నారాయణ కుటుంబసభ్యులు కొమ్మవరపు వెంకట నారాయణ, కానూరు భాగ్యశ్రీ పేరిట రు.1లక్ష విరాళాన్ని వారి కుటుంబసభ్యులు అందించారు. విజయవాడకు చెందిన సింగంశెట్టి చంద్రశేఖర్, స్వప్న, ఎస్‌వి మారుతి శంకర్, దుర్గా సత్యశ్రీ, మారుతి శివాని, సుజాత రు.1,00,016ల విరాళాన్ని నిత్య ఉచిత ప్రసాద వితరణ పథకానికి అందించారు. విజయవాడకు చెందిన మునగాల బాబు ప్రసాద్ దంపతులు రు.1,00,016ల ను విరాళంగా అన్న ప్రసాద వితరణకు అందించారు.




**దుర్గమ్మవారికి వీణ, నృత్య నీరాజనం:** శ్రీ కనకదుర్గమ్మ వారి ని ఆదివారం వీణ, నృత్య నీరాజనాలతో అర్చించారు. రాజగోపురం వద్ద విజయవాడ సంకీర్తనా సేవా బృందం 80 మంది వీణలతో లలితా సహస్ర నామ పారాయణ చేశారు. అలాగే నాట్యాచార్యులు వైఎస్‌వివిఎన్ అనురాధ నేతృత్వంలో సంప్రదాయ కూచిపూడి నృత్యంతో భక్తులను అలరించారు.

మాఘమాసం పౌర్ణమి పర్వదినాన స్వర్ణకవచధారిణిగా అనుగ్రహిస్తున్న దుర్గమ్మవారి సన్నిధిలో వినాయక కౌత్వం, జతిస్వరం, రామాయణ శబ్దం, శివతాండవ స్తోత్రం, తిల్లానలతో ఆసాంతం నృత్య సౌరభాలతో ముగ్దులను చేశారు. ముఖ్యంగా శివుని రుద్ర తాండవం, శ్రీరామచంద్రుని జీవితఘట్టాలను వివరిస్తూ రావణసంహార అభినయం, జతులతో కూడిన తిల్లాన ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్దులను చేశారు. అనంతరం వారికి దుర్మమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదం, మెమొంటోలు అందించారు.

**వైభవంగా గిరి ప్రదక్షిణ:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (ఇంద్రకీలాద్రి) ఆధ్వర్యంలో ఆదివారం మాఘ పౌర్ణమి పురస్కరించుకుని గిరి ప్రదక్షిణ నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.



# సిఎం చంద్రబాబుపై అంబటి వాఖ్యలు జుగుప్సాకరం

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త -విద్య: ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వాఖ్యలు జుగుప్సాకరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని రంగనాయకుల పేటలో వెలసియున్న శ్రీ రంగనాధస్వామిని ఆయన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు దగుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్‌ల కలిసి దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మంత్రి ఆనం మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కాపాడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. కోర్టు ఉత్తర్వులను కూడా సరిగ్గా చదవకుండా వైకాపా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కల్తీ నెయ్యి కాదని, అసస్సు నెయ్యేకాని పదార్థంతో గత ప్రభుత్వం భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డును తయారుచేసి విక్రయాలు సాగించారన్నారు. దీనిని తయారు చేసేందుకు కల్తీ పామాయిల్, సింతటిక్, కెమికల్స్‌తో కూడిన రసాయనాలను వినియోగించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడాన్నారు. తిరుమలో భక్తుల మనోభావాలను గౌరవిస్తూ వందల ఏళ్లనుండి ప్రసాదాలు తయారు అవుతున్నాయని, దీనిని వైకాపా తుంగలో తొక్కిందన్నారు. ప్రపంచంలోని వింతలు కాకుడా గత ముఖ్యమంత్రి జగన్ ఇంకో వింతను కనుగొన్నారని, పాలు, వెన్నలేకుండా నెయ్యి తయారుచేశారన్నారు. 20కోట్ల లడ్డూల తయారీలో ఈ కల్తీని వాడటం వలన 234 కోట్ల రూపాయలను హవాలా రూపంలో జగన్ డొల్ల కంపెనీలకు చేరిందని ఆరోపించారు. 2020లో తొలిసారిగా లడ్డు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపితే అస్సలు నెయ్యి లేదని, జంతువుల కొవ్వు ఉందని తేలిందన్నారు. 2022లో నివేదికలు వస్తే అప్పటి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదో అర్థం కావటం లేదన్నారు. ఇంతటి అక్రమాలు చేసి నిలదీస్తే మాజీ సిఎం జగన్ నుండి కిందిస్థాయి నాయకులు వరకు ఎదురు దాడి చేస్తూ వికృత చేష్టలు చేస్తున్నారని, దీనిని చూస్తుంటే ఎందుకు రాజకీయాల్లోకి వచ్చామా అని అనిపిస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. తిరుమలలో జరిగిన అపచారాలపై ప్రజల్లో చర్చ జరుగకుండా డైవర్షన్ పాలిటిక్స్‌ను వైకాపా చేస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం, నిఘా వర్గాలు, కంపెనీలు అన్నీ నెయ్యిలో కల్తీ జరిగిందని వెల్లడించాయని గుర్తుచేశారు. వీటి అన్నింటికి జగన్ సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిపై అంబటి చేసిన వాఖ్యలు నీతి మాలిన రాజకీయాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. తమ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఒకేసారి గోవిందా అంటే వైకాపా కొట్టుకుపోతుందని హెచ్చరించారు. వైకాపా హుందా రాజకీయాలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి, తెలుగుదేశం నేతలు, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదు

**● కోటి 20 లక్షల టిడిపి కార్యకర్తలు రోడ్లపైకి వస్తే తట్టుకోలేరు ● మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరిక**



మదనపల్లె, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం మదనపల్లికి విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని ఉద్దేశించి అవాకులు చవాకులు పేలితే తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, మా కార్యకర్తలు ఓపికగా ఉన్నారంటే అది మా నాయకత్వం నేర్పిన సంస్కారం అన్నారు. కానీ, మా ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలకు దిగితే మాత్రం చూస్తూ ఊరుకోం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోటి 20 లక్షల మంది టిడిపి కార్యకర్తలు ఒక్కసారిగా రోడ్లపైకి వస్తే మీరు తట్టుకోలేరన్నారు. వైసిపి నాయకులు ఇలాగే తమ నాయకుల పై అసభ్య పదజాలంతో దూషిస్తే జగన్ బ్యాచ్‌కు 11 సీట్లు కూడా రావన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక వైఎస్ జగన్, ఆయన అనుచరులు బయట కూర్చొని అనవసరపు విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీలో మార్పు రాకపోవటం సిగ్గుచేటు అన్నారు. ఇదే పద్ధతి కొనసాగించి, ముఖ్యమంత్రిని పదే పదే విమర్శిస్తే రాబోయే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా దక్కవని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహారశైలిని మంత్రి తీవ్రంగా తప్పుపట్టారు. అంబటి రాంబాబు తన స్థాయిని మర్చిపోయి మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలు చేసిన వ్యక్తులు ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే వైకాపా నేతలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాట్లాడితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఇప్పటికే అంబటి రాంబాబుపై వస్తున్న ఫిర్యాదులే అందుకు నిదర్శనమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, పుంగనూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, మదనపల్లి జనసేన ఇన్‌చార్జి రాందాస్ చౌదరి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శిబిరం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 'ఆటవిక అరాచకం'

**- చంద్రబాబు, లోకేష్ పాలనలో రౌడీ రాజ్యం**

**- వైసిపి నేతలే లక్ష్యంగా హింసా రాజకీయాలు**

**- మాజీ మంత్రి జోగి రమేష్ ఆగ్రహం**



తిరుపతిరూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజాస్వామానికి పునాదైన శాంతిభద్రతలు పూర్తిగా కూలిపోయా యని మాజీ మంత్రి జోగి రమేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో మంత్రి లోకేష్ నేతృత్వం లో రాష్ట్రం మొత్తం అరాచక విధ్వంసానికి అడ్డాగా మారిందని మండిపడ్డారు. ఆదివారం మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. మంత్రి లోకేష్ సారథ్యంలో విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ను తన నివాసం పైకి ఉసికొల్పి, పెట్రో బాంబులతో దాడులు చేసి, ఇంటికి నిప్పు పెట్టడం అమానుషం, నరమేధమని పేర్కొన్నారు. 'నన్ను చంపాలనుకున్నారా? నా కుటుంబాన్ని దహనం చేయాలనుకున్నారా? ఇంతటి పాశవిక దాడులు ఎందుకు?' అని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. పచ్చ రౌడీమూకల దాడి సమయంలో తాను ఇంట్లో లేనని, ఇంట్లో వృద్ధ తండ్రి, తన సతీమణి ఉన్నారని తెలిపారు. పెద్దఎత్తున టిడిపి రౌడీ మూకలు తన ఇంటిపై దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని జోగి రమేష్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. నిన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి మరవకముందే తన ఇంటిపై దాడి జరగడం రాష్ట్రంలో చట్టపాలన శూన్యమైందని స్పష్టం చూపుతుందన్నారు.

**లోకేష్...రాక్షస పాలన క్షణికానందమే**

లోకేష్ పాలనను 'రాక్షస పాలన'గా అభివర్ణించారు మాజీ మంత్రి జోగి రమేష్, ఇది కేవలం క్షణికానందమేనని హెచ్చరించారు. రాబోయేది వైసిపి ప్రభుత్వమేనని ఆ విషయాన్ని గుర్తు పెట్టుకుని మసలుకోవాలని సూచించారు. ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబుది కాదని చోరీ చేశారని విషయం అందరికి తెల్సిందేనని, లోకేష్ విషయం 'కొవ్వు తగ్గింది గానీ...బ్రెయిన్ దొబ్బిందని' వాక్యలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఇలాంటి హింసా రాజకీయాలకు వైసిపి భయపడదని, మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసే వరకు అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు.

**దాడిని ఖండించిన చెవిరెడ్డి**

మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. వైసిపి నేతల ఇళ్లకు నిప్పుపెట్టి అధికార పార్టీ ఏమి సాధిస్తుందని ప్రశ్నించారు. అధికార పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోఫించారు.

# ఇంకెన్ని పరిణామాలో!?

**● కలవరపెడుతున్న సిట్ నివేదికలు ● ఇఓ బదిలీతో టిటిడిలో విస్తృత చర్చ**



తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: వైసిపి ప్రభుత్వంలో గత వైసిపి టిటిడి బోర్డులో చోటుచేసుకున్న చవిచూడని ఘటనలతో ఇప్పుడు టిటిడి వర్గాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. 2020-24 మధ్యకాలంలో నెయ్యిసరఫరా టెండర్లు మార్పుచేసి. ఏకంగా తమకు అనుకూలంగా మార్చుకుని కొందరికి లబ్ధిచేకూరేలా నెయ్యిసరఫరాలో అక్రమాలకు పాల్పడ్డారనేది ఇప్పుడు సిబిఐ సిట్ అధికారులు అందించిన నివేదిక. ఈ నివేదిక ఆధారంగా టిటిడిలో కీలకమైన ఇఒ హోదా అధికారిని ఆ పోస్టు నుండి తప్పించడం సంచలనంగా మారింది. ఇదే సమయంలో మరీ సిట్ నివేదికల ఆధారంగా లడ్డూలకు కల్తీనెయ్యి వ్యవహారంలో తిరుగుతున్న మలుపులు ఇప్పుడు టిటిడిలో అలజడి సృష్టిస్తోంది. 2024 సంవత్సరం జూన్ నుండి కూటమి ప్రభుత్వం కల్తీనెయ్యిపై తీవ్రంగానే పరిగణించి దర్యాప్తు మొదలుపెట్టించింది. ఏడాదిన్నర కాలం అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తు చేసిన సిబిఐ సిట్ అధికారులు సమగ్రంగా నిందితులును పేర్కొంటూ ఇచ్చిన జాబితా ఇప్పుడు పెద్ద దుమారంరేపుతోంది. కల్తీనెయ్యి కేసులో తాజాగా నెలకొన్న పరిస్థితులు ఇంకా ఎవరి పదవులకు గ్రహణం పడుతుందని టిటిడి వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగించారనే విషయంపై 2019-24 మధ్యకాలంలో టెండర్ల నిబంధనలు మార్చడం, అప్పటి ఇఒగా పనిచేసిన, ప్రస్తుతం ఇఒగా కొనసాగుతున్న అనిల్‌కుమార్ సింఘాల్ వ్యవహారాన్ని సిట్ తప్పుపట్టింది. అప్పట్లో టిటిడి బోర్డు పెద్దలు నిబంధనలు మార్చినా ఇఒ స్థాయి అధికారిగా ఎందుకు ప్రశ్నించలేదని, దానిపై అధికారుల బృందంతో ఎందుకు ఆమోదించారనేది ఇప్పుడు ప్రభుత్వం వద్ద ప్రధాన సమాచారం. టిటిడిలో కీలక పోస్టులో దీర్ఘ కాలంగా కొలువుదీరిన ముఖ్యగణాంకాధికారి (ఆర్థిక విభాగం) ఎఫ్ఎసిఎఒ బాలాజీ వ్యవహారంపై కూడా సిట్ సమగ్ర నివేదిక ఇవ్వడం, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిపై మరింత లోతుగా నివేదికలు ఇచ్చి చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయడంతో ఇప్పుడు ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఏంటనేది అటు టిటిడి వర్గాల్లో ఇటు రాజకీయంగానూ పెద్ద మలుపు తిరగనుంది.

కల్తీనెయ్యి వ్యవహారమే సంచలనంగా మారినా తాజా నిర్ణయాలు టిటిడిలో మరింతగా ఉత్కంఠగా మారింది. మరీ సమర్ధవంతమైన ఐఎఎస్ అధికారి. ఇక ఎఫ్ఎసిఎఒ బాలాజీ వ్యవహారంలో ఆయన పదవీకాలం మరో ఏడాదిన్నర మాత్రమే ఉంది. ఆయనన్ను తప్పిస్తారా లేక తగిన శాఖాపరమైన చర్యలు ఉంటాయా అనేది టిటిడిలో చర్చమొదలైంది. ఓ వర్గం ఆయన మంచి అధికారిగా, తన విధులను నిక్కచ్చిగా చేసుకెళతారనేది వాదన వినిపిస్తోంది. మరీమరో వర్గం గుడ్డిగా సంతకం చేసి నిధులు విడుదల చేయడం, దుబారావెనుక ఆయన ప్రధానమని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఎంతో సంచలనం రేపిన కల్తీనెయ్యిలో ఆయన మరక అంటించుకుంటారా? వేటుకు గురవుతారా అనేది మరో కొన్నిగంటల్లో తేలిపోనుంది. మొత్తం మీద కల్తీనెయ్యి బాగోతంలో కర్త, కర్మ, క్రియ ఎవరనేది ఆధారాలతో తేల్చేసినా సూత్రధారులు ఎవరనేది వెల్లడించకపోవడం వెనుక పెద్ద ట్విస్ట్ ఉందని ప్రస్తుత టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సభ్యులు పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా మాఘమాస గరుడసేవ



తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: పవిత్రమైన మాఘమాసం పౌర్ణమి విశేషమైన రోజున ఆదివారం సాయంత్రం తిరుమలలో గరుడసేవ వేడుకగా జరిగింది. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత విశేషాభరణాల అలంకృతుడై మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించారు. ఆలయ అర్చకులు స్వామివారిని మాఢవీధుల్లో ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణలతో పులకించారు. పౌర్ణమి రోజు తిరుమల ఆలయ మాఢవీదుల్లో గరుడవాహనసేవ నిర్వహించడం పరిపాటి. ఈ వాహనసేవలో జీయర్‌స్వాములు, టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రామకృష్ణతీర్థ ముక్కోటి



తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: వేలకోట్ల పుణ్యతీర్థాలు ఉన్న తిరుమలలో ఆదివారం జరిగిన రామకృష్ణతీర్థ ముక్కోటి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 6 గం. నుండి మధ్యాహ్నం 12 గం. వరకు భక్తులను అనుమతించిన టిటిడి అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. పవిత్ర పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులకు మెడికల్ స్క్రీనింగ్ పరీక్షలు అనంతరం అనుమతించారు. టిటిడి విఎస్ఒ అల్లం సురేంద్ర ఆధ్వర్యంలో విజిలెన్స్ సిబ్బంది, పోలీసులు స్వయంగా భక్తులకు సేవ లందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న భక్తులను, 12ఏళ్లలోపు పిల్ల లను రామకృష్ణ తీర్థంకు అనుమతించలేదు. ముక్కోటి పర్వదినం విజయ వంతంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణ స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు, భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## జనవరిలో హుండీ ఆదాయం రూ.124.50 కోట్లు



తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: నూతన ఆంగ్లసంవత్సరం 2026 జనవరి నెలలోనూ ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామికి కాను కల రూపంలో హుండీ ఆదాయం వంద కోట్లకు తగ్గలేదు. పూర్తిగా జనవరిలో పదిరోజులు తెరచివుంచిన వైకుంఠద్వార దర్శనాల్లో భక్తులు అశేషంగా తిరుమలకు చేరుకుని ఏడు కొండలస్వామిని దర్శించుకున్నారు. ఆ పది రోజుల హుండీ ఆదాయం కలుపుకుని నెల మొత్తం రూ.124.50 కోట్లకు చేకూరింది. జనవరి నెలకు సంబంధించి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను గమనిస్తే గణాంకాలు మాత్రం భక్తుల సంఖ్యతోబాటు వెంకన్న హుండీ ఆదాయం కూడా భారీగా రెట్టింపైంది. జనవరిలో మొత్తం 23,50,217 మంది భక్తులు తమ ఇష్టదైవాన్ని దర్శించుకోగా మొక్కుబడుల రూపంలో కానుకలుగా హుండీలో సమర్పించిన ఆదాయం రూ.125 కోట్లకు చేకూరింది.

## శ్రీవారి సేవలో జడ్జి ఉదయ్ ఉమేష్ లలిత్



తిరుమల, జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులందరిపై కలగాలని విశ్రాంత న్యాయమూర్తి ఉదయ్ ఉమేష్ లలిత్ తెలిపారు. ఆదివారం కుటుంబ సభ్యులతో కలసి ఆయన తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగవంతుని ఆశీర్వాదం అందరిపై ఉండాలి



తిరుమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు బిసివై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలని అందరూ సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం నైవేద్య విరామ సమయంలో కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ముగిసిన గోవిందరాజుని తెప్పోత్సవాలు



తిరుపతి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త ప్రతినిధి: గోవిందరాజస్వామి ఆలయ వార్షిక తెప్పోత్సవాల్లో ఏడవరోజు ఆదివారం సాయంత్రం వైభవంగా ముగిశాయి. చివరగా శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి తెప్పపై వేంచేపుచేసి భక్తులను కటాక్షించారు. సాయంత్రం 6.30గంటలకు తెప్పపై ఏడుచుట్లు విహరించి భక్తులకు అభయమిచ్చారు. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ నారాయణచౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, అర్చకులు పాల్గొన్నారు.

# అమ్మకు మించిన దైవం లేదు

### దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ



అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బ్యూరో: తల్లికి మించిన దైవం లేదని అమ్మను పూజిస్తే దైవానుగ్రహం లభిస్తుందని నిత్యం మనం జన్మనిచ్చిన తల్లిని తల్లితండ్రులను పూజిస్తూ ప్రేమిస్తూ ఉండాలని మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. రాప్తాడు మండలం బొమ్మపర్తి జయలక్ష్మిపురం గ్రామం నందు స్వామీజీ మాతృమూర్తి జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామీజీ జయలక్ష్మి మాత దత్తాత్రేయుడు శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని, దైవ అనుగ్రహం పొందాలంటే నిత్యం సేవ చేస్తూ ఉండాలని, ఏదోవిధంగా దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి స్వామీజీని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మైసూర్ దత్తపీఠం ప్రతినిధులు శ్రీనాథ్, దత్త మందిరం ప్రతినిధులు నారాయణ శర్మ, తిరుపాల్ రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులకు ఫిట్‌నెస్ ప్రామాణికం

### నెల్లూరు జిల్లా ఎస్‌పి అజిత వేజండ్ల

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పోలీస్ ఉద్యోగానికి ఫిట్‌నెస్ ప్రామాణికమని, విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను అధిగమించేందుకు క్రీడలు అత్యంత అవసరమని జిల్లా ఎస్.పి. అజిత వేజెండ్ల అన్నారు. జిల్లా స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఎంతో విజయవంతంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడిందని ప్రశంసిస్తూ, నిర్వాహకులను అభినందించారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం, ఫిట్‌నెస్ లభిస్తుందని తెలిపారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో గెలిచినవారికే కాదు, పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలేనని, ఇదే క్రీడా స్ఫూర్తి అని స్పష్టం చేశారు. గెలుపోటములు తాత్కాలికమని, ఆరోగ్యం, ఫిట్‌నెస్ శాశ్వతమని, ప్రతి పోలీస్ సిబ్బంది ఏదో ఒక క్రీడ లేదా వ్యాయామాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ముగింపు కార్యక్రమంలో జిల్లాలోని 5 పోలీస్ సబ్ డివిజన్లు, ఏఆర్, హోం గార్డ్స్, జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పాల్గొన్న పోలీస్ క్రీడాకారుల మార్చ్ పాస్ట్‌ను జిల్లా ఎస్.పి. తిలకించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా ఏఆర్ పోలీస్ జట్టు, ఇండివిడ్యువల్ చాంపియన్‌షిప్ ఎస్. అంకయ్య, ఇండివిడ్యువల్ చాంపియన్‌షిప్ ఉమెన్ ఏఆర్ పీసీ రమణమ్మ విజయం సాధించారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎస్.పి. హామీనిచ్చారు. క్రీడల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది, కోచ్‌లు, కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ కుటుంబాలకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన విజేతలకు జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో భాగంగా క్యాంప్ ఫైర్ వెలిగించి ఘనంగా స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి. (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఎఎస్‌పి దీక్ష, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఇతర అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'బాకీ భూమి' పేరుతో ఉద్యోగులకు నివాస స్థలాలివ్వాలి

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఉద్యోగులకు పేరుకుపోయిన రూ.వేల కోట్ల బకాయిల చెల్లింపులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. లేని పక్షంలో ప్రత్యామ్నాయంగా "బాకీ భూమి" పేరుతో నివాస స్థలాలు ఇవ్వాలి అని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఆర్ సూర్యనారాయణ, ఎం.రమేశ్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పింఛన్‌దార్ల బకాయిలు చెల్లింపు, పీఆర్సీ, డీఏ, ఈహెచ్ఎస్ తదితర అంశాలపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌లకు వినతిపత్రాలు సమర్పించారు. ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు ఉద్యోగులు, పింఛన్‌దార్ల సమస్యలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛన్‌దార్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.35 వేల కోట్లు. నాలుగు విడతల డీఏ, సరెండర్ లీవ్‌లు, వేతన సవరణ తదితర ప్రయోజనాలు మరిన్ని వేల కోట్లు చెల్లించాల్సి వస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ చెల్లింపు ప్రభుత్వానికి అసాధ్యంగా మారింది. ప్రత్యామ్నాయ పరిష్కార మార్గంగా "బాకీ భూమి" అనే ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించారు. వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలి" అని కోరారు.

## రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు దారుల కోసం కొత్త నిర్ణయం తీసుకుంది. రేషన్ దుకాణాల్లో ఇకపై బియ్యంతో పాటు గోధుమ పిండి కూడా అందిస్తోంది. ఫిబ్రవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో రూ.20కే గోధుమ పిండిని పంపిణీ చేశారు. జిల్లా కేంద్రాల్లోని రేషన్ షాపుల్లో అందించగా... త్వరలో మండల స్థాయిలో కూడా పంపిణీ చేయనుంది. ప్రభుత్వ తాజా నిర్ణయం మేరకు రేషన్ కార్డు దారులకు కేజీ రూ.20కే అందించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యంతో పాటు రాగులు, జొన్నలు, చక్కెర వంటి నిత్యావసర సరుకులు అందిస్తోంది. ప్రతీ నెలా ఒక్కో లబ్దిదారుడికి కిలో చొప్పున గోధుమ పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం ఓపెన్ మార్కెట్‌లో గోధుమ పిండి దాదాపు రూ.60 నుంచి రూ.65 వరకు ఉంది. రేషన్ షాపుల ద్వారా రూ.20కే అందించనున్నారు. రేషన్ కార్డుదారులకు ప్యాకెట్ల ద్వారా ఈ పిండిని అందించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే గోధుమ పిండి ప్యాకెట్లను రేషన్ షాపులకు పౌరసరఫరాల శాఖ సరఫరా చేసింది. వీటిని డీలర్లు లబ్ధిదారులకు నేటి నుంచి అందించనున్నారు. రేషన్‌సరుకుల జాబితాలో మరో నిత్యావసర వస్తువును చేర్చడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చౌకధరల దుకాణాల కేటాయింపులో రాతపరీక్షతో సమానంగా ఇంటర్వ్యూకు మార్కులా?

- హైకోర్టు ధర్మాసనం విస్మయం
- సింగిల్ జడ్జి ఆదేశాలకు భిన్నంగా ఉందని వ్యాఖ్య
- మళ్లీ ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశం




విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: చౌకధరల దుకాణాల కేటాయింపులో రాతపరీక్షతో సమానంగా ఇంటర్వ్యూకు 50 మార్కులు నిర్ణయించడాన్ని తప్పుపడుతూ హైకోర్టు సింగిల్ జడ్జి అంతకుముందు ఇచ్చిన ఆదేశాలకు భిన్నంగా అధికారులు పాత పద్దతిలోనే ఎంపిక చేయడాన్ని హైకోర్టు ధర్మాసనం ఆక్షేపించింది. కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా జరిగిన దుకాణాల కేటాయింపు ప్రక్రియ చట్టం ముందు నిలవదని, వాటిని సమర్థించ లేమని స్పష్టంచేసింది. 2013 ఏప్రిల్ 4న హైకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంటర్వ్యూ మార్కులు నిర్ణయించి, మళ్లీ ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఉమ్మడి విజయనగరం జిల్లా సాలూరు పట్టణంలోని రేషన్ దుకాణం-15 కేటాయింపునకు పార్వతీపురం ఆర్డీవో 2012లో నోటిఫికేషన్ ఇచ్చారు. రాత పరీక్షకు 50, ఇంటర్వ్యూకు 50 మార్కుల చొప్పున నిర్దేశించారు. ఈ డీలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకున్న కోట నాగమణి అనే మహిళ రాత పరీక్షలో 50 మార్కులు పొందినప్పటికీ, ఇంటర్వ్యూలో ఎంపిక కాలేదు. దీనిపై ఆమె హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఎంపిక ప్రక్రియను సవాలు చేయడంతో పాటు ఇంటర్వ్యూకు 50 మార్కులుగా నిర్ణయించిన జీవోను ప్రశ్నించారు. దీన్ని విచారించిన సింగిల్ జడ్జి పిటిషనర్ ఇంటర్వ్యూకు హాజరై, ఎంపిక కాలేదని తెలిశాక హైకోర్టును ఆశ్రయించడాన్ని తప్పుపట్టారు. ఆమె వ్యాజ్యాన్ని కొట్టేస్తూ 2014 జూన్ 19న తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాలచేస్తూ ఆమె అదే ఏడాది ధర్మాసనం ముందు అప్పీల్ వేశారు. దీనిపై ఇటీవల ధర్మాసనం విచారించింది. నాగమణి తరపు న్యాయవాది తడ్డి నాగేశ్వరరావు వాదించారు. 'ఇంటర్వ్యూకు 50 మార్కులు కేటాయించడాన్ని తప్పుపడుతూ హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో స్పష్టమైన తీర్పు ఇచ్చారు. డీలర్ల నియామక పాలసీని సమీక్షించి ఇంటర్వ్యూ మార్కులు సముచితంగా ఉండేలా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. కానీ, ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు ఇవ్వలేదు. ధర్మాసనం స్పందిస్తూ, 'ఎంపిక ప్రక్రియలో నాగమణి పాల్గొని ఫెయిల్ అయ్యాక పిటిషన్ వేసినందున, సహజంగా అయితే మేం ఈ విషయంలో జోక్యం చేసుకోం. ఇంటర్వ్యూకు 50 మార్కులుగా పేర్కొంటూ 2011 లో ఇచ్చిన జీవో 4ను కొట్టేయడంతో పాటు కొత్తగా మార్గదర్శకాలు రూపొందించాలని సింగిల్ జడ్జి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, వాటికి భిన్నంగా అధికారులు వ్యవహరించి నందున జోక్యం చేసుకుంటున్నాం. సాలూరులోని రేషన్ షాపు-15కు తాజాగా ఎంపిక ప్రక్రియ చేపట్టండి అని అధికారులను ఆదేశించింది.

# 4.45గం.లపాటు కెసిఆర్ విచారణ

- ప్రభాకర్‌రావుకు ఎక్స్‌టెన్షన్ ఎలా ఇచ్చారు?
- ఏం ఆశించారు?
- వేలాది ఫోన్ల ట్యాపింగ్ మర్మమేమిటి?
- బెదరించి విరాళాలు సేకరించారా?
- సుప్రీం పెద్దాయన అంటే మీరేనా?
- ఆడియోలు, వీడియోల ఆధారాలతో కెసిఆర్‌ను ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు
- విచారణ అనంతరం సిట్ బాస్ సజ్జన్నార్‌తో భేటీ అయిన సిట్ బృందం

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆదివారం నాడు సిట్ అ ధికారులు నాలుగున్నర గంటల పాటు విచారించారు. ఇదే కేసులో గడచిన పది రోజుల వ్యవధిలో పార్టీ ఎంఎల్‌సి నవీన్ రావు, అగ్రనేతలు హరీష్ రావు, కెటిఆర్‌తో పాటు మాజీ ఎంపి సంతోష్ రావులను సిట్ అధికారులు సుధీర్ఘంగా విచారించడం తెలిసిందే. వీరి విచారణ తరువాత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను విచారించే వీలుందని వార్తలు రాగా వీటిని నిజం చేస్తూ గురువారం నాడు మొదటిసారిగా కెసిఆర్‌కు నోటీసు ఇచ్చి శుక్రవారం నా డు విచారణకు రావాలని కోరారు. ఈ నోటీసుకు కెసిఆర్ సమాధానం ఇస్తూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు రాలేనని మరోదఫా విచార ణకు వస్తానని తెలిపారు. దీనిపై సిట్ అధికారులు శనివారం మరోసారి నోటీసు ఇచ్చి ఆదివారం నాడు విచారణకు హైదరాబాద్‌కు రావాలని కోరారు. ఈ నోటీసుకు కెసిఆర్ సానుకూలంగా స్పందించి మధ్యాహ్నాం 12 గంటలకే నందీనగర్‌లోని తన ఇంటికి వచ్చారు. విచారణ సందర్భంగా కెసిఆర్ ఇ ంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కెసిఆర్ ఇంట్లో రెండవ ఫ్లోర్‌లో ఈ విచారణ సాగింది. విచారణ సమయంలో కెటిఆర్, హరీష్ రావు సహా ఎవరినీ అనుమతించలేదు. న్యాయ సలహాదారు రామచంద్రరావు, సంతోష్ రావును మాత్రమే అనుమతించారు. కాగా కెసిఆర్ విచారణలో సిట్ అధికారులు ఆడియో, వీడియో సాక్ష్యాలు, ఆధారాలతో పక్కాగా ప్రశ్నించారని తెలిసింది. ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావుకు రెండుసార్లు ఎక్స్‌టెన్షన్ ఎందుకు ఇచ్చారు? ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధం కాదా? ఏం ఆశించి దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు? దీంతో పాటు అప్ప ట్లో వేలాది ఫోన్‌ల ట్యాపింగ్ వెనుక వున్న మర్మమేమిటీ? అనే కోణంలో కెసిఆర్‌ను విచారించినట్లు తెలిసింది. కెసిఆర్ విచారణకు సిట్ ఉప బాస్‌గా వున్న సిటీ ఎస్‌బి జాయింట్ పోలీసు కమిషనర్ విజయ్ కుమార్, సైబర్ క్రైం డిసిపి అరవింద్ బాబు, కుత్బుల్లాపూర్ డిసిపి రితిరాజ్, అదనపు ఎస్‌పి ఎ. శ్రీనివాసరావు, జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరిలు పాల్గొన్నారు. గతంలో విజయ్ కుమార్ పశ్చిమ మండల డిసిపిగా వున్న సమయంలోనే ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూసింది. అప్పట్లో ఏర్పాటైన మొదటి సిట్‌లో ఆయన సభ్యుడుగా వున్నారు.

కెసిఆర్‌ను మధ్యాహ్నాం మూడు గంటల వేళ విచారణకు పిలిచి రాత్రి 10.30 గంటల వరకు ఆయనను విచారించారు. సంతోష్ రావు విచారణ తరువాత తదుపరి టార్గెట్ కెసిఆర్ వుంటారని అందరు అనుకోగా చివరకు కెసిఆర్ ఆదివారం నాడు విచారణకు హాజరయ్యారు. విచారణ మధ్యాహ్నాం మూడు గంటలకు మొదలవగా ఆయన 12 గంటల కే తన ఇంటికి వచ్చారు. పోలీసులు కూడా అదే సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలను ట్రంకు పెట్టెలో వుంచి కెసి ఆర్ ఇంటికి తీసుకు వచ్చారు. మధ్యాహ్నాం మూడు గంటలకు మొదలైన కెసిఆర్ విచారణ రాత్రి ఏడు గంటల 45 నిమిషాల వరకు సాగింది. ప్రభాకర్ రావుపై అంత ప్రేమ చూపాల్సి న అవసరం ఎందుకు వచ్చింది? ఆయనతో మీకు ఎంతకాలం నుంచి పరిచయం వుంది? మీ సామాజిక వర్గానికి చెందిన అధికారి అయినందున, మీ ప్రోద్భలం వల్లే ప్రభాకర్ రావుకు పదవీ విరమణ తరువాత కూడా రెండుసార్లు ఎక్స్‌టెన్షన్ లభించిందా? అని సిట్ అధికారులు కెసిఆర్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. నిఘా విభాగంలో ఎంతో కీలకంగా వుండే ఎస్ఐబికి బాస్‌గా పదవీ విర మణ చేసిన అధికారిని కొనసాగించడం నిబంధనలకు విరుద్ధమని మీకు తెలుసా? ఒకవేళ తెలిస్తే? ఇలా ఎందుకు చేశారని కెసిఆర్‌ను సిట్ అ ధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది.

ఫోన్ ట్యాపింగ్ వల్లే మీ పార్టీకి వందల కోట్ల రూపాయల ఎలక్ట్రో రల్ బాండ్లు వచ్చాయా? కొందరు వ్యాపారులను బెదిరించి విరాళాలు సేకరించారా? అని సిట్ అడిగినట్లు సమాచారం. అప్పట్లో వెలుగు చూ సిన మొయినాబాద్ ఫాం హౌస్ ఎంఎల్‌ఎల కొనుగోలు ఆడియోలు మీకు ఎలా అందాయి? ఎవరు వీటిని అందించారు. ఇది కూడా ఫోన్ ట్యాపింగ్ వల్లే సాధ్యమయ్యిందా? అని కెసిఆర్‌ను సిట్ అధికారులు అడిగినట్లు సమాచారం. ఈ కేసులో అరెస్టయిన నలుగురు అధికారులతో పాటు నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు చెప్పినట్లుగా సుప్రీం పెద్దాయన అంటే మీరేనా? ఇంకా ఎవరైనా వున్నారా? అని సిట్ అధికారులు కెసిఆ ర్‌ను అడిగినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్‌లోకు సహకరించిన రాజకీయ నేతలు, మీడియా అధినేతలు, పోలీసు అధికారులు ఎవరు? అని



కెసిఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. మీడియా అధినేత శ్రవణ్ రావుతో మీకు వున్న సంబంధాలు ఏమిటీ? ఫోన్ ట్యాపింగ్‌లో ఆ యన పాత్ర ఏమిటీ? ఎవరి ఫోన్లు ట్యాపింగ్ చేయాలనే దానిపై జాబితాను రోజువారిగా శ్రవణ్ రావు ఏ హోదాలో ఎస్ఐబి నాటి బాస్ ప్రభాకర్ రావుకు అందించారు? ఇందులో మీ పాత్ర ఎంత వరకు వుంది? అసలు ఫోన్ ట్యాపింగ్ అక్రమమని మీకు తెలుసా? ఈ నేరం రుజువైతే కఠిన శిక్షలు పడుతాయని విషయం మీకు తెలుసా? అని కెసిఆర్‌ను అడిగినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్‌లో అరెస్టయిన పోలీసు అధికారు లు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావుల వాంగ్మూలంతో పాటు పోలీసు కస్టడీలో ప్రభాకర్ రావు వెల్లడించిన అన్ని విషయా లను కెసిఆర్ ఎదుట వుంచిన సిట్ అధికారులు వాటికి సమాధానాలు రాబట్టారని తెలిసింది. దీంతో పాటు ఎంఎల్‌సి నవీన్ రావు, అగ్రనేతలు హ రీష్ రావు, కెటిఆర్, మాజీ ఎంపి సంతోష్ రావులు ఇదే కేసులో వెల్లడించిన వివరాల ఆధారంగా సిట్ అధికారులు కెసిఆర్‌ను గుచ్చి గుచ్చి ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. కాగా సిట్ ప్రశ్నలకు చాలా వాటికి కెసిఆర్ సరైన సమాధానాలు చెప్పలేదని సమాచారం. కొన్నింటికి పొడిపొడిగా ముక్తసరి గా సమాధానాలు చెప్పారని తెలిసింది. మరికొన్నిం టికి మౌనం వహించినట్లు తెలిసింది. విచారణ తరువాత కెసిఆర్ మీడియాతో మాట్లాడకుండా బ యటవున్న పార్టీ కార్యకర్తలకు అభివాదం చేశారు. ఆయన వెంట కెటిఆర్‌తో పాటు సబితా ఇంద్రారెడ్డి తదితరులున్నారు.

కాగా కెసిఆర్ విచారణ అ ంతా సిట్ అధికారులు వీడియో ద్వారా రికార్డింగ్ చేశారు. కాగా కెసిఆర్ విచారణ తరువాత సిట్ బృందంలోని సభ్యులు సిట్ బాస్ సజ్జన్నార్‌తో భే టీ అయ్యారు. కెసిఆర్ విచారణ జరిగిన తీరును వారు ఆయనకు వివరించారు.

విచారణలో వెలుగు చూసిన అంశాలను వారు సజ్జన్నార్‌కు వివరించారు. రెండు ట్రంకు పెట్టెలలో వున్న ఆధారాలు, సాక్ష్యాలను సిట్ బృందం సజ్జన్నార్‌కు చూపింది.

## పెనుశిల లక్ష్మీనృసింహా స్వామికి పూష్పయాగం

పెంచలకోన (నెల్లూరు), ఫిబ్రవరి 1 ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన లోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహా స్వామి వారికి ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భం గా పలు రకాలైన పుష్పాలతో పుష్పయాగం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార వంటి పంచామృతాలతో పాటు పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరు మంజనం (అభిషేకం) నిర్వహించారు. స్వామి వారి యాగశాలలో పలు రకాల హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ రకాలైన పుష్పాలతో, తులసీ దళాలతో పుష్పయాగం నిర్వహించారు. రాత్రి స్వామి వారిని ఆది లక్ష్మీ, చెంచులక్ష్మి వారితో కలసి తిరుచ్చిపై వుంచి కోనలో తిరుచ్చి ఉత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ సూపరిం టెండెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది పులగల నరసింహా, వెంకటసుబ్బయ్య, పెంచల స్వామి, కొండల రావు, హరీష్, తదితరులు పర్యవేక్షించారు.



## ఎపి అమరావతి రెవెన్యూ జెఎసి చైర్మన్‌గా భూపతిరాజు

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్‌గా భూపతిరాజు రవీంద్రరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో భూపతిరాజు ప్రసంగిస్తూ రెవెన్యూలో పనిచేస్తున్న అటెండర్ నుండి, విఆర్ఎ, విఆర్ఓ, తహసీల్దార్‌ల వరకు అందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వర్క్ టు రూల్ అమలు చేయాలని జెఎసి తీర్మానం చేసింది. జెఎసి సెక్రటరీ జనరల్‌గా బి మధుబాబు, కన్వీనర్‌గా బి సుగుణ, కోచైర్మన్ ఎన్ పెద్దయ్య, ట్రెజరర్ చంద్రమౌళి, ఆర్గనైజర్ సెక్రటరీ ఎస్ రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఆర్ శ్రీనివాస్, తదితరులను ఎన్నుకున్నారు.

## బైక్‌ను ఢీకొన్న బస్సు: ఒకరి మృతి



కలిగిరి,(నెల్లూరు), ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కలిగిరి, కావలి రహదారిలో ఆదివారం ఉదయం ఎదురుగా వస్తున్న మోపెడ్‌ను కావేరి బస్సు ఢీ కొనడంతో మోపెడ్‌లో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా మరొకరు గాయాలపాలై ఆసుపత్రి పాలైనారు. కలిగిరి పోలీసులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాదు నుండి కావేరి ట్రావెల్స్ బస్సు కలిగిరి సమీపానికి చేరగానే చేజర్ల మండలం నుండి కావలి వైపు వెల్తున్న మోపెడ్ వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో మోపెడ్‌పై ప్రయాణిస్తున్న చేజర్ల మండలం, పిల్లేరుకు చెందిన తమ్మినేని శంకరయ్య(66), అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి గాయాలపాలైనాడు. గాయాలపాలైన వ్యక్తిని పోలీసులు 108 ద్వారా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌ను అదుపులోనికి తీసుకొని కేసు నమెదు చేసినట్లు కలిగిరి ఎస్ఐ ఉమాశంకర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పులి దాడిలో మూడు పశువుల మృతి

సీతానగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని తొర్రేడు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున పులి దాడి చేయడంతో మూడు పశువులు (ఒక దూడ సహా) మృతి చెందాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షి ంచారు. మృతి చెందిన దూడను అరటి తోటలో తినివేసినట్లు అధికారులు గుర్తించారు. పులి కదలికలను గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఘటనా స్థలాన్ని చేరుకొని రైతు ముగ్గల సత్తిరాజును పరామర్శించారు. ప్రభుత్వం నుంచి తగిన సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పులి సంచారంతో పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు తెలిపారు. రాత్రి సమయాల్లో పొలాలకు ఒంటరిగా వెళ్లకూడదని సూచించారు. కాగా శనివారం సీతానగరం మండలంలోని చినకొండెపూడి - పెదకొండేపూడి పంట పొలాల మధ్య పులి సంచారం కలకలం సృష్టించింది. తొర్రేడు ఘటనతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



## అక్రమ రేషన్ బియ్యం లారీ స్వాధీనం

వెంకటాచలం (నెల్లూరు), ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: నెల్లూరు యూనిట్‌కు చెందిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, ఎన్‌హెచ్16, వెంకటాచలం టోల్ గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న లారీని అడ్డగించి తనిఖీ చేయగా, తమిళనాడు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) కింద పంపిణీ చేసే బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. లారీలో జ్యూట్ గన్నీ సంచులు, ప్లాస్టిక్ సంచుల్లో ప్యాక్ చేసిన బియ్యం ఉన్నాయి. మొత్తం 712 సంచులు, బరువు 349.65 క్వింటాళ్లు, విలువ రూ.8,74,125/ గల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ. 10,00,000/ విలువ గల లారీని కూడా జప్తు చేశారు. ఈ ఘటనపై హరినాధ రెడ్డి, శంకర్, లారీ యజమాని షేక్ ముజహార్, డ్రైవరు యరగర్ల శివ ప్రసాద్‌లపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా



ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలం

### తహసీల్దార్ కార్యాలయానికి అమడదూరంలో ఈచోద్యం అయినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు

రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: అది రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. పైగా జాతీయ రహదారికి అనుకొని ఉన్న స్థలం. ఆస్థలంపై వైసీపీ నాయకుల కన్నుపడింది. ఆ స్థలాన్ని వారు దర్జాగా ఆక్రమించి ఆస్థలానికి రేకులతో ప్రహరీ చుట్టేశారు. ఇది ఏక్కడో మారుమూల గ్రామంలో చోటుచేసుకన్న వైనం కాదు. సాక్షాత్తు తహశీల్దార్ కార్యాలయానికి అమడదూరం లోనిదే ఈచోద్యం. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండల కేంద్రం జెఆర్‌పురం వెంకటేశ్వరకాలనీ వద్ద 16వ జాతీయ రహదారికి అనుకొని రణస్థలం గ్రామ రెవెన్యూలో సర్వేనెంబరు 4/3రులో జాతీయ రహదారికి చెందిన స్థలం కలదు. ఈ స్థలం రూ.1.25 కోట్లు విలువ చేస్తుంది. ఈ స్థలానికి అనుకొని ప్రజాప్రయోజనాల నిమిత్తం ఎన్‌డిఏ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ భవనాన్ని నిర్మిస్తుంది. ఆక్రమణదారులు విలువైన స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి ఆస్థలానికి వారు రేకులతో రక్షణ ఏర్పాట్లు చేసుకున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. నిరుపేద ప్రభుత్వ స్థలంలో చిన్న పూరిపాక వేసుకుంటే నానా నిబంధనలు చెప్పిమరీ పూరిపాకను తొలగించే వరకు అధికారులు నిద్రపట్టరు. అటువంటిది కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలం కళ్లెదుటే కబ్జా అవుతున్నా రెవెన్యూ అధికారుల్లో చలనం లేకపోవడంలో అంతర్యమేమిటోనని గ్రామస్తులు విమర్శనలు చేస్తున్నారు.

**కబ్జా చేయడం వాస్తవమే: వై జగన్నాథం, వి.ఆర్.ఓ రణస్థలం**

సర్వేనెంబరు 4/3లో జాతీయ రహదారికి అనుకొని ఉన్న స్థలం కబ్జాకు గురైన విషయం వాస్తవమేనని స్థలంలో ఏర్పాటు చేసిన రేకుల ఫెన్సింగ్‌ను తొలగించాలని చెప్పినట్లు తెలిపారు.

**చర్యలు తీసుకుంటాం: ఎస్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ రణస్థలం**

సర్వే నెంబరు 4/3లో ఆక్రమణ చేసిన స్థలం జాతీయ రహదారికి సంబంధించినదని ఆక్రమణ గురైన స్థలాన్ని రెవెన్యూ సిబ్బంది పరిశీలించారని అక్రమణదారులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## తిరుపతి ఐఐటిలో ఈ-సమ్మిట్

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: తిరుపతి ఐఐటిలో ఈ -సమ్మిట్‌ను ఆదివారం శ్రీకారం చుట్టారు. రెండురోజుల పాటు నిర్వహించే ఈ సమ్మిట్‌లో ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశ్రమ నాయకులను ఒక వేదికమీదకు చేర్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ అర్కిటెక్టింగ్ ఇంపాక్ట్ అనే లక్ష్యంతో జరిగిన ఈ సమ్మిట్ 26 ఉద్దేశ్యంతో నడిచే వ్యవస్థాపకతను ప్రోత్సహించడం పాల్గొనే వారికి ఆవిష్కరణ, స్టార్టప్ అమలు బాధ్యతాయుతమైన వ్యాపార నిర్మాణంపై ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సమావేశం ఔత్సాహిక వ్యవస్థాపకులకు అనుభవజ్ఞులైన వ్యవస్థాపకులకు మార్గదర్శకులతో నిమగ్నమవ్వటానికి వాస్తవ ప్రపంచ వ్యవస్థాపక సవాళ్ళను అన్వేషించటానికి ఒక శక్తి వంతమైన వేదికను తిరుపతి ఐఐటి ఏర్పాట్లు చేయటం తనకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమ్మిట్ హ్యాకథాన్ మార్కెట్ అంతర గుర్తింపు, బ్రాండింగ్ వ్యాపార వ్యూహం వ్యవస్థాపక నిర్ణయం తీసుకోవటంపై దృష్టి సారించే వరుస వర్క్‌షాప్‌లతో ప్రారంభమైందన్నారు. సమయ పరిమితులలో వాస్తవ ప్రపంచ సమస్యలకు విన్నూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయమని హ్యాకథాన్ పాల్గొనేవారిని ప్రోత్సహించిందన్నారు. ఈ సమావేశంలో ఈ సెల్ ఫ్యాకల్టీ సలహాదారు డాక్టర్ విష్ణు, సి.రాజన్, క్లబ్ హెడ్ అల్లు సాయికౌశిక్ పాల్గొని దిశానిర్దేశం చేసారు.

## సద్యోముక్తితో భక్తులు పునీతం

### త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళకళ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1 ప్రభాత వార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మాఘ మాస పౌర్ణమి సందర్భంగా సద్యోముక్తి వ్రతం ఆచరించటం ఆన వాయితి. ఆదివారం త్రిశూలస్నానంతో ఈ హడావిడి చోటుచేసుకుంది. ఉత్సవర్ల విగ్రహాలైన సోమాస్కంద మూర్తి, జ్ఞానప్రసూనాంబదేవి, వళ్ళి సుబ్రమణ్యం స్వామి, వినాయ కుడు, భక్తకన్నప్ప, చండీకేశ్వరుల విగ్రహాల్ని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా ఆలయాధికారులు, సిబ్బంది మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు, హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించి పరవశింపజేశారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు. మహాశివరాత్రికి ముందు వచ్చే త్రిశూల స్నానంకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ బాపిరెడ్డి, డిఎస్పీ నరసింహారావు, సిఐ ప్రకాష్‌కుమార్, డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ మోహన్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, ఇన్స్పెక్టర్స్ సుదర్శనం, వెంకటస్వామి, వేదపండితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు స్వామినాధన్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

## 'హాలో ఇండియా... ఇది ఒక వేక్-అప్ కాల్'

### వైఎస్ జగన్ సంచలన పోస్ట్

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: "హాలో ఇండియా.. ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ మాజీ సిఎం వైఎస్ జగన్ ఆసక్తికర పోస్ట్ చేశారు. విశాఖపట్నంలో చంద్రబాబు, ఆయన కుటుంబం దాదాపు ఐదు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను దోచుకుంటోందని రిషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూములను అధికార దుర్వినియోగం చేసి బహిరంగంగానే కబ్జా చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను బుల్డోజ్ చేసి రూ.5,000 కోట్ల విలువైన ఆస్తిని తన కుటుంబ సభ్యులకు కానుకగా ఇచ్చారని చెబుతూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. "విశాఖపట్నంలో చంద్రబాబు, ఆయన కుటుంబం దాదాపు ఐదు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను దోచుకుంటోంది. రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూములను అధికార దుర్వినియోగం చేసి బహిరంగంగానే కబ్జా చేస్తోంది. సిఎం చంద్రబాబు, ఈ అమూల్యమైన భూమిని తన సొంత కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ భరత్‌కు అప్పగిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో తిరిగి స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన భూములను ఇప్పుడు మళ్లీ చంద్రబాబు తన కుటుంబానికి ఉచిత బహుమతిగా ఇస్తున్నారు. ఈ విలువైన భూములను తన తోడల్లుడికి కట్టెబట్టడం ద్వారా లోకేష్ పాత్ర చంద్రబాబు కుటుంబ కుట్రను బయట పెడుతోంది. లోకేష్‌కు ఎలాంటి అధికార పరిధి లేకపోయిన, విద్యాశాఖ నుంచి ఒక మెమో జారీచేసి ఈ భూములను తమ బంధువులకు కేటాయించేలా చేశారు. ఆ తర్వాత చంద్రబాబు ఒత్తిళ్ళు, బెదిరింపులతో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ బలవంతం చేసి ఏకపక్షంగా ఆమోదించుకున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు వైసిపి కార్పొరేటర్లు ధైర్యంగా నిలబడితే, వారిపై భౌతిక దాడులు చేసి బలవంతంగా బయటకు తోసేశారు. ఈ దాడుల్లో పలువురు వైసిపి కార్పొరేటర్లు గాయపడగా, పోలీసులు పట్టించుకోకుండా మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించారు. ఈ భూ దోపిడీని అమలు చేయడానికి చంద్రబాబు, బిసి యాదవ వర్గానికి చెందిన వైసిపి మహిళా మేయర్‌ను తొలగించారు. కార్పొరేటర్లను కొనుగోలు చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియను బుల్డోజ్ చేసి రూ.5,000 కోట్ల విలువైన ఆస్తిని తన కుటుంబ సభ్యులకు కానుకగా ఇచ్చారు. చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయి. వారి కుటుంబ ఆస్తులు పెరుగుతాయి. ఇది యాదృచ్ఛికం కాదు, ఒక పరిపాటిగా జరిగిపోతోంది. చంద్రబాబు, నారా లోకేష్‌లో తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారు" అని మాజీ సిఎం వైఎస్ జగన్ పోస్ట్‌లో పేర్కొన్నారు.



2-2P5.qxd:2-2P5.qxd 1/1/02 7:21 AM Page 1





# బడ్జెట్ వేళ.. కంచిపట్టు చీరె

## తమిళ సంస్కృతిని ప్రతిబింబించిన నిర్మలమ్మ వస్త్రధారణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ ఆదివారం పార్లమెంట్‌లో బడ్జెట్ సందర్భంగా ఈసారి ఆమె కంచిపట్టు చీర ధరించారు. తమిళనాడుకు చెందిన చేనేత వస్త్ర సంస్కృతికి కంచీపురం సిల్క్ ప్రతిబింబమైన విషయం తెలిసిందే. సంప్రదాయమైన కంచీ పట్టు చీరలో మంత్రి సీతారామన్ బడ్జెట్ ప్రసంగం చేసారు. పర్పుల్ కలర్‌లో ఆ పట్టు చీర ఉన్నది. లైట్ గోల్డెన్ బ్రౌన్ చెక్స్ ఆ చీరపై నేశారు. తమిళంలో ఆ చెక్స్‌ను కట్టం అని పిలుస్తారు. కాఫీ బ్రౌన్ బోర్డర్‌లో ఉన్న ఆ చీరకు త్రెడ్ వర్క్ చేశారు. ఈ నేపథ్యంలో తమిళ వస్త్రధారణలో మంత్రి నిర్మల ఆకర్షణీంగా తయారయ్యారు. 9వ సారి మంత్రి నిర్మల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. అయితే ప్రతిసారి ఆమె ప్రత్యేక చీరకట్టులో పార్లమెంట్‌కు హాజరయ్యారు. బడ్జెట్ ప్రసంగం వేళ ఆమె వేషధారణ అందర్నీ ఆకట్టుకునేది. అయితే స్థానిక చేనేతను ప్రోత్సహించే రీతిలో అనేక ప్రాంతాలకు చెందిన చీరలను ఆమె పలు సందర్భాల్లో ధరించారు. 2025లో మంత్రి నిర్మలా సీతారామన్ బీహార్‌కు చెందిన మధుబని ఆర్ట్ శారీలో దర్శనం ఇచ్చారు. హ్యాండ్లూమ్ పట్టు చీరకు పేరుగాంచిన మధుబని డిజైన్‌లో ఆమె గత ఏడాది బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బీహారీ జానపదులకు నివాళిగా ఆ చీరను పద్మశ్రీ గ్రహీత దులారీ దేవి ఆ చీరను మంత్రి నిర్మలకు గిఫ్ట్‌గా ఇచ్చారు. కచ్ని లైన్ స్కెచింగ్, భర్ని కలర్ స్టయిల్స్‌తో ఆ చీరను తయారు చేశారు. 2024లో మంగళగిరి హ్యాండ్లూమ్ చీరలో మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను చదివారు. తెలుపు రంగు చీరకు బ్రైట్ మెజెంటా బోర్డర్ ఉంది. ఫైన్ కాటన్, సింపుల్ జరీ బోర్డర్‌తో ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరికి చెందిన చేనేత కార్మికులు ఆ చీరను రూపొందించారు. ఇక ఏడాది మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో మంత్రి నిర్మల బెంగాల్‌కు చెందిన తుషార్ పట్టు చీరను కట్టుకున్నారు. స్టోరీటెల్లింగ్ ప్యాటర్న్ ఆ పట్టుచీరలో ప్రత్యేకమైన అంశం. 2023లో టెంపుల్ బోర్డర్ సిల్క్ చీరతో ఆమె పార్లమెంట్‌కు వచ్చారు. ఒడిశాకు చెందిన బొమ్కాయి చీరకట్టుతో ఆమె 2022లో బడ్జెట్‌ను చదివారు. ఇక 2021లో తెలంగాణకు చెందిన పోచంపల్లి పట్టుచీరలో మంత్రి నిర్మల బడ్జెట్ ప్రసంగానికి హాజరయ్యారు. 2020లో బ్లూ బోర్డర్ ఉన్న పసుపు రంగు సిల్క్ చీరలో ఆమె బడ్జెట్‌కు వచ్చారు. 2019లో పింక్ కలర్ మంగళగిరి చేనేత చీరను ధరించారు.

# విదేశీ ఆస్తులు వెల్లడించని వారికి మరో అవకాశం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** విదేశీ ఆస్తులు వెల్లడించని వారికి మరో అవకాశం కల్పించారు. భారత పౌరసత్వం ఉన్న పౌరులు తప్పనిసరిగా విదేశీ ఆస్తులు, ఆదాయాల వివరాలు ఇవ్వాలి. లేదంటే తర్వాత వాటిపై పన్నులతోపాటు భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తారు. తాజా బడ్జెట్ 2026లో ఇలాంటివారికి కాస్త ఊరట కలిగించే నిర్ణయం తీసుకున్నారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. విదేశీ ఆస్తులు వెల్లడించని వారిని రెండు కేటగిరీలుగా విభజించారు. మొదటిది కేటగిరి విదేశాల్లో ఒక కోటి వరకు ఆదాయం లేదా ఆస్తి కలిగి, ఆ విషయం వెల్లడించకపోతే ఇకపై సాధారణ పన్ను 30 శాతం చెల్లించాలి. అదనంగా పెనాల్టీ బదులు మరో 30 శాతం పన్ను చెల్లిస్తే చాలు. ఇక కేటగిరి బిలో విదేశాల్లో ఐదు కోట్ల విలువైన ఆస్తులు లేదా ఆదాయం ఉన్నవారిని పరిగణిస్తారు. వీరు ముందుగా ఆస్తి వివరాలు వెల్లడించకుంటే తర్వాత రూ.1 లక్ష చెల్లిస్తే చాలు. ఇదంతా తర్వాత ఆరు నెలల్లోనే చేయాలి. ఎన్ఆర్ఐకి సంబంధించిన ఆస్తి కొంటుంటే అమ్మే వాళ్లకు టీడీఎస్ కట్ చేసి డబ్బు చెల్లించాలి. ట్యాన్‌తో సంబంధం లేకుండా ప్యాన్ నెంబర్‌తో టీడీఎస్‌ను డిపాజిట్ చేయొచ్చు. బెట్టింగ్, ఇతర ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నందున గేమింగ్ సంస్థలపై పన్నులు రెట్టింపు చేసింది. సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ)ని పెంచింది. సెక్యూరిటీ గార్డులు, డ్రైవర్లు వంటి మ్యాన్ పవర్ సంస్తలు అందించే సేవలపై పన్ను తగ్గించారు.




# వికసిత భారత్ లక్ష్య సాధన దిశగా..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ప్రతి కుటుంబం, వర్గం, ప్రాంతం, రంగానికి వన రులు, సౌకర్యాలు, అవకాశాలను అందుబాటులో ఉండేలా చూడటం ద్వారా ప్రతి ఒక్కరూ అర్థవంతమైన తీరులో భాగస్వాములు కావాలన్న 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్'కు లక్ష్యానికి అనుగుణంగా ఉందని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఆర్థిక మంత్రి ఒక సమగ్రమైన రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఉత్పాదకత పెంపు, వ్యవస్థాపకత ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం. ఉపాధి అవకాశాలు, శిక్షణ, నాణ్యమైన సహాయక పరికరాల ద్వారా దివ్యాంగులను శక్తిమంతులను చేయటం. మానసిక ఆరోగ్యం, ట్రామా కేర్ పొందేలా బల హీనవర్గాలకు సాధికారత కల్పించడం. అభివృద్ధి, ఉపాధి అవకాశాలను వేగవంతం చేయడానికి పూర్వోదయ రాష్ట్రాలు, ఈశాన్య ప్రాంతంపై దృష్టి సారించడం' అని నిర్మలా సీతారామన్ వివరించారు.

**రైతుల ఆదాయం పెంచటం**

రైతుల ఆదాయాన్ని పెంచే విస్తృత లక్ష్యంలో భాగంగా 500 జలాశయాలు, అమృత్ సరోవర్‌ల సమగ్ర అభివృద్ధి, తీర ప్రాంతాలలో మత్స్య రంగ విలువ వ్యవస్థను బలోపేతం చేయడం, చేపల రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో కలిసి అంకురాలు మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ మార్కెట్ అనుసంధానాలను కల్పించే నిబంధనలను బడ్జెట్‌లో పొందుపరిచారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కీలకమైన రంగాల్లో పశుసంవర్ధక రంగం ఒకటిగా ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఈ విధానాల ద్వారా పశుసంవర్ధక రంగంలో వ్యవస్థాపకత అభివృద్ధికి మద్దతునిస్తుంది. రుణ ఆధారిత రాయితీ పథకం, పశుసంవర్ధక సంస్థల విస్తరణ, ఆధునికీకరణ. పశుసంపద, డైరీ, పౌల్ట్రీ ఆధారిత సమగ్ర విలువ ఆధారిత అనుసంధాన వ్యవస్థలను సృష్టిని పెంపొందించడం. పశుకాపరుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటును ప్రోత్సహించడం.

తీరప్రాంతాల్లో కొబ్బరి, చందనం, కోకో, జీడిపప్పు వంటి అధిక విలువ కలిగిన పంటలకు మద్దతు ఇవ్వడం ద్వారా "ఉన్నత విలువ కలిగిన వ్యవసాయం'8 గురించి కేంద్ర ఆర్థిక మంత్రి ప్రధానంగా దృష్టి సారించారు.'ఈశాన్య రాష్ట్రాల్లో అగర్ చెట్లు.. పర్వత ప్రాంతాల్లో బాదం, వాల్‌నట్స్, ఫైన్ నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్ సాగుకు కూడా మద్దతు లభిస్తుంది' అని అన్నారు.

'ప్రపంచంలోనే కొబ్బరి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉంది. దాదాపు 10 మిలియన్ల రైతులు సహా 30 మిలియన్ల మంది ప్రజలు జీవనోపాధి కోసం కొబ్బరిపై ఆధారపడుతున్నారు. కొబ్బరి ఉత్పత్తిలో పోటీతత్వాన్ని మరింత పెంచడానికి, ప్రధాన కొబ్బరి సాగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉత్పాదకత లేని చెట్ల స్థానంలో కొత్త మొక్కల రకాలను నాటడం వంటి వివిధ చర్యల ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేందుకు నేను ఒక కొబ్బరి అభివృద్ధి పథకాన్ని ప్రతిపాదిస్తున్నాం' అని కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంలో భాగంగా పచ్చి జీడిపప్పు, కోకో ఉత్పత్తిలో భారత్‌ను స్వయం సమృద్ధిగా మార్చడానికి, ఎగుమతి పోటీ తత్వాన్ని పెంచేందుకు, 2030 నాటికి భారతీయ జీడిపప్పు- కోకోలను అంతర్జాతీయ ప్రీమియం బ్రాండ్‌లుగా మార్చేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని 2026-27 బడ్జెట్ ప్రతిపాదించింది. భారతీయ చందన వ్యవస్థకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు, సాగు పంట అనంతర ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వాలతో భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేయనుంది. ఎక్కువ దిగుబడినిచ్చే పాత తోటలను పునరుద్ధరించడానికి.. వాల్‌నట్స్, బాదం, ఫైన్ నట్స్ వంటి వాటిని అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయడాన్ని విస్తరించేందుకు, యువతను భాగస్వామ్యం చేస్తూ విలువ జోడింపు ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే ప్రత్యేక కార్యక్రమానికి బడ్జెట్ మద్దతునిస్తుంది.

**భారత్ విస్తార్**

వ్యవసాయ వనరులను పొందేందుకు వర్చువల్ ఇంటిగ్రేటెడ్ వ్యవస్థ (భారత్ విస్తార్) ప్రారంభించనున్నట్లు ఆర్థికమంత్రి ప్రతి పాదించారు. 'విస్తార్'ను బహుభాషా ఏఐ సాధ నంగా రూపొందించనున్నారు. ఇది అగ్రిస్టాక్ పోర్టల్‌లను, వ్యవసాయ పద్ధతులకు సంబంధించిన ఐకార్ ప్యాకేజీని ఏఐ వ్యవస్థలతో అనుసంధానిస్తుంది. ఇది వ్యక్తిగతీకరించిన సలహాల విషయంలో మద్దతునివ్వటం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది. దీనితో పాటు రైతులు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పించటంతోపాటు నష్టభయాన్ని ఇది తగ్గిస్తుంది.

> రైతుల ఆదాయం హెచ్చింపు
> దివ్యాంగులు, బలహీన వర్గాలకు అండదండలు
> పూర్వోదయ రాష్ట్రాలు, ఈశాన్య ప్రాంతంపై ప్రత్యేక దృష్టి
> లక్షిత చర్యలను ప్రకటించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల
> కొబ్బరి ప్రోత్సాహక పథకం, చందనం సాగుకు ప్రోత్సాహం
> జీడిపప్పు, కోకో, అక్రోటు, బాదం, పైన్‌నట్స్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు

# మహిళా సంఘాల బలోపేతానికి 'షీమార్ట్'లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 :** మహిళల నేతృత్వంలో రిటైల్ ఔట్‌లెట్‌లను ప్రోత్సహించడానికి బడ్జెట్‌లో చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక మద్దతు కోసం 'షీ మార్ట్'లను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. లక్‌పతి దీదీ కార్యక్రమం విజ యం ఆధారంగా సెల్ఫ్ హెల్ప్ ఎంట్రప్రెన్యూర్ (షీ) రిటైల్ ఔట్‌లెట్స్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేస్తాం. క్రెడిట్ లింక్డ్ జీవనోపాధి నుంచి స్వయం సహాయక సంస్థల యజమానులుగా మహిళలు మారడానికి ఇది సహాయపడుతుందని మంత్రి సీతారామన్ అన్నారు. మహిళా సమాఖ్య లు, కమ్యూనిటీల యాజమాన్యంలో ఏర్పాటు చేసే రిటైల్ అవుట్‌లెట్‌లను స్వయం సహాయక వ్యవస్థీకృత మార్టులు (షీ మార్ట్) అని అంటారు. గ్రామీణ మహిళలు నిర్వహించే వ్యాపార సంస్థలకు బలమైన మార్కెట్ సృష్టించడం, స్థానిక ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం దీని లక్ష్యం.




మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేయడం, మహిళా యజమానులు వ్యాపార రంగంలో రాణించడం, మహిళలకు స్థిరమైన ఆదాయ వనరులను సృష్టించడానికి ఈ పథకం దోహదపడుతుంది.

# ఐదు మెడికల్ హాబ్‌లు, లక్ష ఎహెచ్‌పిలు

## వైద్య అనుబంధ నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక పథకం



**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రూ. 53.50 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైద్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ. 1,05,530 కోట్లను కేటా యించారు. దేశాన్ని వైద్య పర్యాటక రంగానికి ప్రపంచ గమ్యస్థానంగా ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా ఐదు ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్రాలకు మద్దతు ఇస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. వైద్య అనుబంధ నైపు ణ్యాల అభివృద్ధికి ప్రత్యేక పథకం తీసుకువస్తున్నట్లు తెలిపారు. సుమారు లక్ష ఎహెచ్‌పిల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

నాణ్యమైన ఆయుర్వేద ఔషధ ఉత్పత్తుల ఎగుమతులకు ప్రత్యేక పథకం తీసుకువస్తున్నట్లు చెప్పారు. మూడు కొత్త ఆయుర్వేద అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, జామ్‌నగర్‌లో ఆయుర్వేద ఔషధ అభివృద్ధి సంస్థ నెలకొల్పనున్నట్లు పేర్కొన్నారు. సుమారు లక్ష హెల్త్ ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయుర్వేద, యోగా, మానసిక ఆరోగ్య సేవలతోపాటు వైద్య విద్య విస్తరణపై దృష్టి సారించినట్లు చెప్పారు.యోగా, ఆయుర్వేద సేవల కోసం సుమారు 1.5 లక్షల సేవకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్ సహా విదేశాల్లో యోగా, ఆయుర్వేదానికి పెరుగుతున్న డిమాండ్‌ను ఇది సూచిస్తోందన్నారు. ఆయుష్ పార్మసీలు, డ్రగ్ టెస్టింగ్ ల్యాబోరెటరీలు, ఆయుర్వేద ఉత్పత్తుల ఎగమతులకు కృషి చేస్తామని ప్రతిపాదించారు. కొవిడ్19 తర్వాత ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిందని తెలిపారు.

మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాల్లో అంతరాలను పరిష్కరించేందుకు ప్రముఖ మానసిక ఆరోగ్య సంస్థ అయిన ఎన్ఐఎం హెచ్ఏఎన్ఎస్ (నిమ్‌హాన్స్)2.0ని స్థాపించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఈ చర్య మానసిక ఆరోగ్య సంరక్షణ, ట్రామా సేవలకు కేంద్రం నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నట్లు చెప్పారు. మానసిక ఆరోగ్యం, ట్రామా కేర్‌కు నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని.. ఇప్పటి వరకు ఉత్తర భారతదేశంలో మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం ఎలాంటి జాతీయ సంస్థలు లేవన్నారు. అందువల్ల తాము తాజాగా నిమ్‌హాన్స్-2.0ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఇందుకోసం రాంచీ, తేజ్‌పూర్‌లలో జాతీయ మానసిక ఆరోగ్య సంస్థలను ప్రాంతీయ అత్యున్నత సంస్థలుగా అప్‌గ్రేడ్ చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశవ్యాప్తంగా అత్యవసర ట్రామా కేర్ సౌకర్యాలను బలోపేతం చేయడానికి చర్యలను తీసుకుంటున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వైద్య అత్యవసర పరిస్థితులు తరచుగా కుటుంబాలపై, ముఖ్యంగా పేదలపై ఊహించని ఆర్థిక భారాలను మోపుతాయని ఆమె అన్నారు.

ఇందుకోసం అత్యవసర, ట్రామా కేర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా ఆసుపత్రులలో ఈ సామ ర్థ్యాలను 50 శాతం బలోపేతం చేస్తామని ప్రకటించారు. దేశంలో పశువైద్య వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు తెలిపారు. పశువైద్య కళాశాలలు, పారా పశువైద్య కళాశా లలు, బ్రీడింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. పశు వైద్య వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సాహంతో పాటు ప్రత్యేక రుణాలు, ప్రోత్సాహాలు అందించేలా నూతన విధానం తీసుకువస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతరామన్ స్పష్టం చేశారు.

# ఆరు కీలక రంగాల్లో సంస్కరణలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఆర్థిక సుస్థిరత కోసం ఆరు కీలక రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఆదివారం పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. చాంపియన్ ఎంఎస్ఎంఇల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. రూ. 10 వేల కోట్లతో వచ్చే ఐదేళ్లకు బయోఫార్మా శక్తి పథకం తీసుకొస్తున్నామని తెలిపారు. ఫార్మా, విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో కొత్త విద్యా సంస్థలు ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. దేశీ సెమీ కండక్టరన రంగం వృద్ధి కోసం ఇండియా సెమీ కండక్టర్ మిషన్ 2.0 తీసుకొస్తున్నామని నిర్మాలా సీతారామన్ తెలిపారు. సెమీ కండక్టర్ మిషన్ 2.0 కోసం రూ. 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఎపి సహా ఐదు రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించ నున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఒడిశా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక మైనింగ్ మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రపంచ స్థాయి కంటైనర్ ఉత్పత్తి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. హైటెక్ టూల్ రూమ్స్, జౌళిరంగం ఆధునీకరణ, పరిశ్రమలకు విద్యా సంస్థల అనుసంధానం వంటి అంశాలపై దృష్టి సారించినట్లుగా పేర్కొన్నారు.

మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామి నిర్మలాసీతారామన్ తెలిపారు. జౌళి ఉత్పత్తుల అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. బయోఫార్మా, సెమీకండక్టర్, ఎంఎస్ఎంఇలకు చేయూత అందిస్తామని.. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. దీర్ఘకాలిక భద్రత, నగరాల అభివృద్ధికి ఆర్థిక జోన్లు ఏర్పాటు చేస్తున్నామని, క్రీడా ఉత్పత్తుల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తామని అన్నారు.మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# విద్యకు రూ. 1.39 లక్షల కోట్లు

## బడ్జెట్‌లో 2.6 శాతం నిధులు

## ఐదు వర్సిటీ టౌన్‌షిప్‌ల ఏర్పాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రూ. 53.50 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ. 1,39,289 కోట్లను కేటాయించింది. ఇది బడ్జెట్‌లో 2.6 శాతం. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాలికల వసతి గృహం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ప్రధాన పారిశ్రామిక లాజిస్టిక్స్ కేంద్రాలకు సమీపంలో 5 యూనివర్సిటీ టౌన్‌షిప్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. టౌన్‌షిప్‌లలో నివాస సౌకర్యాలు, పరిశోధన మౌలిక సదు పాయాలతో పాటు యూనివర్సిటీలు, కాలేజీలు ఉంటాయి. దేశవ్యాప్తంగా 15,000 కంటే ఎక్కువ పాఠశాలల్లో కంటెంట్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్‌కు మద్దతు అందిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు.

పశువైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు రుణ సంబంధిత మూలధన సబ్సిడీ మద్దతు పథకాన్ని ప్రకటించారు. గుజరాత్ జామ్‌నగర్‌లోని ఆయుష్ ఫార్మసీలు, ఔషధ పరీక్ష ప్రయోగశాలలు, డబ్ల్యూహెచ్‌వో సంప్రదాయ వైద్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. వెయ్యి కంటే ఎక్కువ గుర్తింపు పొందిన భారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం



సహాయక పరికరాల ఉత్పత్తిని పెంచడానికి ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నిధులు కేటాయించనున్నట్లు ప్రతిపాదించారు. విద్య నుంచి ఉపాధి, వ్యవస్థాపకత వరకు అనే స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయనున్నామని, వికసిత్ భారత్‌కు కీలకమైన సేవా రంగంపై దృష్టి సారించే చర్యలను సిఫార్సు చేయనుందని ఆర్థికమంత్రి తెలిపారు.

కృత్రిమమేధ(ఏఐ)తో పాటు ఆవిర్భవిస్తున్న కొత్త సాంకేతికతలకు మద్దతిచ్చేందుకు నిధులు కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతిపాదిత కమిటీ ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదక శక్తిగా సేవల రంగంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలను సిఫార్సు చేస్తుందని నిర్మల అన్నారు. యువ భారత్ ఆకాంక్షలను నెరవేర్చడానికి స్పష్టమైన మార్గాన్ని అందించడం ఆ చొరవ లక్ష్యమన్నారు.

యువ భారతదేశం ఆకాంక్షలను నెరవేర్చేందుకు చర్యలను అందించడానికి, ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదకంగా సేవల రంగంపై దృష్టి సారించే చర్యలను సిఫార్సు చేయడానికి హై పవర్‌తో కూడిన సంస్థల స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు.

కృత్రిమ మేధస్సుతో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు. రైతులు, మహిళలు, యువత, దివ్యాంగులతో సహా ప్రజలందరికీ కొత్త అవకాశాలను పొందేందుకు వీలుగా సాంకేతికతను స్వీకరించడం కోసం ఏఐ మిషన్, నేషనల్ క్వాంటం మిషన్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫండ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అండ్ ఇనోవేషన్ ఫండ్‌ల ద్వారా కొత్త సాంకేతికతలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని మంత్రి ప్రకటించారు.

# సంక్షేమం, అభివృద్ధే కేంద్ర బడ్జెట్

## కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో దేశాన్ని అద్భుతంగా ముందుకు నడిపించే బడ్జెట్ ఉపాధి అవకాశాలను, మౌలిక వసతులకు పెద్దపీట వేసిన బడ్జెట్ అన్నారు. రక్షణ, రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి, గ్లోబల్ బయోఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా భారతదేశం ఎదగడంలో హైదరాబాద్ కీలక పాత్ర వికసిత్ భారత్ రూరల్ అజీవికా మిషన్ గ్రామీణ్‌కి నిధుల పెంపు ఉచితం కంటే ఉపాధి అవకాశాలు కల్పించడమే బడ్జెట్ లక్ష్యం అన్నారు. గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే బడ్జెట్‌ను రూపొందించారన్నారు.




## హైదరాబాద్-పుణే, బెంగళూరు-చైన్నై మధ్య

# ఏడు హైస్పీడ్ కారిడార్లు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** హైదరాబాద్ సహా ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం ముంబాయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్, అనేక రాష్ట్రాలు, జిల్లాలను కలిపే తూర్పు, పశ్చిమ రవాణా కారిడార్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. మొత్తం 7 నగరాల మధ్య హైస్పీడ్ ట్రైన్ కారిడార్లు ప్రకటించగా.. అందులో మూడు హైదరాబాద్ నుంచే ఉన్నాయి. హైదరాబాద్ -పుణె, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్ -చెన్నై మధ్య హైస్పీడ్ మెట్రో ట్రైన్ కారిడార్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వీటితో పాటు ముంబై-పుణె, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాశి, వారణాశి -సిలిగుడి మధ్య కూడా హైస్పీడ్ ట్రైన్ కారిడార్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ హైస్పీడ్ ట్రైన్ కారిడార్ల ద్వారా గంటల కొద్దీ సాగే ట్రైన్ ప్రయాణం తగ్గనుంది. హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరు వెళ్లే ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులకు ఎంతో మేలు చేకూరనుంది. నగరాల మధ్య దూరం తగ్గి, రవాణా అత్యంత వేగంగా మారుతుంది. ఈ ట్రైన్ కారిడార్లు కేవలం రవాణాకే పరిమితం కాకుండా రియల్ ఎస్టేట్, పారిశ్రామిక వృద్ధికి తోడ్పడనున్నాయి. ఈ ప్రాజెక్టులు హైదరాబాద్‌ను ఒక ప్రధాన ఆర్థిక హబ్‌గా మారనున్నాయి. దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు 12.2లక్షల కోట్లు కేటాయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

గతేడాది 11.2లక్షల కోట్లు కేటాయింపులు చేయగా ఈసారి స్వల్పంగా పెంచారు. హైదరాబాద్‌సహా ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. అంతేకాక పశ్చిమ బెంగాల్‌లోని డాంకునీ, గుజరాత్‌లోని సూరత్ మధ్య కొత్త రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పర్యావరణపరంగా సుస్థిర ప్రయాణికుల వ్యవస్థను ప్రోత్సహించేందుకు ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను

**దేశంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం**
**రూ.12.2 లక్షల కోట్లు**
**వచ్చే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జల మార్గాలు**

అభివృద్ధి చేయబోతున్నాం. అవి నగరాల మధ్య గ్రోత్ కనెక్టర్లుగా పనిచేస్తాయి. ముంబయి-పుణె, పుణె -హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్ -చెన్నై, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగురి అని వివరించారు. నగరాలు దేశానికి వృద్ధి చోదకాలు, ఆవిష్కరణలు, అవకాశాలకు కేంద్రాలు. ఇప్పుడు టైర్2, టైర్3 నగరాలపై దృష్టి సారించాం అని పేర్కొన్నారు. టెంపుల్ టౌన్లపై కూడా. వాటికి ఆధునిక మౌలిక సదుపాయాలు, కనీస సదుపాయాల కల్పన, వాటి సామర్థ్యాన్ని పెంపునకు వచ్చే ఐదేళ్లలో రూ.5వేల కోట్లు వ్యయం చేసేందుకు ప్రతిపాదిస్తున్నాం. ఛాలెంజింగ్ పద్ధతిలో ఆ ప్రణాళికల అమలు కోసం సంస్కరణ, ఫలితాల ప్రాతిపదికన ఆర్థిక మెకనిజం ఏర్పాటు చేస్తున్నాం అని నిర్మలా సీతారామన్ చెప్పారు. వచ్చే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జల మార్గాలువచ్చే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తేనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఒడిశాలో ఖనిజ సంపద కలిగిన తాల్చేర్, అంగుల్ ప్రాంతాలను, కళింగనగర్ పారిశ్రామిక కేంద్రాలను, పారాదీప్, ధమ్రా ఓడరేవులతో అనుసంధానించనున్నట్లు తెలిపారు. అందుకోసం అవసరమైన మానవ వనరుల అభివృద్ధి కోసం రీజినల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో శిక్షణా సంస్థలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ జలమార్గాల పరిధిలోని యువతకు శిక్షణ, నైపుణ్యాలను పొందేందుకు అవి ఎంతగానో ఉపయోగపడుతాయని ఆర్థికమంత్రి తెలిపారు.

జలమార్గాల అవసరాల కోసం వారణాసి, పట్నాలో నౌకల మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రైలు, రోడ్డు మార్గాల నుంచి జలమార్గాలకు మారటాన్ని ప్రోత్సహించేందుకు కోస్టల్ కార్గో ప్రమోషన్ స్కీమ్‌ను ప్రారంభించనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. 2047 నాటికి దేశీయ జలమార్గాలు, తీర ప్రాంత షిప్పింగ్ వాటాను 6శాతం నుంచి 12శాతానికి పెంచటమే లక్ష్యమన్నారు

## క్లౌడ్ సేవలు, డేటా సెంటర్లకు

### 20 యేళ్లు పన్నుల ఊరట

**కేన్సర్ చికిత్స పరికరాలపై సుంకాల తగ్గింపు**
**తగ్గనున్న 17 రకాల ఔషధాల ధరలు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో బడ్జెట్ 2026 ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈసారి బడ్జెట్‌లో ఈసారి టాక్స్ పేయర్లకు పెద్దగా ఊరట లభించలేదు. ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్న కొత్త పన్నుల్లో ఏవైనా పన్ను మినహాయింపులు, కోతలు ఉండొచ్చని భావించినా బడ్జెట్‌లో అలాంటివేమీ ప్రకటించలేదు. దేశంలో పెట్టుబడులు పెట్టి, క్లౌడ్ సర్వీసెస్ అందించే డాటా సెంటర్లకు మాత్రం సరళమైన పన్నులు విధించారు. ఈ ప్రకారం 2047 వరకు టాక్స్ హాలిడే ఉంటుంది. కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు సీతారామన్. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో 7 కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. కొత్తగా వచ్చే టెక్నాలజీలపై సమీక్ష జరిపేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారు. సెమీ కండక్టర్ల తయారీ సహా, ఇతర సేవారంగాలకు ప్రోత్సాహకంగా ఐదేళ్లలో రూ.40,000 కోట్లు కేటాయిస్తారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను సైన్యానికి రూ.2.19 లక్షల కోట్లు కేటాయిస్తారు. ఇది గత ఏడాదికంటే 21.84 శాతం అదనం. మొత్తం రక్షణ రంగానికి రూ.7.85 లక్షల కోట్లు కేటాయించారు. ఇది మన జీడీపీలో 11 శాతం. వేగంగా, స్థిరమైన అభివృద్ధి సాధించేందుకు తయారీ రంగం, ఇతర చిన్న పరిశ్రమలు వంటి ఆరు కీలక రంగాకు ప్రోత్సాహం అందిస్తారు. ఇండియాను బయో గ్లోబల్ ఫార్మా హబ్‌గా మార్చేందుకు బయో ఫార్మ శక్తి మిషన్ పేరుతో ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయిస్తారు. మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేసి వస్త్ర తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తారు. ఖాదీ, చేతి కళా ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించేందుకు మహాత్మా గాంధీ గ్రామ సమాజ్ పథకాన్ని అమలు చేస్తారు. బ్యాంకింగ్ రంగాన్ని సమీక్షించేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. అలాగే విదేశీ మారక వ్యవస్థను ప్రోత్సహించేందుకు, భారతీయ ఈక్విటీలలో విదేశీయులు పెట్టుబడులు పెట్టేందుకు కూడా కమిటీలను ఏర్పాటు చేస్తారు. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాలకు ఏడు హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తారు. ఇందులో హైదరాబాద్‌కు సంబంధించి రెండు రైళ్లు నడుస్తాయి. ఒకటి చెన్నై, రెండోది పుణే. రేర్ ఎర్త్ మినరల్స్ (అరుదైన ఖనిజాలు) కోసం చైనా వంటి దేశాలపై ఆధారపడకుండా నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కారిడార్లు ఏర్పాటు చేస్తారు. తమిళనాడు, ఏపీ, కేరళ, ఒడిశాలో ఈ కారిడార్లు ఏర్పాటవుతాయి. మెడికల్ టూరిజంను ప్రోత్సహించేందుకు ప్రత్యేక హబ్స్ ఏర్పాటు చేస్తారు. దీనిలో భాగంగా ఆయుష్ కేంద్రాల పేరుతో ఐదు మెడికల్ హబ్స్ ఏర్పాటు చేస్తారు.

## మూడు ప్రధాన కర్తవ్యాలతో

### తొలి కర్తవ్యభవన్ కొత్త బడ్జెట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశ ఆర్థికవృద్ధి స్థిరంగా కొనసాగుతోందని, యుశక్తి కేంద్రంగా కొత్తబడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట ప్రసంగంలో తెలిపారు. ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తెస్తున్నామని, రైతులు, దళిత ఆదివాసీ సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నారు. మూడు కర్తవ్యాలను స్ఫూర్తిగా తీసుకుని కర్తవ్యభవన్‌లో తొలిసారిగా రూపొందించిన కేంద్ర బడ్జెట్‌ను కొత్త పార్లమెంటు హాలు కర్తవ్యభవన్‌లో ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఉత్పాదకత పోటీ తత్వాన్ని పెంచి సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధించడం, మొదటి కర్తవ్యంలోభాగంగా ఆరు రంగాల్లో సుస్థిర అభివృద్ధి కీలకమన్నారు. ఏడు వ్యూహాత్మకరంగాల్లో ఉత్పాదకత వేగవంతం, పారిశ్రామికరంగం పునరుజ్జీవం, ఎంఎస్ఎంఇల కోసం కొత్త కార్యాచరణ, మౌలికసదుపాయాల కల్పనకు బలమైన ఊదం, దీర్ఘకాలిక ఇంధన భద్రత, స్థిరత్వం, నగర ప్రాంత ఆర్థిక కార్యకలాపాల అభివృద్ధి వంటివి ఉన్నాయన్నారు. రెండో కర్తవ్యంగా ప్రైవేటురంగ భాగస్వామ్యంతో టూరిజం సర్వీసులు, ఐదు రీజినల్‌మెడికల్ హబ్‌లు, ఆయుష్‌కేంద్రాల అప్‌గ్రేడేషన్, జామ్‌నగర్‌లో ప్రత్యేక పరిశోధన కేంద్రం, ప్రైవేటురంగంలో పశువైద్య, దయాగ్నస్టిక్స్ ఏర్పాటు వంటివి ఉన్నాయని తెలిపారు. ఇక మూడో కర్తవ్యంగా సబ్‌కాసాత్ సబ్‌కా వికాస్ లక్ష్యంతో దేశంలోని ప్రతి కుటుంబం, వర్గం మతం రంగానికి వనరులు, సదుపాయాలు అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే లక్ష్యమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# రక్షణకు భారీ కేటాయింపు

**గత బడ్జెట్ కంటే పెరిగిన 8 శాతం**
**రూ. 6.81 లక్షల కోట్ల నుంచి రూ.7.85 లక్షల కోట్లకు పెంపు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 :** దేశ రక్షణ కోసం కేంద్ర బడ్జెట్‌లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాద బెదిరింపులు, రక్షణ వ్యయంలో పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ భారీ నిధులు కేటాయించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను రక్షణ మంత్రిత్వ శాఖకు రూ. 7.85 లక్షల కోట్ల బడ్జెట్ మంజూరు చేశారు. ఈ పెరిగిన మొత్తం జీడీపీలో 11 శాతానికి సమానం. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ. 6.81 లక్షల కోట్ల కంటే ఇది ఎనిమిది శాతం ఎక్కువ. రఫేల్ యుద్ధ విమానాలు, జలాంతర్గాములు, మానవరహిత వైమానిక వాహనాల కాంట్రాక్టుల వంటి అనేక ప్రధాన ప్రాజెక్టులు రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్నాయి. రక్షణ దళాల ఆధునీకరణ కోసం రూ. 2.19 లక్షల కోట్లు కేటాయించారు. గత బడ్జెట్ కంటే ఇది 21.84 శాతం అధికం. గత ఏడాదిలో రక్షణ మంత్రిత్వ శాఖ మూలధన వ్యయం కోసం రూ.1.8 లక్షల కోట్లు. వ్యయంచేసింది. ఈ కోటాలో విమానాలు, ఏరో ఇంజిన్ల కోసం రూ. 63,733 కోట్లు కేటాయించారు. రక్షణ సేవల (రెవెన్యూ) కోసం బడ్జెట్ కేటాయింపును అదనంగా 17.24 శాతం పెంచారు. నిర్వహణ, మందుగుండు సామగ్రి, ఇంధనం, మరమ్మతులు మొదలైన ఖర్చులు, సహాయక సిబ్బంది జీతాలతో సహా రోజువారీ కార్యకలాపాల కోసం ఈ నిధులు వినియోగిస్తారు.



పెన్షన్ల కేటాయింపును 6.53 శాతం పెంచి రూ. 1.71 లక్షల కోట్లకు చేర్చారు. రక్షణ రంగంలోని యూనిట్ల ద్వారా నిర్వహణ, మరమ్మత్తు లేదా సమగ్ర పునరుద్ధరణ అవసరాల కోసం ఉపయోగించే విమానాల భాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మాఫీ చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రస్తావించారు. ఏరో ఇంజన్ల కోసం రూ. 63,733 కోట్లను కేటాయించారు. రక్షణ సేవల రెవెన్యూ ఖర్చులు అంటే రోజూవారీ నిర్వహణ, ఇంధనం, మందుగుండు సామాగ్రి, మరమ్మతులు, సహాయక సిబ్బంది జీతాలు మొదలైన వాటికి 17.24 శాతం నిధుల్ని పెంచారు. పెన్షన్ల కోసం గతేడాదితో నిధులతో పోలిస్తే 6.53 శాతం పెంచి, రూ. 1.71 లక్షల కోట్లు కేటా యించారు. బడ్జెట్‌కు ముందు రక్షణ మంత్రిత్వ శాఖ తమ నిధులను కనీసం 20 శాతం పెంపును కోరినట్లు సమాచారం. నివేదికల ప్రకారం, గత 26 ఏళ్లలో భారత రక్షణ వ్యయం ఏకంగా 40 శాతం కన్నా ఎక్కువ పెరిగింది. ఇందులో రక్షణ మూలధన వ్యయం ఎక్కువగా ఉంది.

## తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం

### ఎంపి మల్లు రవి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి1:** కేంద్ర బడ్జెట్ నిరాశజనక బడ్జెట్ అని కాంగ్రెస్ ఎంపి మల్లు రవి అభివర్ణించారు. దేశ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలను పూర్తి నిరాశకు గురి చేసిందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు చేసిన విజ్ఞప్తులను పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. ప్రత్యేక ప్యాకేజీ, జాతీయ ప్రాజెక్టులు, హైదరాబాద్ మౌలిక వసతులకు నిధులు ఇవ్వాలని కోరినా అవి ఏవీ ఇవ్వకపోగా, హైదరాబాద్ మెట్రో గురించి ప్రస్తావన లేనే లేదన్నారు. రాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై బడ్జెట్‌లో మాట్లాడతారని, ప్రస్తుత భారతను గాలికి వదిలేసి 2047 ఫోకస్ చేస్తూ.. ఇప్పుడున్న సమస్యలను పక్కన పెట్టారని ఎద్దేవా చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెద్ద ఎత్తున ఉందని, నిరుద్యోగ సమస్యను గుర్తించకపోవడం అన్యాయం కాక మరేమిటి? అని ప్రశ్నించారు. 11 ఏళ్లుగా 22 కోట్ల మందికి ఉద్యోగాలు ఇవ్వాలి, 2014 నుంచి కార్పొరేట్ సంస్థలకు అనుకూల బడ్జెట్ ఇస్తున్నారని తెలిపారు. వృద్ధి రేటుకు అర్థం ఉండదని, సామాన్య ప్రజలకు ఉపయోగం లేకుండా ఉండే వృద్ధి రేటు ఉందని.. ఉన్నవారు లేని వారికి మధ్య అంతరం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సమానత్వాన్ని బిజెపి మర్చిపోయిందని విమర్శించారు.

# తయారీ రంగానికి మద్దతుగా పన్నుల సరళీకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెడుతూ.. కస్టమ్స్, కేంద్ర ఎక్సైజ్ ప్రతిపాదనల ప్రధాన ఉద్దేశాలను కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు. సుంకాల నిర్మాణాన్ని మరింత సరళీకృతం చేయడానికి, దేశీయ తయారీ రంగానికి మద్దతు ఇవ్వడానికి, ఎగుమతుల పోటీతత్వాన్ని పెంపొందించడానికి, పన్నుల నిర్మాణంలో ఉన్న లోపాలను సరిదిద్దడానికి ఈ ప్రతిపాదనలు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

చాలా కాలంగా కొనసాగుతున్న కస్టమ్స్ సుంకం మినహాయింపులను తొలగించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్తూ.. దేశంలో తయారవుతున్న వస్తువులు లేదా దిగుమతులు చాలా స్వల్పంగా ఉన్న వస్తువులపై ఇస్తున్న కొన్ని మినహాయింపులను తొలగించాలని బడ్జెట్ ప్రతిపాదించింది. అదేవిధంగా ఏదైనా ఒక నిర్దిష్ట వస్తువుపై వర్తించే సుంకం రేటును తెలుసుకునే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు వివిధ కస్టమ్స్ నోటిఫికేషన్లలో ఉన్న ప్రభావవంతమైన రేట్లను నేరుగా టారిఫ్ షెడ్యూల్‌లోనే చేర్చాలని బడ్జెట్ ప్రతిపాదించింది. ఎగుమతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఎగుమతి చేసే సముద్ర ఆహార ఉత్పత్తుల తయారీలో ఉపయోగించే నిర్దిష్ట ముడి సరుకులపై సుంకం లేని దిగుమతుల పరిమితిని పెంచాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. గత ఏడాది ఎగుమతి టర్నోవర్ ఎఫ్ఓబి విలువలో ప్రస్తుతం ఉన్న 1 నుంచి 3 శాతానికి ఈ పరిమితిని పెంచాలని సిఫార్సు చేశారు. ప్రస్తుతం తోలు లేదా సింథటిక్ పాదరక్షల ఎగుమతులకు అందుబాటులో ఉన్న నిర్దిష్ట ముడి సరుకులపై సుంకం లేని దిగుమతులను ఇకపై షూ అప్పర్స్(షూ పైన ఉండే భాగం) ఎగుమతులకు కూడా వర్తింపజేయాలని బడ్జెట్ ప్రతిపాదించింది. తోలు లేదా వస్త్ర దుస్తులు, తోలు లేదా సింథటిక్ పాదరక్షలు, ఇతర తోలు ఉత్పత్తుల ఎగుమతిదారుల కోసం తుది ఉత్పత్తిని ఎగుమతి చేయడానికి ఇచ్చే కాలవరిమితిని ప్రస్తుతమున్న 6 నెలల నుంచి 1 సంవత్సరానికి పెంచాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు.

**ఇంధన మార్పు, భద్రతను ప్రోత్సహించేందుకు చర్యలు**

శక్తి మార్పు, ఇంధన భద్రతను పటిష్టం చేసే లక్ష్యంతో బడ్జెట్‌లో పలు కీలక ప్రతిపాదనలు చేశారు. 'లిథియం-అయాన్ బ్యాటరీల తయారీకి ఉపయోగించే ముడి సరకులకు ఉన్న ప్రాథమిక కస్టమ్స్ సుంకం మినహాయింపును.. ఇకపై బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థల కోసం వాడే లిథియం- అయాన్ బ్యాటరీల తయారీకి కూడా విస్తరించాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. సౌరశక్తి రంగానికి సంబంధించి సోలార్ గ్లాసు తయారీలో ఉపయోగించే సోడియం యాంటిమోనేట్ దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయించాలని కేంద్రమంత్రి ప్రతిపాదించారు.

అణుశక్తి రంగాన్ని మరింత ప్రోత్సాహిస్తూ.. అణు విద్యుత్ ప్రాజెక్టులకు అవసరమైన వస్తువుల దిగుమతిపై ప్రస్తుతం ఉన్న ప్రాథమిక కస్టమ్స్ సుంకం మినహాయింపును 2035 సంవత్సరం వరకు పొడిగించాలని శ్రీమతి నిర్మలా సీతారామన్ సిఫార్సు చేశారు. అంతేకాకుండా ఈ మినహాయింపును వాటి ఉత్పత్తి సామర్థ్యంతో సంబంధం లేకుండా అన్ని అణు ప్లాంట్లకు వర్తింపజేయాలని ఆమె ప్రతిపాదించారు. దేశంలో కీలక ఖనిజాల శుద్ధికి అవసరమైన ముడి వస్తువుల దిగుమతికి కూడా ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుంచి మినహాయింపు ఇవ్వాలని బడ్జెట్ ప్రతిపాదించింది. సిఎన్ జీలో బయోగ్యాస్ మిశ్రమాన్ని ప్రోత్సహించేందుకు బయోగ్యాస్ మిశ్రమ సిఎన్ జీపై పై చెల్లించాల్సిన కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లెక్కించేటప్పుడు అందులోని బయోగ్యాస్ విలువను పూర్తిగా మినహాయించాలని బడ్జెట్ ప్రతిపాదించింది.

విమానయాన రంగానికి సంబంధించి.. పౌర, శిక్షణ, ఇతర విమానాల తయారీకి అవసరమైన విడిభాగాలు, పరికరాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. రక్షణ రంగంలోని యూనిట్లు నిర్వహించే నిర్వహణ, మరమ్మత్తు, సమగ్ర పునరుద్ధరణ అవసరాల కోసం వాడే విమాన విడిభాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి సరుకులపై కూడా ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించాలని బడ్జెట్ ప్రతిపాదించింది.

వినియోగదారు ఎలక్ట్రానిక్స్ రంగంలో విలువను మరింత పెంచే లక్ష్యంతో.. మైక్రోవేవ్ ఓవెన్ల తయారీలో ఉపయోగించే కొన్ని నిర్దిష్ట విడిభాగాలపై ప్రాథమిక కస్టమ్స్ సంకాన్ని మినహాయించాలని బడ్జెట్ ప్రతిపాదించింది.

ప్రపంచ వాణిజ్య అంతరాయాల కారణంగా ప్రత్యేక ఆర్థిక మండళ్లలోని (సెజ్) తయారీ యూనిట్లు తమ పూర్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను బడ్జెట్ పరిగణనలోకి తీసుకుంది. దీని పరిష్కారం కోసం సెజ్‌లలో అర్హత పొందిన తయారీ యూనిట్లు ఒకేసారి వర్తించే



వెసులుబాటుతో తమ ఉత్పత్తులను దేశీయ మార్కెట్లకు రాయితీ పన్ను రేట్లపై విక్రయించేలా ఆర్థిక మంత్రి ఒక ప్రత్యేక ప్రతిపాదన చేశారు. ఇలా దేశీయ మార్కెట్లో నిర్వహించే విక్రయాల పరిమాణం, ఆయా యూనిట్లు చేసే ఎగుమతులు ఒక నిర్ణీత శాతానికి మాత్రమే పరిమితం అవుతాయి. స్థానిక మార్కెట్లోని ఇతర యూనిట్లకు సమానమైన పోటీ వాతావరణాన్ని కల్పిస్తూనే ఈ చర్యలను అమలులోకి తీసుకురావడానికి అవసరమైన నియంత్రణ మార్పులు చేపట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు.

## దేశవ్యాప్తంగా కంటెంట్ క్రియేషన్ ల్యాబ్‌లు

# 'ఆరెంజ్ ఎకానమీ'కి ప్రాధాన్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగం అభివృద్ధిచెందుతున్న తరుణంలో మీడియా, వినోదం, మేధోసంపత్తి వంటిక్రియేటింగ్ రంగాలను మరింతగా వృద్ధిలోనికి తీసుకువస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌పేర్కొన్నారు. ఈ మూడు రంగాలనే 'ఆరెంజ్' ఎకానమిగా వర్ణిస్తారు. వీఎఫ్ఎక్స్,గేమింగ్; కామిక్స్, డిజైన్,టూరిజం వినోదం వంటివి అన్నింటినీ ఆరెంజ్ ఎకానమీగా పరిగణిస్తారు. 2030 నాటికి 20 లక్షలమంది నిపుణులు అవసరమని కేంద్రం అంచనావేసింది.ఈ డిమాండ్‌కు అనుగుణంగానే ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌క్రియేటివ్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో దేశంలో మొత్తం 15 వేల పాఠశాలలు, 500 కళాశాలల్లో ఏవీజీసి కంటెంట్‌క్రియేటర్ ల్యాబ్‌లు ఏర్పాటుచేయాలని బడ్జెట్‌లోప్రతిపాదించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించి డిజిటల్, సృజనాత్మకరంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించడం, కొత్తతరం సృష్టికర్తలను పెంపొందించేలక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యాచరణను రపారంభించింది. తూర్పు భారతావనిలోనేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఏర్పాటుచేస్తామన్నారు. శిక్షణపొందిన డిజైనర్లకొరత ఎక్కువ ఉందని, అందుకే ఈ సంస్థను ఏర్పాటుచేస్తామని మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దీర్ఘకాలికసుస్థిర ఆర్థికవృద్ధికి సృజనాత్మక ఆధారిత రంగాలే చోదకశక్తులని ఆర్థికసర్వేలో ఇప్పటికే పొందుపరిచారు. ఉపాధికల్పన,పట్టణసేవలు పర్యాటక రంగాలకు ఈ క్రియేటివిటీ అత్యవసరమని ఆమె అన్నారు. అయితే కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నట్లు గుర్తించడంతోకేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లోనే తాజా ప్రతిపాదనలుచేసింది.




# విద్యుత్‌కు రూ.1,09,029 కోట్లు

### పునరుత్పాదక ఇంధనానికి పెద్దపీట
### రూ.32,917.70 కోట్లు కేటాయింపు
### సూర్యఘర్‌కు రూ.22 వేల కోట్లు
### బడ్జెట్‌లో ఇంధన పరివర్తనకు ప్రాధాన్యత



**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక అంచనా బడ్జెట్‌లో విద్యుత్‌కు ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన రంగానికి పెద్దపీట వేసింది. మొత్తంగా విద్యుత్ రంగానికి ఈ బడ్జెట్‌లో రూ.1.09.029 కోట్లు కేటాయింపులు చేసింది. ఇటీవల కాలంలో దేశంలోని సౌర విద్యుత్ రంగం వేగవంతమైన వృద్ధిని సాధించింది. ఇది స్థిరమైన అభివృద్ధి, ఇంధన భద్రత కోసం కేంద్ర ప్రభుత్వ ఎజెండాకు అనుగుణంగా ఉంది. ఇంధన పరివర్తనలో భాగంగా సౌర శక్తి మరియు ఇతర పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు నిధులు పెంచింది. దీనికి సంబంధించిన నిధులను రూ.32,914.7 కోట్లకు పెంచింది. ఈ కేటాయింపులు వికసిత్ భారత్ (డెవలప్డ్ ఇండియా) లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన ఇంధన భద్రత మరియు స్థిరమైన అభివృద్ధికి దోహదపడతాయి. ముఖ్యంగా రూఫ్‌టాప్ సోలార్ కోసం ప్రధానమంత్రి సూర్య ఘర్ (పిఎంఎస్‌జి) పథకానికి రూ.22 వేల కోట్లు కేటాయింపులు చేసింది. ఇది గృహాలకు విద్యుత్ సదుపాయాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే సౌర విద్యుత్ గ్రిడ్‌ల ఆధునికీకరణకు రూ.1,775 కోట్లు కేటాయించడం ద్వారా ఇంధన పరివర్తనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. ప్రస్తుత 2025-26 వార్షిక అంచనా బడ్జెట్‌లో ఈ విభాగానికి రూ.1,500 కోట్లు కేటాయించగా, ఈ కొత్త బడ్జెట్‌లో మరో రూ.225 కోట్లు అదనంగా కేటాయింపులు పెంచింది. పునరుత్పాదక సామర్థ్యం వేగంగా పెరుగుతున్న కొద్దీ, అధికవోల్టేజ్ నెట్‌వర్క్‌లను బలోపేతం చేయడం మరియు నిల్వ నేతృత్వంలోని గ్రిడ్ వశ్యత వ్యవస్థ విశ్వసనీయత మరియు సామర్థ్యాన్ని పెంచనున్నాయి. గ్రామీణ ఇంధన పరివర్తనలో భాగంగా పిఎం కుసుమ్ వంటి పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సౌరశక్తి వినియోగాన్ని పెంపొందించడం లక్ష్యంగా చర్యలు చేపట్టనుంది. అలాగే ప్రధానంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు, వారికి అదనపు ఆదాయం వచ్చేలా వ్యవసాయ పంపుసెట్లను సౌరశక్తితో అనుసంధానించడంపై పూర్తి స్థాయిలో కేంద్రీకృతం కానుంది. అలాగే సౌర పార్కులు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధుల సమకూర్పుపై ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. 2030 నాటికి భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని సాధించే దిశగా పయనిస్తున్నందున, మౌలిక సదుపాయాల సంసిద్ధత, గ్రిడ్ స్థిరత్వం మరియు నైపుణ్యం కలిగిన మానవశక్తి లభ్యతతో సహా ప్రధాన పెట్టుబడి నిబద్ధతల నుండి క్షేత్రస్థాయిలో అమలు వైపు దృష్టి క్రమంగా మారుతోంది. ఈ కేంద్ర బడ్జెట్ భారతదేశం యొక్క స్వచ్ఛమైన ఇంధన ఆశయాలు కాగితపు ప్రణాళికలకు మించి నమ్మకమైన, స్కేలబుల్ విద్యుత్ ఉత్పత్తిగా అనువదించబడిందని నిర్ధారించుకోవడానికి కీలకమైన క్షణంగా పరిగణించబడుతోంది. గ్రీన్ ఎనర్జీ కారిడార్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ప్రోత్సాహకాలు, గ్రిడ్ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఎఫ్‌డిఆర్ఇ, హైబ్రిడ్ ప్రాజెక్టులకు మద్దతుతో సహా ప్రసార మౌలిక సదుపాయాలకు నిరంతర విధాన మద్దతు అవసరాన్ని హైలైట్ చేస్తుంది. క్రమబద్ధీకరించబడిన ఆమోదాలు మరియు వేగవంతమైన అమలు సమయ పాలనలతో పాటు దీర్ఘకాలిక నిల్వ మార్కెట్ విధానాలపై ఎక్కువ స్పష్టత ప్రాజెక్ట్ బ్యాంకింగ్ మరియు డెలివరీ ఖచ్చితత్వాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని కేంద్రం పేర్కొంది.

# సాగు, అనుబంధ రంగాలకు రూ. 1,62,671 కోట్లు

### ఏఐ టూల్‌తో అగ్రిస్టాక్ పోర్టల్ ఏర్పాటు
### భారత్ విస్తార్ పేరిట సాంకేతికతకు ప్రాధాన్యత
### కిసాన్ క్రెడిట్‌కార్డు రూ. 5 లక్షలకు పెంపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రైతులకు అధిక ఆదాయా లు, యువత సాధికారత, సమగ్ర మత్స్యకార అభివృద్ధికి ప్రాధాన్యతా లక్ష్యంగా చేసుకుని కేంద్ర 2026-27 బడ్జెట్‌లో వ్యవసాయ కార్యక్రమాలను ప్రకటించింది. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు మొత్తంగా రూ.1,62,671 కోట్ల మేర కేటాయింపులు జరిపింది. ముఖ్యంగా సాంకేతికతతో నడిచే వ్యవసాయానికి పెద్ద ప్రోత్సాహకంగా 2026-27 కేంద్ర బడ్జెట్‌లో భారత్ విస్తార్‌ను ప్రారంభించనుంది. దేశంలో వ్యవసాయంపై ఆధారపడిన 46.1 శాతం మంది రైతులు, శ్రామిక శక్తిని లక్ష్యంగా చేసుకుని చిన్న విస్తీర్ణం కలిగిన వారికి మద్దతు ఇవ్వడానిక, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఖచ్చితమైన వ్యవసాయంలో ముందడుగు వేసేందుకు దోహదపడుతుందని వెల్లడించింది. అగ్రిస్టాక్ పోర్టల్‌లు, భారత వ్యవసాయ పరిశోధన మండలి యొక్క వ్యవసాయ పద్ధతులను అధునాతన ఎ1 (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వ్యవస్థలతో అగ్రిస్టాక్ పోర్టల్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వనరులను ఎలా యాక్సెస్ చేయాలో మరియు నిర్ణయాలు తీసుకునే విధానాన్ని మార్చడానికి ఒక బహుళ సాధనంగా బడ్జెట్‌లో పేర్కొంది.

తద్వారా రైతులకు విత్తనాల నుండి మార్కెట్ ధరల వరకూ అన్ని వివరాలు డిజిటల్‌గా అందుబాటులోకి వస్తాయి. భారత్ విస్తార్ టూల్‌తో కేంద్ర ప్రభుత్వ అగ్రి స్టాక్ వెబ్‌సైట్లను, భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) వ్యవసాయ మార్గదర్శకాలను, అధునాతన ఏఐ సిస్టమ్‌లను అనుసంధానిస్తారు. దేశ రైతుల వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఖిభారత్ విస్తార్‌లోని ఏఐ సమాచారం దోహదపడుతుత్లు. పంటసాగు చేపట్టే క్రమంలో ముప్పును తగ్గించే విలువైన సలహాలను అందించడం ద్వారా దేశంలోని కోట్లాది మంది రైతులను ఏఐతో ఏకీకృతం చేయాలనే భారత సర్కారు విజన్ కూడా సాకారం అవుతుందని వెల్లడించింది. రైతులు తమతమ ప్రాంతీయ భాషల్లోనే ఈ టూల్ ద్వారా వ్యవసాయ సూచనలను పొందే వీలుంటుంది. ఈ వేదిక ప్రధానంగా వ్యవసాయ ఉత్పాతదకతను పెంచడం, నష్టాలను తగ్గించేందుకు అవసరమైన మద్దతును అందిస్తుంది. ఇక గ్రామీణ ఉద్యోగాలను ప్రోత్సహించేందుకు పశు పోషణకు బలమైన మద్దతును బడ్జెట్‌లో కల్పించింది. క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ కార్యక్రమం, పశు సంస్థల విస్తరణ, ఆధునీకరణ, పాడి, పశువులు, కోళ్ల కేంద్రీకృత ఇంటిగ్రేటెడ్ సృష్టితో పాటు, పశువుల రైతు ఉత్పత్తి సంస్థలకు ప్రోత్సాహం కల్పించనుంది. కొబ్బరి, జీడిపప్పు, గంధం, కోకో, అగర్ చెట్లు, బాదం, వాల్‌నట్లు, పైన్ గింజలు వంటి తీరప్రాంత, అనుకూలమైన ప్రదేశాల్లో ప్రోత్సహించనుంది. ప్రపంచంలోనే అతి పెద్ద కొబ్బరి ఉత్పత్తిదారు అయిన భారత్ 10 మిలియన్ల మంది రైతులతో సహా 30 మిలియన్ల మందికి జీవనోపాధిని కొనసాగిస్తోంది. కీలక రాష్ట్రాల్లో ఉత్పాదకత లేని చెట్ల స్థానంలో అధిక దిగుబడి ఇచ్చే మొక్కలతో భర్తీ చేయడం వంటి వాటి ద్వారా ఉత్పత్తిని పెంచడానికి ప్రోత్సాహక పథకం అమలు చేయనుంది. మత్స్య రంగంలో 500 జలాశయాలు, ఇతర నీటి వనరుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ప్రారంభించనుంది.

తీర ప్రాంతాలలో మత్స్య సంపద గొలుసును బలోపేతం చేయడం, స్టార్టప్‌లు, మహిళా నేతృత్వంలోని సమూహాలు, చేపల రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా మార్కెట్ సంబంధాలను పెంపొందిస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో పశుసంవర్ధకానికి, సీతారామన్ క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ కార్యక్రమం, పశువుల పాడి మౌలిక సదుపాయలను మెరుగుదల ద్వారా వివరణాత్మక మద్దతును అందించనుంది. పశువైద్య నిపుణుల లభ్యతను పెంచడానికి, ప్రైవేట్ రంగంలో పశువైద్య మరియు పారా వెట్ కళాశాలలు, పశువైద్య ఆసుపత్రులు, రోగనిర్ధారణ ప్రయోగశాలలు మరియు సంతానోత్పత్తి సౌకర్యాల స్థాపనకు మద్దతు ఇచ్చే పథకానికి మద్దతుగా రుణలింక్డ్ మూలధన సబ్సిడీని ప్రతిపాదించింది. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉపాధిని, వ్యవసాయ ఉత్పాతదకతను పెంచడానికి, వ్యవసాయ గృహాల కొనుగోలు శక్తిని బలోపేతం చేసేందుకు, వ్యవసాయ వర్గాలకు సార్వత్రిక సేవలను అందించేందుకు సంస్కరణలను అమలు చేయడం, ప్రతీ వ్యవసాయ కార్యక్రమాల నుండి రైతులు, గ్రామీణ ప్రజలు నేరుగా ప్రయోజనం పొందేలా చర్యలు చేపట్టనుంది.

రాబోయే రెండేళ్లలో కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేలా ప్రోత్సాహకాలను అమలు చేయనుంది. పప్పుధానాలు, నూనెగింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయనుంది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా తీసుకునే రుణాల పరిమితి 3 నుండి రూ.5 లక్షలకు పెంచింది. కూరగాలు, పండ్లు, చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించేందుకు సమగ్ర కార్యక్రమం చేపట్టనుంది. తదుపరి 6 ఏళ్ల పాటు మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్ ప్రారంభించి ముఖ్యంగా కందులు, మినుములు, మసూర్ పప్పులపై దృష్టిసారించనుంది.



## ఖేలో ఇండియాకు ప్రాధాన్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ఢిల్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 బడ్జెట్‌లో క్రీడారంగానికి పెద్దపీట వేశారు. క్రీడా బడ్జెట్ కేటాయింపులను పెంచడం, దేశీయంగా క్రీడా పరికరాల తయారీని ప్రోత్సహించడం, ఖేలో ఇండియా మిషన్‌ను మరో పదేళ్లపాటు పొడిగించడం వంటి కీలక నిర్ణయాలు ప్రకటించారు. క్రీడా రంగానికి 4480 కోట్ల రూపాయలు కేటాయించడం గమనార్హం. 2030 కామన్వెల్త్ గేమ్స్, 2036 ఒలింపిక్స్ నిర్వహణకు భారత్ బిడ్ దాఖలు చేసిన క్రమంలో ఈ నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, 'నాణ్యమైన, తక్కువ ధరకే క్రీడా పరికరాలను అందించే గ్లోబల్ హబ్‌గా ఎదిగే సత్తా భారత్‌కు ఉంది'అని అన్నారు.

# ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుస్థిర ప్రగతి
### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే విధంగా, దేశంలో మౌలికవసతులకు పెద్దపీట వేస్తూ రక్షణ రంగాన్ని మరింత శక్తివంతం చేసుకుంటూ, రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమం వంటి అనే అంశాలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి వారం జరిగే కేబినెట్ సమావేశాల్లో ఏదైనా ఒక సంస్కరణ తీసుకొస్తుందని, బడ్జెట్‌లోనూ, విదేశీ పెట్టుబడులు, ఐటి, క్రిటికల్ మినరల్ సెక్టార్‌లో, టాక్స్ విషయంలోనూ చాలా సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. 2, 3 లక్షలనున్న వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపును రూ.12.50 లక్షలకు పెంచారని, సామాన్యులు వాడే వస్తువులపై టాక్స్ తగ్గించారన్నారు.

ఇది రిఫామ్స్ ఎక్స్ ప్రెస్ బడ్జెట్ అని, తాత్కాలికంగా లబ్ధి చేకూర్చడం కంటే దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన బడ్జెట్ ఇది అన్నారు. అనేక రాష్ట్రాలు, ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని, దేశం అన్ని రాష్ట్రాలను కలుపుకుంటూ వికసిత భారతనిర్మాణం దిశగా దూసుకెళ్తుందని, ఈ బడ్జెట్ దేశాభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్, సుస్థిరమైన ఆర్థిక ప్రగతి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భవిష్యత్తు తరాల్లో నమ్మకాన్ని కలిగించే బడ్జెట్ అన్నారు. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా వేస్తున్న తొలి అడుగు ఈ బడ్జెట్. తెలంగాణ రాష్ట్రానికి ఈ బడ్జెట్ అనేక రకాలుగా మేలుచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ పన్నుల వాటాగా, గతేడాదితో పోలిస్తే 13.5శాతం వృద్ధిరేటుతో పన్నుల వాటా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో, పన్నుల వాటాగా రూ.29,280 కోట్లు రాగా, అది 2026-27 సంవత్సరానికి 13.5శాతం పెరుగుదలతో రూ.33,180 కోట్లు కేటాయించారని అన్నారు. దేశంలో 7 హైస్పీడ్ రైల్ కారిడార్స్ ప్రకటిస్తే.. అందులో మూడు (హైదరాబాద్-పూణే, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై) హైదరాబాద్ నగరం నుంచే ప్రారంభం అవుతున్నాయని, ఇది మనమంతా గర్వించాల్సిన విషయం అన్నారు. రింగ్ రోడ్డు, ఐటి, బయోఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరానికి మూడు హై స్పీడ్లు రావడం మరింత లాభం చేయనుందని, ఈ బడ్జెట్‌లో ప్రకటించిన బయోఫార్మా శక్తి (స్ట్రాటజీ ఫర్ హెల్త్ కేర్ అడ్వాన్స్‌మెంట్ త్రూ నాలెడ్జ్, టెక్నాలజీ అండ్ ఇన్నొవేషన్) కార్యక్రమం ద్వారా ఫార్మా కేపిటల్‌గా, వ్యాక్సిన్ క్యాపిటల్‌గా ఉన్న మన హైదరాబాద్ నగరానికి చాలా మేలు జరగనుందన్నారు. గ్లోబల్ బయోఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా భారతదేశం ఎదగడంలో హైదరాబాద్ కీలకపాత్ర పోషించేందుకు వీలుకలుగుతుందన్నారు. ఎరువుల సబ్సిడీకి నిధులు గతంతో పోలిస్తే సుమారు రూ.7 వేల కోట్లు అదనంగా కేటాయించిందన్నారు. మొత్తం రూ.1.26 వేల కోట్లు ఎరువుల సబ్సిడీ కోసం కేటాయించిందని,. ఇందులో సింహ భాగం తెలంగాణకే కేటాయించినట్లు తెలిపారు. యువతులకు.. ల్యాబ్, క్లాసెస్ కారణంగా.. ఇళ్లకు దూరంగా ఉండి చదివే వారికి ఇబ్బంది అవుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి జిల్లాకు ఒక గర్ల్స్ హాస్టల్ నిర్మించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఖర్చు పెట్టుకునే నిధులపైన పన్నును 5 లక్షల నుంచి 2లక్షలకు తగ్గించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉపాధి కల్పనను ప్రోత్సహించే బడ్జెట్. వ్యవసాయంతో కమర్షియల్ క్రాప్స్‌ను ప్రోత్సహించడం, మహిళలను ప్రోత్సహించడం ఇవన్నీ ఉపాధి అవకాశాలను పెంచడమే అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి కొమ్ముకాస్తున్నాయి. రెండు పార్టీలపై ప్రజల్లో విశ్వాసం పోయింది. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారని, కెసిఆర్ కుటుంబం డబ్బుల వాటాకోసం కొట్టుకుంటుంటే రేవంత్ సర్కారులో మంత్రులు డబ్బుల వాటాకోసం కొట్లాడుకుంటున్నారని అన్నారు. క్రిటికల్ మినరల్స్ విషయంలోనూ.. ఎనర్జీ, మినరల్ సెక్యూరిటీ కోసం చాలా నిర్ణయాలు తీసుకున్నారు... ఒడిశా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుకుంటూ.. రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్ ఏర్పాటుచేస్తున్నామని,. రేర్ ఎర్త్, క్రిటికల్ మినరల్స్ ఎక్స్ ప్లొరేషన్, ప్రాసెసింగ్ కోసం ఈ కారిడార్ ఎంతో ఉపయుక్తం కానుందని, క్రిటికల్ మినరల్స్‌పై మనం 98శాతం దిగుమతులపై ఆధారపడుతున్నాం. దీన్ని తగ్గించుకుని ఆత్మనిర్భరత సాధించేందుకు ఈ నిర్ణయం ఎంతో ఉపయుక్తం కానుందని కేంద్రమంత్రి వెల్లడించారు.

# వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** వికసిత్ భారత్ లక్ష ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్‌లలో బడ్జెట్ ప్రత్యక్ష ప్రసారాన్ని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వీక్షి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వికసిత్ భారత్ నిర్మాణ సంకల్పం ఇక ఆశయంగా మాత్రమే కాకుండా, వాస్తవంగా మారే దిశగా దేశాన్ని దృఢంగా ముందుకు నడిపిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ బడ్జెట్ గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్‌కు హైస్పీడ్ రైల్ కారిడార్ల ప్రకటనతో రాష్ట్రం జాతీయ వృద్ధి యంత్రంగా మరింత బలపడనుందని అన్నారు. ఇది మార్పును తీసుకొచ్చే బడ్జెట్ అని పేర్కొంటూ, ఆర్థిక బలమునుంచి జాతీయ సామర్థ్యానికి, అంత్యోదయం నుంచి అభ్యుదయానికి దేశాన్ని నడిపించే స్వర్ణయాత్రకు ఈ బడ్జెట్ పునాది వేస్తుందన్నారు. పచ్చని పొలాలు, బలమైన ధాన్యాగారాలు, ప్రతి కుటుంబంలో చిరునవ్వులు ఇవన్నీ ఈ బడ్జెట్ లక్ష్యాలని వివరించారు.



ఆత్మనిర్భర్ భారత్ దృష్టితో రూపొందిన ఈ బడ్జెట్ దేశీయ తయారీ రంగానికి ఊతమివ్వడంతో పాటు, ఇంధన భద్రతను బలోపేతం చేస్తోందని, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే దిశగా కీలక సంస్కరణలను తీసుకొస్తుందని అన్నారు. ఉపాధి సృష్టి, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, కొనుగోలు శక్తి వృద్ధి, నాణ్యమైన విద్యా-వైద్య సేవల విస్తరణకు ఈ బడ్జెట్ బలమైన పునాదిని వేస్తోందన్నారు.ఈ నిరంతర విధానాల ఫలితంగా భారతదేశం సుమారు 7 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతోందని, పేదరికం తగ్గింపులో చారిత్రాత్మక పురోగతి సాధించిందని తెలిపారు.

# పర్యాటకానికి మెరుగులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** పర్యాటకరంగం అభివృద్ధికోసం కేంద్ర బడ్జెట్‌లో ఈసారి నిధులు కేటాయింపులు పెంచారు. ఆతిథ్యరంగంపై మరింతగా అవగాహణ పెంచేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ సంస్థను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న హోటల్ మేనేజ్‌మెంట్ కేటగరింగ్ టెక్నాలజీ జాతీయ మండలిని మరింతగా అప్‌గ్రేడ్‌చేస్తామని ప్రకటించారు. బోధన, పరిశ్రమరంగం, ప్రభుత్వానికిమధ్య ఈ సంస్థలు వారధిగా నిలుస్తాయని కేంద్ర మంత్రి సీతారామన్ అన్నారు. పర్యాటకరంగం వృద్ధికోసం బడ్జెట్‌లో 2480 కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి 6832 కోట్లు కేటాయించడం సింహభాగం పర్యాటకానికి కేటాయింపులు జరపడం కీలకంగా మారింది. పర్యాటక రాష్ట్రాలుగా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ము కాశ్మీర్‌లతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని అరుకలోయ, తూర్పు ఘాట్లు, పశ్చిమ ప్రాంత ఘాట్‌లు పోథిగై మలై వంటి వాటిని మరింతగా వృద్ధిచేయాలని నిర్ణయించారు. ఒడిశా, కర్ణాటక, కేరళల్లో తాబేళ్ల పెంపం సైట్లను కూడా తీర్చిదిద్దేందుకు నిర్ణయించారు. 15 పురావస్తు కేంద్రాలను మరింతగా అభివృద్ధిచేస్తామని ప్రకటించారు. గుహలు, సొరంగాలను ప్రత్యేక వాక్‌వేలసాయంతో మరింతగా వినియోగంలోకి తెస్తామన్నారు. అంతర్జాతీయ ప్రయాణాలను మరింతగా అందుబాటులోకి తెస్తున్నట్లు నిర్మలా సీతారామన్ చెప్పారు. అంతర్జాతీయ టూర్‌ప్రోగ్రామ్‌లలో టిసిఎస్‌నుప్రస్తుతం ఐదుశాతం, 20శాతం రేట్లను ఒకే శ్లాబ్‌గా రెండుశాతానికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. పూర్వోదయ రాష్ట్రాలయిన బీహార్; జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లలో పర్యాటకరంగం అభివృద్ధికోసం నాలుగువేల ఈబస్‌లను కూడా కేటాయస్తామని తెలిపారు. అలాగే వైద్యటూరిజం అభివృద్ధికోసం ఐదు ప్రాంతీయ మెడకిల్ హబ్‌లను ఏర్పాటుచేస్తోంది. ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంలో ఇవి ఏర్పాటవుతాయి. సమీకృత ఆరోగ్య కాంప్లెక్స్‌లను ఏర్పాటుచేసి సేవలందిస్తాయి. సమిష్టిగా వైద్యసేవలు, విద్యాబోధన, రీసెర్చి వనరులు కూడా ఈ కేంద్రాల్లో ఉంటాయి. ఈసారి ఈశాన్యరాష్ట్రాలను కూడా పర్యాటక రంగం అభివృద్ధికి కీలకం చేసింది. ఏడు ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలను వృద్ధిలోనికి తీసుకు రానున్నట్లు కేంద్ర మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో ప్రస్తావించారు.

15 పురావస్తు కేంద్రాల అభివృద్ధికి చర్యలు

## మహిళల ఛాంపియన్‌షిప్‌లో
# భారత్ విజయం



**న్యూఢిల్లీ:** ఆతిథ్య నేపాల్‌పై 1-0 తేడాతో విజయంతో భారత్ తమ శాప్ అండర్ 19 మహిళల ఛాంపియన్‌షిప్ 2026 ప్రచారాన్ని ప్రారంభించింది. రెండవ అర్ధభాగంలో ఆట పునఃప్రారంభమైన వెంటనే పెర్ల్ ఫెర్నాండెజ్ (49వ నిముషం) ఆటలో ఏకైక గోల్ చేసింది. భారత్ ప్రారంభంలోనే ఆధిక్యాన్ని పొందాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించినా బంతిని తన నియంత్రణలోకి తీసుకురావడంలో విఫలమైంది. 10వ నిమిషంలో నేపాల్‌కు సొంతంగా ఒక అవకాశం లభించినా భారత గోల్ కీపర్ మున్నీ అడ్డుకుంది. మొదటి అర్ధభాగంలో ఎక్కువ భాగం రెండు జట్లు మిడ్‌ఫీల్డ్ లో పోరాటం చేసినా గోల్ చేసే అవకాశం లభించలేదు. రెండవ అర్ధభాగం ఇరు జట్లు హోరాహోరీగా పోరాడినా, భారత్ దాడిలో ముందుకు దూసుకెళ్లి కేవలం నాలుగు నిమిషాల్లోనే ఆధిక్యాన్ని సంపాదించింది. సబ్‌స్టిట్యూట్ ప్రీతికా నేపాల్‌కు చెందిన మాయా మాస్కేను దాటేసి, బాక్స్‌లోకి దూసుకెళ్లి, కట్‌బ్యాక్ ఇచ్చింది. నేపాల్ గోల్ కీపర్ భారత బ్యాక్‌లైన్‌ను దాటడానికి చేసిన ప్రయత్నాలను యంగ్ టైగ్రెస్‌లు పదే పదే అడ్డుకుంది. ఆతిథ్య జట్టుకు గోల్డెన్ ఛాన్స్ వచ్చినా కెప్టెన్ సుశీల కెసి భారత పెనాల్టీ ప్రాంతంలోకి రాకుండా అడ్డుకుంది. చివరి దశలో భారత్ తిరిగి వేగం పుంజుకుంది, నేపాల్ సమం చేయడానికి అవకాశాలను సృష్టించకుండా నిరోధించింది. 89వ నిమిషంలో ఎలిజబెద్ చేసిన సుదీర్ఘ క్లియరెన్స్ తర్వాత ప్రీతికా ఛేజ్ చేసి విజయం వైపు దూసుకెళ్లింది.

## థాయిలాండ్ మాస్టర్స్‌లో
# ఛాంపియన్‌గా దేవిక



**న్యూఢిల్లీ:** థాయిలాండ్ మాస్టర్స్ 2026, మహిళల సింగిల్స్‌లో దేవిక సిహాగ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం బ్యాంకాక్‌లోని నిమిబుటర్ స్టేడియంలో జరిగిన 2026 థాయిలాండ్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్‌లో దేవిక సిహాగ్ తన జోరును కొనసాగించింది, మహిళల టైటిల్‌ను కైవసం చేసుకునే వరకు తీసుకెళ్లింది. మలేషియాకు చెందిన గో జిన్ వీ 8-21, 3-6 స్కోరు చేసిన తదుపరి గాయం కారణంగా రెండవ గేమ్‌కు దూరం కావడంతో ఫైనల్‌లో చాలా సులభమైన విజయాన్ని సాధించింది. ఇది దేవికకు తొలి వరల్డ్ టూర్ టైటిల్ మరియు 2024లో సింధు సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ టైటిల్ తర్వాత మహిళల సింగిల్స్ విభాగంలో భారత్‌కు తొలి సూపర్ 300+ టైటిల్‌గా నిలిచింది. సైనా నెహ్వాల్, పివి సింధు తర్వాత బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300+ ఈవెంట్లలో మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న మూడవ భారతీయురాలు కూడా దేవిక చరిత్ర సృష్టించింది. ఈ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్‌లో మాజీ టాప్10 క్రీడాకారిణి, హోమ్ ఫేవరెట్ సుపానిడా కటేథాంగ్‌పై భారీ విజయం సాధించిన తర్వాత భారత్ యువ క్రీడాకారిణి దేవిక టోర్నమెంట్ అంతటా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది, వరుస ఐదు మ్యాచ్‌ల్లో గెలిచింది. వాటిలో మూడు సీడెడ్ ఆటగాళ్లపై విజయాలు ఉన్నాయి. ఫైనల్లో ఆమె దూకుడుగా ఆడటం ద్వారా తన ప్రత్యర్థిని మొదటి, రెండో గేమ్‌లో రెండంకెలకు కూడా చేరుకోనివ్వకుండా 21-8 తేడాతో గెలిచింది.

# ప్రో రెజ్లింగ్ లీగ్‌లో.. ఫైనల్‌కు ఢిల్లీ వారియర్స్



**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్ 2026లో ఉత్కంఠభరితమైన సెమీ ఫైనల్ 2లో మహారాష్ట్ర కేసరిని ఓడించి ఢిల్లీ దంగల్ వారియర్స్ ఫైనల్‌కు చేరుకుంది. ఒక బౌట్ నుండి మరొక బౌట్ కు నాటకీయంగా మారిన ఈ పోటీలో ఢిల్లీ జట్టు 5-4 తేడాతో విజయం సాధించింది. 62 కిలోల మహిళల పోటీలో ఢిల్లీ అంజ్లి ద్వారా మొదటి స్థానంలో నిలిచింది. ఆమె దుడోవా బిల్యానా జివ్కోవాపై అద్భుతమైన ప్రదర్శన చేసింది. పవర్ మినిట్‌లో టేక్‌డౌన్‌లు, పుష్‌అవుట్‌లు మరియు నిర్ణయాత్మక నాలుగు పాయింట్ల మూవ్‌ను మిళితం చేసి, అంజ్లీ 12-4 తేడాతో ఢిల్లీకి తొలి ఆధిక్యాన్ని అందించింది. మహిళల టైలో (57 కిలోలు) మనీషా భన్వాలా కార్లా గొడినెజ్‌పై ఆధిపత్యం చెలాయించడంతో మహారాష్ట్ర 15-0 టెక్నికల్ సుపీరియారిటీ విజయాన్ని సాధించి టైను సమం చేసింది. హెవీవెయిట్ పోరులో కెప్టెన్ రాబర్ట్ బరాన్ రెండవ పీరియడ్‌లో ప్రత్యర్థిపై పూర్తి నియంత్రణ సాధించింది రోనక్‌ను 11-1తో ఓడించి మహారాష్ట్రను ఆధిక్యంలో ఉంచాడు. మహిళల పోటీలో (53) నిషు భన్వాలా సారికపై ఆధిక్యం పెంచింది. రెండవ పీరియడ్‌లో మహారాష్ట్ర 7-6 తేడాతో విజయం సాధించి 3-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఓటమి ఒత్తిడిని ఎదుర్కొంటూ, పురుషుల విభాగంలో (57) శుభం కౌశిక్ పవర్ మినిట్‌లో ఢిల్లీకి అద్భుతమైన నాలుగు పాయింట్లతో లోటును తగ్గించాడు. ఆ తర్వాత నాలుగు పాయింట్ల టేక్‌డౌన్‌తో 11-10 విజయాన్ని సాధించి ఢిల్లీని పోటీలో నిలిపాడు. యూరోపియన్ ఛాంపియన్ అనస్తాసియా అల్పీవా హర్షిత మోర్‌తో తన అనుభవాన్ని ప్రదర్శించడంతో (76) మహిళల 7-5 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌ను తీసుకువచ్చింది. ప్రారంభ పోటీ తర్వాత ఢిల్లీ తొలిసారిగా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## ఆస్ట్రేలియా ఓపెన్ ఛాంపియన్‌గా అల్కరాజ్



**న్యూఢిల్లీ:** టెన్నిస్ యువ సంచలనం కర్లోస్ అల్కరాజ్ చరిత్ర సృష్టించాడు. హోరాహోరీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో సెర్బియా దిగ్గజం నొవాక్ జకోవిచ్‌ను ఓడించి మరో గ్రాండ్ స్లామ్ టైటిల్ సాధించి ఛాంపియన్‌గా నిలిచాడు. మెల్‌బోర్న్ పార్క్‌లో ఆదివారం దాదాపు మూడు గంటలపాటు సాగిన ఈ ఫైనల్‌లో మ్యాచ్‌లో జకోవిచ్ పై అల్కరాజ్ 2-6, 6-2, 6-3, 7-5 తేడాతో నెగ్గాడు. మెల్‌బోర్న్ పార్క్‌లో 11వ టైటిల్‌ను గెలుచుకోవాలనే లక్ష్యంతో జోకోవిచ్ ఈ ఫైనల్‌ను ఘనంగానే ప్రారంభించాడు. మొదట్లో జకోవిచ్ ప్రత్యర్థి అల్కరాస్‌పై పైచేయి సాధించాడు. తొలి సెట్‌ను 6-2తో గెలుచుకున్నాడు. కానీ రెండో నుంచి సీన్ రివర్స్ అయ్యింది. అల్కరాజ్ ఊహించని రీతిలో కమ్‌బ్యాక్ ఇచ్చాడు. దీంతో 6-2తో ఈ సెట్‌ను దక్కించుకున్నాడు. ఆ తర్వాత మూడో సెట్ ప్రారంభానికి ముందు జకోవిచ్ మెడికల్ బ్రేక్ తీసుకున్నాడు. బ్రేక్ తర్వాత కూడా సెర్బియన్ స్టార్ ఫిట్‌నెస్ లోపం స్పష్టంగా కనిపించింది. కోర్టులో చురుగ్గా కదులుతూ అల్కరాజ్ ఆధిపత్యం ప్రదర్శిస్తుండగా, కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు జకోవిచ్ తీవ్రంగా కష్టపడాల్సి వచ్చింది. అయినప్పటికీ మూడో (6-3) సెట్‌నూ అల్కరాజ్ నెగ్గాడు. ఇక నాలుగో సెట్ లో ఒక దశలో 5-5తో ఉత్కంఠ నెలకొన్నా చివరికి అల్కరాజ్ 7-5తో నెగ్గాడు.

# వరల్డ్ కప్‌కు కౌంట్‌డౌన్

### ఐదు రోజుల్లో టి20 ప్రారంభం.. 15న భారత్, పాక్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ 2026 కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మరో ఏడు రోజుల్లో భారత్, శ్రీలంకలలో ఈ క్రికెట్ పండుగ మొదలుకానుంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు తలపడుతున్నాయి. ఈ జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. యుఎస్ఎ నమీబియా, నెదర్లాండ్స్ మరియు పాకిస్తాన్‌లతో కూడిన గ్రూప్ ఎ లో భారత్ ఉంది. ఇక ప్రస్తుత ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న టీమ్ ఇండియా మళ్లీ టైటిల్ గెలవాలని పట్టుదలతో ఉంది. ఈ నెల 7వ తేదీన అమెరికాతో జరిగే మ్యాచ్‌తో భారత్ తన ప్రపంచకప్ ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. అనంతరం 12న ఢిల్లీలో నమీబియాతో తలపడుతుంది. ఇక క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూసే భారత్-పాకిస్థాన్ హైవోల్టేజ్ పోరు 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరగనుంది. గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌ను 18న అహ్మదాబాద్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ ఆడుతుంది. ఇక భారత జట్టులో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉన్నారు. బౌలింగ్‌లో బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ భరోసా ఇస్తున్నారు. కానీ, ఒక స్టార్ ఆటగాడికి మాత్రం టీ20 వరల్డ్ కప్ ఆడే అదృష్టం ఇంకా కలగలేదు. అతనే స్టార్ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్. టీ20 క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ చాహల్ కావడం విశేషం. చాహల్ ఇప్పటివరకు 329 టీ20 మ్యాచ్‌లు ఆడి 23.60 సగటుతో ఏకంగా 384 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లోనూ 80 మ్యాచ్‌ల్లో 96 వికెట్లు తీశాడు. ఇంతటి అద్భుత రికార్డు



ఉన్నా, 35 ఏళ్ల చాహల్‌కు ఇప్పటివరకు ఒక్క వరల్డ్ కప్ మ్యాచ్ ఆడే అవకాశం రాకపోవడం గమనార్హం. చాహల్ మాత్రమేకాదు, టీమ్‌ఇండియా స్టార్‌బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా ఈ విషయంలో దురదృష్టవం తుడిగా నిలిచాడు. రెండు ఫార్మాట్లలో భారత్‌కు కెప్టెన్‌గా ఉన్నగిల్, ఇప్పటివరకు ఒక్క టీ20 ప్రపంచకప్ కూడా ఆడలేదు. ఈసారి కూడా సెలక్టర్లు గిల్ కంటే సంజూ శాంసన్‌కే మొగ్గుచూపారు. ఇక చాహల్ విషయానికి వస్తే, అతను 2023 ఆగస్టులో వెస్టిండీస్‌తో తన చివరి అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత జట్టులో చోటు కోల్పోయిన అతను, ప్రస్తుతం భారత్‌న్యూజిలాండ్ సిరీస్‌లో హిందీ కామెంటేటర్‌గా కొత్త అవతారంలో కనిపిస్తున్నాడు. మైదానంలో ఉండాల్సిన ఆటగాడు మైక్ పట్టుకుని విశ్లేషణలు ఇస్తున్నాడు. సూర్యకుమార్ యాదవ్ లేదా అభిషేక్ శర్మ వంటి బ్యాటర్లను కాదని, బౌలర్‌ను ఎంచుకోవడం చర్చనీయాంశమైంది.




## న్యూ మెక్సికో ఓపెన్‌లో కృష్ణకు షాట్‌పుట్ టైటిల్

**న్యూఢిల్లీ:** న్యూ మెక్సికో ఓపెన్-2026లో షాట్‌పుట్‌లో భారత్ షట్లర్ కృష్ణ జయశంకర్ ఇండోర్ మహిళల షాట్ పుట్ జాతీయ రికార్డును తిరిగి రాసింది. ఆమె 16.63 మీటర్ల కొత్త వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనతో మహిళల షాట్‌పుట్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. న్యూ మెక్సికోలోని అల్బుకెర్కీలో ఆదివారం జరిగిన ఇండోర్ మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో కృష్ణ తన జాతీయ రికార్డును మెరుగుపరుచుకుంది. కృష్ణ తన రెండవ ప్రయత్నంలో 16.63 మీటర్ల బెస్ట్ విసిరి తన మునుపటి భారతీయ రికార్డును (16.03 మీ) అర మీటర్ కంటే ఎక్కువ మెరుగుపరుచుకుని ఈ సంవత్సరంలో తన రెండవ టైటిల్‌ను గెలుచుకుంది. ఆమె 15 మీటర్ల కంటే ఎక్కువ దూరం ఒకే ఒక్క త్రో మాత్రమే చేయగలిగినప్పటికీ, రజత పతక విజేత హన్నా రిచర్డ్‌సన్ 15.94 మీటర్లను అధిగమించగలిగింది. 23 ఏళ్ల కృష్ణ యుఎస్ఎ యొక్క ఎన్‌సిఎఎ లోని నెవాడా విశ్వవిద్యాలయం తరపున పోటీ పడుతోంది. షాట్ పుట్ మరియు డిస్కస్ త్రో రెండింటిలోనూ ప్రాతినిధ్యం వహిస్తోంది.



## ఈక్విటీ మార్కెట్లకు బడ్జెట్ షాక్
# రూ.10 లక్షలకోట్ల టర్నోవర్ లాస్ నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి,ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్ 2026 ప్రకటన స్టాక్ మార్కెట్లకు భారీ షాక్ ఇచ్చింది. ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్‌లావాదేవీలపన్ను పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడ్డారు. ఫలితంగా, గత ఆరేళ్లలో బడ్జెట్ రోజున సూచీలు ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. బడ్జెట్ రోజు ట్రేడింగ్‌లో సుమారు 10 లక్షలకోట్లు టర్నోవర్ ఆవిరి అయిపోయిందని ట్రేడర్లు అంచనావేసారు. ఆదివారం జరిగిన ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు దాదాపు 2 శాతం మేర నష్టపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 80,723 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 495 పాయింట్లు కోల్పోయి 24,825 వద్ద ముగిసింది. రోజు మధ్యలో అమ్మకాల ఒత్తిడి తారాస్థాయికి చేరడంతో సెన్సెక్స్ ఏకంగా 3,000 పాయింట్ల వరకు పతనమై 79,899.42 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. నిఫ్టీ కూడా 24,572 స్థాయికి పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఎస్టీటీ పెంపును ప్రకటించడమే ఈ అమ్మకాలకు ప్రధాన కారణమైంది. ఫ్యూచర్స్ ట్రేడ్స్‌పై పన్నును 0.02 శాతం నుంచి 0.05 శాతానికి, ఆప్షన్స్ ప్రీమియంపై పన్నును 0.1 శాతం నుంచి 0.15 శాతానికి పెంచారు. ఈ నిర్ణయంతో ట్రేడింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. మార్కెట్‌లోని భయాలకు అద్దం పట్టే ఇండియా విక్స్ సూచీ దాదాపు 12 శాతం ఎగబాకింది. ఈ నష్టాలు కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 2 శాతం పైగా నష్టపోయాయి. ఐటీ రంగం మినహా అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లు అత్యధికంగా 6 పతనమవగా, మెటల్ షేర్లు 4 శాతం నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, ఓఎన్‌జీసీ వంటి షేర్లు 6 శాతం వరకు నష్టపోగా, ప్రతికూల మార్కెట్‌లోనూ విప్రో, టీసీఎస్ వంటి ఐటీ స్టాక్స్ 2 లాభపడి కాస్త ఊరటనిచ్చాయి. బిఎస్ఇలో మొత్తం 1759 కంపెనీలషేర్లు పెరిగితే 2375 కంపెనీల షేర్లు క్షీణించాయి. కేవలం 182 కంపెనీలషేర్లు యధావిధిగా కొనసాగాయి.

## క్రిప్టో లావాదేవీలు జాప్యంచేస్తే జరిమానా
### ఏప్రిల్ 1వ తేదీ నుంచే అమలులోకి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో క్రిప్టో లావాదేవీలు సకాలంలో తెలియజేయకపోతే జరిమానాలు విధించాలనినిర్ణఇంచారు. కొత్త ప్రతిపాదనలు వచ్చే ఏప్రిల్ 1వ తేదీనుంచి అమలులోకి వ స్తాయి. ఆదాయపుపన్ను చట్టం 2025 ప్రకారం సెక్షన్ 509నిర్దేశించిన విధంగా క్రిప్టో లావాదేవీలు వివరాలు సకాలంలో వెల్లడించకపోతే భారీ జరిమానా కూడా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. క్రిప్టో ఆస్తులు ఎప్పటికప్పుడు చట్టసంస్థలకు నివేదించాలని



కోరారు. రోజుకు రూ.200 చొప్పున జరిమానా ఉండాలనిసూచించారు. సరైన వివరాలు నిర్దిష్టమైన వ్యవధిలో ఇవ్వకపోతే రూ.50వేలు జరిమానా కూడా ప్రతిపాదించారు. నివేదికలు ఇవ్వకపోతే రోజుకు రూ.200, వివరాలు లేకుండా రూ.50వేలు జరిమానాలు ఈ బడ్జెట్ నుంచే అమలవుతాయి. క్రిప్టో ఎక్స్ఛేంజిలు, ఇతర సంస్థలు ఎప్పటికప్పుడు నిర్దేశిత నియంత్రణ సంస్థలకు నివేదికలు ఇవ్వాల్సి ఉంటుంది. క్రిప్టో కస్టమర్ల రోజువారి లావాదేవీలు ఆదాయపు పన్నుశాఖకు కూడా అందచేయాలి. జాప్యంతో రిటర్నులు దాఖలుచేసినవారికి ఎలాం టి చర్యలు జరిమానా అన్నది మాత్రం స్పష్టంచేయలేదు. అసంపూర్తి వివరాలపైనా స్పష్టత ఇవ్వలేదు.




# ఎంఎస్‌ఎంఇ రంగానికి రూ.10 వేల కోట్లతో ప్రత్యేక నిధి

**ముంబయి,ఫిబ్రవరి 1:** చిన్నమధ్యతరహాసూక్ష్మ పరిశ్రమలరంగం ఎంఎస్ఎంఇ భారత్ ఆర్థిక వృద్ధికి గ్రోత్ ఇంజిన్ వంటిదని అందుకోసమే ప్రత్యేకంగా రూ.10వేల కోట్లతో గ్రోత్‌ఫండ్ ఏర్పాటుచేసినట్లు కేంద్రంప్రకటించింది. తొమ్మిదవ బడ్జెట్‌లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కొన్ని ఉపశమనాలు కల్పించింది. ఈ రంగంలో వృత్తి నైపుణ్యం ఉన్న కార్మిక కొరత ఎక్కువ ఉందని ఏకీభవించారు. ట్రేడ్ రిసీవబుల్స్ వ్యవస్థ (ట్రెడ్స్)ద్వారా ప్రభుత్వం రూ.7 లక్షలకోట్ల నిధులను అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. ఎంఎస్ఎంఇలనుంచి అన్ని కొనుగోళ్లను ఈ ప్లాట్‌ఫామ్‌పైనుంచే నిర్వహిస్తారు. ప్రభుత్వరంగ సంస్థలు కొనుగోళ్లు ఎంఎస్ఎంఇలనుంచి మాత్రమే కొనుగోలుచేయాలని నిర్దేశించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా క్రెడిట్ గ్యారంటీ ఫండ్‌ట్రస్ట్ ఏర్పాటుచేసింది. ట్రెడ్స్ ప్లాట్‌ఫామ్‌పై ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ కోసం ఉపకరిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ ఈమార్కెట్‌ప్లేస్ ట్రెడ్స్‌తో మొత్తం సమాచారం పంచుకోవాలి. ఎంఎస్ఎంఇ రంగంలో ఛాంపియన్లుగా పారిశ్రామిక వేత్తలను తీరినచదిద్దే లక్ష్యం ఉందని ఆర్థికమంత్రి వెల్లడించారు.మొదటిసారి వ్యాపారంచేసేవారికి ఈ ఫండ్ తోడ్పాటునిస్తుంది. స్వయం సమృద్ధినిదులు 2021లో ఏర్పాటుచేసారు. ఆనాడు ఎంఎస్ఎంఇలకు రూ.2వేల కోట్లుకేటాయించారు. ఎంజినరేగా తరహాలోనే ఎంఎస్ఎంఇ రంగం కూడా ఉపాధిరంగం రోజుకు రూ.300 నుంచి రూ.500 వరకూ చెల్లించే విధంగా మార్పులుచేసింది. అలాగే ప్రభుత్వం రూ.1200 కోట్లతో ఫండ్‌ఆఫ్ ఫండ్స్, రూ.9 వేల కోట్లతో గ్యారంటీ ఎమర్జన్సీ క్రెడిట్‌లైన్, రూ.1500 కోట్లు ఎంఎస్ఎంఇ పనితీరు వృద్ధికోసం, రూ.3860 కోట్లు పిఎం విశ్వకర్మ కింద కేటాయింపులు జరిపింది. ఇవన్నీ కూడా ఎంఎస్ఎంఇ రంగానికి ఊతం ఇచ్చేవేనని ఆర్థిక మంత్రి ప్రకటించారు.




# షేర్ల బైబ్యాక్, డివిడెండ్‌లు కూడా ఎల్టీసిజియే
### ఆర్థికశాఖ ప్రతిపాదనలు
### ఏప్రిల్ నుంచి అమలులోకి..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ప్రభుత్వం ఇకపై షేర్ల బైబాక్ ను కూడా పన్నుల వ్యవస్థపరిధిలోకి తెస్తోంది. బైబాక్ లావాదేవీలనుంచి వచ్చే రాబడులు, డివిడెండ్ ఆదాయాలను కూడా మూలధన లబ్ధికిందనే పరిగణించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న వ్యవస్థీకృత లోపాలను అరికట్టి మధ్యవర్తిత్వ ఛాన్స్‌లు కూడా తగ్గించాలని నిర్ణయించింది. ఇప్పటివరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను శ్లాబ్‌లపరిధిలోనే పరిగణించేంది. ప్రత్యేకించి డివిడెండ్ ఆదాయవనరులను ఈకోవలోనే చూసేది. ఇకషేర్ల కొనునగోళ్లు బైబాక్ వంటివి మూలధన లబ్ధికిందకే వస్తాయని, అందువల్ల మూలధన లబ్ధిపైనా పన్నులు ఉంటాయని సూచించింది. దీర్ఘకాలిక మూలదన లబ్ధి పై 12.5శాతం ఉంటుందని నిర్ణయించారు. ప్రమోటర్లు,నాన్‌ప్రమోటర్లు ఈ అధిక పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈ పన్నురేట్లు అమలవుతాయి. కార్పొ రేట్‌ప్రమోటర్లు 22శాతం, నాన్ కార్పొరేట్ ప్రమో టర్లు యధావిధిగా 30శాతం పన్ను శ్లాబులోనే చెల్లించాల్సి ఉంటుంది. షేర్లబైబాక్‌పై పన్ను విదింపు ఇన్వెస్టర్లకు ఉపశమనం కలిగిస్తుందని ఆర్తికశాఖ కార్యదర్శి చెపుతున్నారు. ఇప్పటివరకూ భారీ కంపెనీలన్నీ కూడా వేలకోట్ల విలువైన షేర్లను బైబాక్‌చేసిన సంగతి తెలిసిందే. నిఫ్టీ ఐటి సూచీ 0.6శాతం ఆదివారంపెరిగితే విప్రో,టిసిఎస్‌లు రెండు, 1.7శాతం చొప్పున పెరిగాయి.



# సెక్యూరిటీ లావాదేవీ పన్నుతో బ్రోకరేజి సంస్థల షేర్లు ఢమాల్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** సెక్యూరిటీ లావాదేవీలపై పన్ను విధిస్తున్నట్లు కేంద్ర బడ్జెట్‌లో పొందుపరచడంతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అలాగే బ్రోకరేజి ఆధారిత ఎక్స్ఛేంజి సంబంధిత కంపెనీల షేర్లు భారీగాఅంటే 12శాతం పతనం అయ్యాయి. సెక్యూరిటీ లావాదేవీల పన్నును డెరివేటివ్స్‌పై పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌వెల్లడించారు. దీనితో ఎస్టీట ఫ్యూచర్ కాంట్రాక్టులుపై 0.02 నుంచి 0.05శాతం పెరుగుతున్నట్లు వెల్లడి అయింది. ఫ్యూచర్స్ ఆప్షన్ల విభాగంలో ఈపెంపుతో బ్రోకరేజి స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఎంసిఎక్స్ 11.60శాతం క్షీణించి రూ.2232.15 వద్దట్రేడ్ అయితే ఏంజెల్‌వన్ 8.61శాతం క్షీణించి రూ.2320వద్ద స్థిరపడింది. ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసులు సంస్థ కూడా 8.06శాం క్షీణించి రూ.303.80 వద్ద ఇనలిచింది. బిలియన్‌బ్రెయిన్స్ గారేజి వెంచర్స్ గ్రో కంపెనీ 5.11శాతం, ఆనంద్‌రాఠి షేర్ బ్రోకర్లు 2.03శాతం చొప్పున క్షీణించాయి. ఫ్యూచర్స్ ఆప్షన్స్ ట్రేడింగ్‌కు కేంద్రం వ్యతిరేకం కాదని, చిన్న ఇన్వెస్టర్లు నష్టాల పాలవుతున్నారని, అందువల్లనే ఎస్టీటి కేవలం ఎఫ్‌అండ్‌వో రంగంపైనే పెంచామని అన్నారు. 90శాతం మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఎఫ్‌అండ్‌వో విభాగంలో నష్టాలపాలవుతున్నారు. లక్షరూపాయల ఫ్యూచర్స్ విక్రయిస్తే ట్రేడర్లు రూ.20 చెల్లించాలి. అంతకుముందురూ.12.50 మాత్రమే ఉండేది. పదివేల ఆప్షన్ కాంట్రాక్టుసేల్‌కు ఎస్‌టిటి రూ.6.25 ఉంచి రూ.10 వరకూ పెంచిందని బ్రోకింగ్ సంస్థలు చెపుతున్నాయి.

# బిఎస్‌ఎన్‌ఎల్‌కు రూ.28,473కోట్లు




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1:** ప్రభుత్వరంగంలోని బిఎస్ఎన్ ఎల్‌కు కేంద్రం బడ్జెట్‌లో రూ.28,473 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌కంటే 33శాతం తక్కువగానే కేటాయింపులు జరిపింది. వయబులిటీ గ్యాప్‌ఫండింగ్ ద్వారా 476 కోట్లు, ఉద్యోగుల పదవీవిరమణకింద కొంత కేటాయింపులు మొత్తం రూ.30,188 కోట్లు కేటాయించింది. అదనంగా 24 వేల 4జి సైట్‌లు ఏర్పాటుచేస్తోంది. ప్రస్తుతం ఉన్న లక్ష 4జి సైట్లకుతోడు అదనంగా వీటిని ఏర్పాటుచేస్తుంది. 2024లో కేంద్రం 56,785కోట్లు కేటాయించింది. 2025లో 82,054కోట్లు కేటాయిస్తే మూలధన వ్యయం కింద బిఎస్ఎన్ఎల్‌కు విడతలవారీగా 2019 నుంచి ఇప్పటివరకూ రూ.3.22 లక్షలకోట్లు విడుదచలేసింది. ఈ మొత్తంలోనే 2022లో 1.64 లక్షలకోట్లు, 4జి, 5జి స్పెక్ట్రమ్‌కోసం 203లో రూ.89వేల కోట్లు కేటాయింపులు జరిపింది. మంబైల్‌సర్వీసులను వచ్చేఏడాదిచివరికి 50 శాతం పెరగాలన్న లక్ష్యం విధించింది. ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్ 15నుంచి 20శాం పెంచాలని నిర్ణయిం మచారు. సగటు రాబడి సర్కిళ్లవారీగా రూ.175వరకూ ఉన్నట్లు తేలింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

# సాగర తీరం.. జనసంద్రం..మాఘ పౌర్ణమి పూజలతో పోటెత్తిన జనం



(ప్రభాతవార్త విశాఖపట్నం)

సాగర తీరం.. జనసంద్రమైంది. మాఘ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తులు పోటెత్తారు. సముద్రం లో పవిత్ర స్నానాలు చేసి.. పౌర్ణమి పూజలు చేశారు. దీపాలు వెలిగించి సాగరతీరంలో విడిచిపెట్టారు. భక్తులు భారీగా చేరుకోవడంతో తీరప్రాంతంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా పితృదేవతలకు పిండ ప్రదానాలు చేసి పండితులతో పూజలు నిర్వహించుకున్నారు. మాఘ పౌర్ణమి శుభదినం కావడంతో సుదూర ప్రాంతాలతో పాటు స్థానికులు భారీ సంఖ్యలో కుటుంబ సభ్యులతో పుణ్యస్నాల ఆచరించేందుకు తరలివచ్చారు. ఇటు నగరంలోని కోస్టల్ బాటరీ నుంచి ఆటు భీమిలి వరకు తీర ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. ఏటా మాఘ పౌర్ణమి, మహాశివరాత్రి తదితర పుణ్య దినాల సమయాల్లో జీవీఎంసీ వివిధ విభాగాల అధికారుల పర్యవేక్షణలో వసతులతో పాటు పోలీసుల గట్టి బందోబస్తు ఏర్పాటు చేసేది. ఈ ఏడాది మాత్రం కనీసం మహిళా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం బట్టలు మార్చుకునేందుకు గుడారాలు, యాంత్రిక టాయిలెట్లు ఏర్పాటు చేయకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఆపద సమయాల్లో రక్షించేందుకు గజ ఈతగాళ్లను కూడా పెద్దగా ఏర్పాటు చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం పోలీసులు మాత్రమే బందోబస్తు నిర్వహిస్తూ కనిపించారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

## గీతం యూనివర్సిటీ చదువుల నిలయం

**- మాజీ ప్రొఫసర్,గీతం బోర్డ్ సభ్యులు ఆచార్య రామకృష్ణరావు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

గీతం ఉత్తరాంధ్ర లో గొప్ప విద్యాలయం. లాభాపేక్ష లేకుండా ఎం వి ఎస్ మూర్తి ఈ ప్రాంత ప్రజలు,విద్యార్థులు మహోన్నత స్థానానికి వెళ్లాలని ఆలోచన చేసి ఏర్పాటుచేసిన విద్యాలయమని మాజీ ప్రొఫసర్,గీతం బోర్డ్ సభ్యులు ఆచార్య రామకృష్ణ రావు తెలిపారు. ఆదివారం హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య , వాటి విలువ తెలిసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎంబీబీఎస్ మూర్తి అని అటువంటి నాణ్యత మైన విద్య పేద మధ్యతరగతి కుటుంబీకులకు అందించాలని గీతం ఏర్పాటు చేసి ,దేశ సేవ చేసిన వారి పేర్లను భవనాలకు ,హాస్టలకు పేర్లు పెట్టారని తెలియజేశారు. ఏ రోజు ఎం వి ఎస్ మూర్తి స్వప్రయోజనం కోసం, స్వార్ధం కోసం చూసుకోలేదు అని ఆయన చెప్పారు. పేద విద్యార్థులకు కనీస రుసుము కి విద్య అందించడంతోపాటు కరోనా సమయంలో విశాఖ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సేవ అందించారు అని ఆయన తెలియజేశారు. కరోనా సమయములో గీతం ఆసుపత్రి నుండి కరోనా రోగులకు ఎన్నో సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. గీతం ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఇప్పటికి ఉచిత వైద్య సేవలు అందిస్తోంది ఆయన తెలిపారు. గీతం యూనివర్సిటీలో చదువుకున్న ఎంతో మంది గొప్ప వ్యక్తులు గీతం పూర్వ విద్యార్థులుగా ఉన్నారు అని ఆయన తెలిపారు. నాక్ ఏ ప్లస్ ప్లస్ హోదా కలిగిన గొప్ప యూనివర్సిటీ అని అటువంటి యూనివర్సిటీలో పనిచేయడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. గీతం విశ్వ విద్యాలయం కోసం 75 ఏకరాలు భూమి లో 1980లో ప్రభుత్వానికి చెల్లింపు చేశామని గీతం ను మరింత విస్తృత పరచడానికి 50 ఎకరాల భూమి ప్రభుత్వాన్ని 30 ఏళ్లుగా అడుగుతున్నాం అని ఆయన తెలియజేశారు. గీతం యూనివర్సిటీ ఒక ట్రస్ట్ ఇదని దానికి విశాఖ ఎంపీ శ్రీ భరత్ కేవలం చైర్మన్ అని ఆయన రాజకీయ ఏదుగుదల చూడ లే కమూర్తి మనవడు, ఎంపీ భరత్ పై బురద జల్లు తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా కూడా సభ్యులుగా ఉన్నామని యూనివర్శిటీ గేటు వద్ద ప్రపంచంలో ఉన్న మహోన్నత వ్యక్తులు ఫోటోలు దిగి జ్ఞాపికగా ఉంచుకున్నారని ఆయన చెప్పారు. అటువంటి యూనివర్సిటీ కొద్దీ రోజులుగా జరుగుతున్న పరిణామాలు కలచి వేస్తున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## అంబటిపై మండిపడ్డ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

అంబటి తీరుపై మండిపడ్డ జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ నాయకులను రాజకీయ ఉగ్రవాదులుగా తయారు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఈ సమాజానికి జగన్మోహన్ రెడ్డి,అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలితన పార్టీలో మంత్రిగా పనిచేసిన ఒక నాయకుడు ముఖ్యమంత్రిపై ఇష్టం వచ్చినట్లు అవాకులు, చవాకులు పేలితే, దాన్ని ఖండించాల్సింది పోయి సమర్ధిస్తున్న జగన్మోహన్ రెడ్డి నువ్వు మనిషివేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు . నిన్న సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై తెలుగుదేశం కార్యకర్తలు అంబటి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడిగా, ఉమ్మడి రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న ఒక వ్యక్తిపై సిగ్గు,లజ్జ వదిలేసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన తన పార్టీ నాయకుడిపై చర్యలు తీసుకోకుండా, సమర్థిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఈ సమాజానికి చాలా ప్రమాదకరమన్నారు. తన నీచ రాజకీయాలను తమ పార్టీలోని నాయకులందరికీ నేర్పి, నీచ రాజకీయాలు నేర్పడంలో గురువుగా తయారయ్యారన్నడు. జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని గుర్తించిన ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన ఇప్పటికీ బుద్ధి రాలేదని, భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగైపోతుందన్నారు. ఒక పార్టీని నడిపించే నాయకుడు ఎంతో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, నిన్న అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు కూటమి నాయకులందరూ తిరగబడితే తట్టుకోగలరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబు ఈ సమాజానికి, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఖబర్దార్ జగన్మోహన్ రెడ్డి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు..

## వికసిత విశాఖ కు నిర్మలా సీతారామన్ బడ్జెట్ దోహదం

**- వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

వికసిత విశాఖకు నిర్మలా సీతారామన్ బడ్జెట్ దోహద పడుతుందని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ అన్నారు. దేశంలో 20 నగరాలకు 5000 వేల కోట్లు నిర్దేశించారు. విశాఖ కూడా ఆ 20 నగరాల్లో ఒక నగరంగా ఉంది.కోస్టల్ కారిడార్ అభివృద్ధి కి దోహదం చేశారు.దేశంలో ఐదు ఎకనామిక్ జోన్లు అభివృద్ధి చేస్తున్నారు. అందులో విశాఖ ఎకనామిక్ జోన్ ఉండటం విశాఖ వాసులు అదృష్టం.డేటా సెంటర్ల కి 2047 వరకు టాక్స్ హాలిడే ఇచ్చారు. ఫలితంగా విశాఖ కు మరిన్ని డేటా సెంటర్లు వస్తాయి. ఫిబ్రవరి లో మరిన్ని డేటా సెంటర్ల నారా లోకేష్ శ్రీకారం చూడతారు నారా లోకేష్ గారు విశాఖ ను ఐటీ హబ్ చేశారు.మరిన్ని కంపెనీలు తరలి వస్తాయి.నూతన ఉపాధి అవకాశలు ఏర్పడతాయి.వి ఎం ఆర్ డి ఏ డేటా సెంటర్లు అభివృద్ధి దృష్ట్యా రాంబిల్లి భోగాపురం సెమి రింగ్ రోడ్ అభివృద్ధి జరుగుతుంది.ఏరో స్పేస్ రంగానికి నిధులు ఇవ్వడం. భోగాపురం ఎయిర్ పోర్ట్ అభివృద్ధి అవుతుంది ఎయిర్ పోర్ట్ చుట్టూ వివిధ క్లస్టర్స్ దేవలప్ అవుతాయి.175 కోట్లు 15 రోడ్లు అభివృద్ధి చేస్తున్నాం.అరకు కాఫీ, శ్రీకాకుళం జీడీ పప్పు ఎగుమతులకు దోహదం చేస్తోంది. ఇంతటి మేలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ సీఎం చంద్రబాబు మంత్రి నారాలోకేష్ గారికి విశాఖ , ఉత్తరాంధ్ర ప్రజలు తరుపున ధన్యావాదాలు తెలిపారు.

### కేంద్ర బడ్జెట్-2026

# ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దిశకు బలమైన పునాది

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

విక్షిత్ భారత్ - విజన్ 2047 సాకారానికి పునాది వేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2026 దేశ భవిష్యత్‌కు స్పష్టమైన మార్గదర్శకంగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఆత్మనిర్భర్ భారత్ భావనకు మరింత బలం చేకూర్చుతూ, యువశక్తి, నారీశక్తి, రైతులు, ఎస్సీ-ఎస్టీ-బీసీ వర్గాలు, దివ్యాంగులు, ఎంఎస్ఎంఈలు కేంద్రంగా రూపొందిన ఈ బడ్జెట్ దేశ ఆర్థిక ప్రయాణాన్ని స్థిరంగా ముందుకు తీసుకెళ్తుందని అన్నారు.ద్రవ్యలోటును నియంత్రిస్తూ, మౌలిక వసతులు, పరిశ్రమలు, టెక్నాలజీ, పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలకు సమతుల్య ప్రాధాన్యం ఇవ్వడం భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. భారత్ త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న విశ్వాసానికి ఈ బడ్జెట్ పునరుద్ధరణ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌తో విశేష లాభాలు కేంద్ర బడ్జెట్-2026లో ఆంధ్రప్రదేశ్‌కు అనేక రంగాల్లో స్పష్టమైన అవకాశాలు లభించడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజా మూలధన వ్యయానికి రూ.12.2 లక్షల కోట్ల కేటాయింపు, కొత్త ఫ్రైట్ కారిడార్లు, జాతీయ జలమార్గాల విస్తరణ, సముద్ర విమానాల ప్రోత్సాహం వంటి నిర్ణయాలు ఏపీ లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయన్నారు. విశాఖపట్నం-కాకినాడ పోర్ట్ కారిడార్‌ను ఆగ్నేయాసియా వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా తీర్చిదిద్దే అవకాశాలు ఈ బడ్జెట్‌తో మరింత విస్తరించాయని చెప్పారు.పోలవరం సాగునీటి ప్రాజెక్టుకు రూ.3,320 కోట్ల కేటాయింపు ద్వారా రాష్ట్ర వ్యవసాయం, నీటి భద్రతకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం స్పష్టమైందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే లక్షలాది రైతులకు శాశ్వత సాగునీటి భరోసా లభిస్తుందని తెలిపారు. పరిశ్రమలు, అరుదైన ఖనిజాలు, టెక్నాలజీకి ఊపిరి ఆంధ్రప్రదేశ్‌ను అరుదైన ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్) కారిడార్ రాష్ట్రంగా కేంద్ర బడ్జెట్‌లో స్పష్టంగా పేర్కొనడం చారిత్రాత్మక నిర్ణయమని పల్లా అన్నారు. మౌలిక వసతులు, నగరాభివృద్ధి, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం టియర్-2, టియర్-3 నగరాల్లో సిటీ ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధికి ప్రతి నగరానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్ల చొప్పున కేటాయింపులు విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చుతాయని తెలిపారు. రాష్ట్రాలకు రూ.25.43 లక్షల కోట్ల వనరుల బదిలీ, 16వ ఆర్థిక సంఘం ద్వారా స్థానిక సంస్థలు, విపత్తు నిర్వహణకు నిధులు జిల్లా స్థాయి పాలనను బలోపేతం చేస్తాయని అన్నారు. విక్షిత్ భారత్ దిశగా ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర కేంద్ర బడ్జెట్-2026 కేవలం ఖర్చుల ప్రకటన కాదు, దేశ భవిష్యత్‌కు విధానపరమైన దిశానిర్దేశం చేసే పత్రంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్లు, బయోఫార్మా, ఏఐ, డేటా సెంటర్లు, పర్యాటకం, వ్యవసాయం అన్నింటినీ సమన్వయంగా ముందుకు తీసుకెళ్లే ఈ బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్ దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.




# గుడ్ మార్నింగ్ వైజాగ్ గుడ్ బై క్యాన్సర్

**- బీచ్ రోడ్డులో క్యాన్సర్ అవగాహన వాకథాన్వాకథాన్ లో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**





**ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ప్రజల్లో క్యాన్సర్ ప్రభావం తనను తీవ్రంగా కలచివేస్తోందని, ఈ పరిస్థితుల్లో నేను మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే తొలి సంతకాన్ని క్యాన్సర్ స్క్రీనింగ్ ఫైలుపై పెట్టానని, క్యాన్సర్ కేసులు తగ్గించేందుకు,నాణ్యత కలిగిన వైద్యాన్ని అందుబాటులోనికి తెచ్చేందుకు, ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలను శాఖాపరంగా తీసుకుంటున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు బీచ్ రోడ్డులో ఆదివారం ఉదయం మహాత్మాగాంధీ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగిన ఖివాక్ థాన్ఖి అవగాహన కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే క్యాన్సర్ బారి నుంచి బయటపడవచ్చునని, రాష్ట్రంలో ఎన్సీడీ04 (నాన్ కమ్యూనికబుల్ డీసిజ్)కింద రాష్ట్రవ్యాప్తంగా ఓరల్,బ్రెస్ట్, సర్వైకల్ లక్షణాలతో ఉన్న వారిని ఉచిత పరీక్షల ద్వారా గుర్తించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ వాకథాన్ నిర్వాహకులు చేపట్టిన కార్య క్రమాన్ని ప్రశంసించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం అవసరం అన్నారు. ప్రజలకు క్యాన్సర్ పట్ల అవ గాహన, ముందస్తు రోగ నిర్ధారణ క్యాన్సర్ సంరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పటల్ వారికి అభినందనలు తెలియజేశారు. క్యాన్సర్ అవగాహన వాక థాన్ కార్యక్రమానికి హాజరైన వేలాది మందిచే మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్,క్యాన్సర్ హాస్పిటల్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ వూన్నా కలిసి కాళీమాత టెంపుల్ నుండి వీఎంసి ఏ వరకు "గుడ్ మార్నింగ్ వైజాగ్గుడ్ బై క్యాన్సర్ అని నినాదాలు చేయించారు.




## చట్ట విరుద్ధంగా బొగ్గు బట్టీలు..

**- చెట్లను నరికి వేస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు.. అటవీ శాఖ అధికారులు ఉన్నారా?**

## బూతుల రాజకీయాలకు తెరదించాలి: అంబటి రాంబాబుపై చింతకాయల విజయ్ ఫైర్

**నర్సీపట్నం, ప్రభాతవార్త**



రాష్ట్రంలో వైసీపీ నేతల భాషా సంస్కృతి రోజురోజుకూ దిగజారిపోతోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు నోరు తెరిస్తే బూతులు తప్ప మరేమీ రావడం లేదని, ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటం రాష్ట్రానికే అవమానమని ఆయన ధ్వజమెత్తారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వైసీపీ అరాచక రాజకీయాలపై కడిగిపారేశారు. కుటుంబాలను రోడ్డుపైకి లాగడం వైసీపీ నైజం గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులను, ఆడబిడ్డలను కించపరిచిన చరిత్ర వైసీపీదని విజయ్ గుర్తు చేశారు. ఆనాడు గౌరవ సభను కౌరవ సభగా మార్చినందుకే, చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాతే సభలో అడుగుపెడతానని ప్రతిజ్ఞ చేసి, నేడు ప్రజల ఆశీస్సులతో ఘనవిజయం సాధించారని పేర్కొన్నారు. ఆడవాళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తాట తీస్తామని నారా లోకేష్ గారు హెచ్చరించినప్పటికీ, అంబటి రాంబాబు వంటి వ్యక్తుల్లో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. చంద్రబాబు నాయుడు గారు కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాదు, దేశానికే గర్వకారణమని విజయ్ కొనియాడారు. "ఐటీ ఇండియన్ ఆఫ్ ది మిలీనియం", "బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్" వంటి అంతర్జాతీయ పురస్కారాలు పొందిన వ్యక్తిపై, గూగుల్ డేటా సెంటర్ వంటి సంస్థలను రాష్ట్రానికి తెచ్చిన నాయకుడిపై అంబటి వంటి వారు విమర్శలు చేయడం "సూర్యుడిపై ఉమ్మి వేయడమే" అని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులను దారుణంగా మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పింఛన్ల పంపిణీ ద్వారా పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తుంటే, పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తుంటే వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని విజయ్ అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై అవగాహన లేని అంబటి రాంబాబు, గతంలో నీటి విడుదలపై బాధ్యతారాహిత్యంగా మాట్లాడి నవ్వులపాలయ్యారని గుర్తు చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ అఫీషియల్ పేజీల ద్వారా ఇలాంటి అసభ్యకర పోస్టులను ప్రోత్సహించడం వారి దిగజారుడుతనానికి పరాకాష్ట అని విమర్శించారు.రాజకీయ బహిష్కరణే సరైన శిక్షచివరగా, అంబటి రాంబాబు వంటి థర్డ్ రేట్ వ్యక్తులను రాజకీయాల నుండి బహిష్కరించాలని విజయ్ పిలుపునిచ్చారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలందరూ ఏకమై ఇలాంటి బూతుల సంస్కృతికి చరమగీతం పాడాలన్నారు. రాజకీయాల్లో నాయకత్వ విలువలు, సంప్రదాయాలు తెలిసిన వారు ఉండాలని, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ వంటి దార్శనికత కలిగిన నాయకుల వల్లే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మాఘ పౌర్ణమి జాతరకు పోటెత్తిన భక్తులు



( ఎస్ రాయవరం / నక్కపల్లి జనవరి 1 ప్రభాతవార్త)

ఎస్ రాయవరం మండలం రేవు పోలవరం నక్కపల్లి సముద్ర తీర ప్రాంతంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆదివారం మాఘ పౌర్ణమి జాతరలో భాగంగా సముద్రతీరం భక్తులతో కిటకిటలాడింది. పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు కొండపైనున్న లక్ష్మీ మాధవ స్వామిని దర్శించుకున్నారు. భక్తులు రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలకుఎటువంటి ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ నియంత్రించారు. సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో త్రాగునీరు. ఎటువంటి తోపులాటలు లేకుండా స్వామివారి దర్శించుకోనేందు భక్తులను క్యూలైన్లో పంపించారు. పుణ్య స్నానాలు ఆచరించే భక్తులకు గజ ఈతగాళ్ల సముద్రం అలల వద్దకు వెళ్ళవద్దని సూచించారు. ప్రధాన కూడలి అడ్డురోడ్డు జంక్షన్ నుండి రేవుపోలవరం వరకు బస్సులు తప్ప మరే ఏ వాహనాలను అనుమతించలేదు. ఆరోగ్యం శాఖ సిబ్బంది వైద్యశిబిరాల్లో వైద్యం అందించారు. మండల రెవెన్యూ అధికారులు మండల పరిషత్ అధికారులు పారిశుధ్యం.అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నక్కపల్లి సీఐ మురళి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సముద్ర తీర సమీపంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



ong-12_ong-12.qxd 2/2/2026 12:46 AM Page 1



## సీఎం ఇలాకాలో ఆర్కు భాగసామ్య కార్యక్రమాలు ప్రశంసించిన చంద్రబాబు

**చోడవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తి చొరవతో టీవీఎస్ కంపెనీ ఆర్థిక సహాయం తో చోడవరం ఆర్క్ స్వచ్ఛంద సంస్థ సీఎం నియోజకవర్గం కుప్పంలో పిఫోర్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బంగారు కుటుంబాలు దత్తత కార్యక్రమం లో భాగంగా కుప్పం లో బంగారు కుటుంబాల సభ్యులు బంగారు మిత్ర ల తొను ముఖ్యంగా అదానీ, టివిస్ మెగా ఇంజనీరింగ్ దాతలు ఆర్క్ ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థల ప్రతిథులను ఉద్దేశించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విద్య,ఆరోగ్యం,స్కిల్ డెవలప్మెంట్ అనుసంధానం,ఉపాధి,ఆర్థిక సుస్థిరత,వనరులు వినియోగం రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం చేసే విధంగా అమలుచేయడం లాంటి ముఖ్య విషయాలు ముఖ్య మంత్రి తన ప్రసంగం లో వివరించారు.ఈ కార్యక్రమం లో ఆర్క్ భాగస్వామ్యం అదృష్టం,అవకాశం గానే కాదు ఒక సవాల్ గా స్వీకరించి పనిచేస్తాదని ఆర్క్ ఈడి డిఎస్ ప్రసాద్ చెప్పారు. సందర్భంగా ఆయనను ముఖ్యమంత్రి అభినందించారు .

## అంబటి రాంబాబుపై కేసు నమోదు చేయాలి నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో టీడీపీ శ్రేణుల ఫిర్యాదు

**నర్సీపట్నం,ఫిబ్రవరి 01,ప్రభాతవా ర్త**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిని ఉద్దేశించి వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నర్సీపట్నం నియోజకవర్గ టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్లి టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ గఫూర్ కు ఫిర్యాదు చేశారు. అంబటి రాంబాబుపై తక్షణమే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ మహిళలను గౌరవించే సంస్కృతి వైసిపికి లేదని విమర్శించారు. సాక్షాత్తు ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత తల్లిని, చెల్లిని గౌరవించలేదని, ఇక ఆ పార్టీ నాయకులు మహిళలకు ఏం గౌరవం ఇస్తారని ప్రశ్నించారు. గతంలో జగన్ భార్య భారతి రెడ్డిపై సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే తక్షణమే కేసులు పెట్టి అరెస్టులు చేశారని, కానీ ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి తల్లిని కించపరుస్తూ మాట్లాడుతుంటే వైసిపి నేతలు సిగ్గులేకుండా సమర్థించుకుంటున్నారని మండిపడ్డారు. పురాణాల కాలం నుంచి చూసినా మహిళలను కించపరిచిన వారెవరూ బాగుపడిన దాఖలాలు లేవని, వైసిపి పతనం ప్రారంభమైందని హెచ్చరించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబుపై అంబటి రాంబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. వైసిపి ఘోర ఓటమితో ఆ పార్టీ నాయకులు ఫ్రస్ట్రేషన్లో ఉన్నారని, అందుకే సైకోల్లా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. అంబటి రాంబాబు ఒక ఆంబోతులా ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, ఇలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో మరొకరు ఇలా మాట్లాడటానికి భయపడతారన్నారు. అంబటి వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఖండిస్తోందని తెలిపారు. మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ, వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులపై నిందలు వేయడం ఆరోగ్యకరమైన రాజకీయం కాదని హితవు పలికారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న ముఖ్యమంత్రి తల్లిని దూషించడం సమాజానికి తప్పుడు సంకేతాలు ఇస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచించాలే తప్ప, ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల్లో ఉద్రిక్తతలు రెచ్చగొట్టవద్దని వైసిపి నేతలకు సూచించారు. అంబటి రాంబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను కోరారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో అంబటి రాంబాబు డౌన్ డౌన్ అంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశాయి. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ఇన్చార్జ్లు, టీడీపీ ముఖ్య నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెట్టుపల్లిలో ఘనంగా శ్రీ పైడితల్లి అమ్మవారి పండు గ

**నర్సీపట్నం,ఫిబ్రవరి 01,ప్రభాతవా ర్త**

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో శ్రీపైడితల్లి అమ్మవారి పండుగ గ్రామ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని గుడి ప్రాంగణంలో మోపాడ సత్యప్రసాద్ దంపతుల సౌజన్యంతో మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భరతనాట్యం కళాకారులను సన్మానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ చెట్టుపల్లి గ్రామంలో పైడితల్లి అమ్మవారి పండుగ సమయంలో అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి మాట్లాడుతూ మా పూర్వీకుల కాలం నుండి పైడితల్లి అమ్మవారిని ప్రతి పనిలోనూ ముందుగా అమ్మవారి ఆశీస్సులతోనే పని ప్రారంభిస్తామని, మరీ ముఖ్యంగా మాకు సహకరించిన కమిటీ సభ్యులకు ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ వారికి ఇక్కడకు విచ్చేసిన జనసేన నాయకులకు పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరి ప్రార్థిస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో మోపాడ సత్యప్రసాద్ దంపతులు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగ వెంకట కృష్ణారావు, జనసేన జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, యర్రంశెట్టి పాపారావు, వైస్ ఎంపీపీ రత్నం, మోపాడ మురళీ, మోపాడ ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమం

**నర్సీపట్నం,ఫిబ్రవరి 01,ప్రభాతవా ర్త**

ఉత్తరాంధ్ర జిల్లాలో అనకాపల్లి గౌరమ్మ జాతరకు ఎంతో ప్రత్యేకత ఉందని సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఈ జాతర నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం రాత్రి ఉత్తరాంధ్రలోని ఎంతో ప్రసిద్ధి చెందిన గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసన సభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు కుటుంబ సభ్యులతో వారి నివాసంలో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా దాడి కుటుంబంతో తనకున్న అనుబంధమును గుర్తు చేసే విధంగా ఎంతో ఆత్మీయంగా గడిపారు. అనంతరం సంత బయలు వద్ద ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ ప్రజలను ఉత్సాహపరుస్తూ ఉత్తరాంధ్ర జిల్లాలోని గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవమునకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్నదని సంక్రాంతి పండుగ తర్వాత ఈ ప్రాంతంలో జరుపుకునే అతిపెద్ద పండుగ అని అన్నారు. అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ దాడి జైవీర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఘనంగా సత్కరించారు.

## సంత్ గురు రవిదాస్ బోధనలు అనుసరణీయం విష్ణు కుమార్ రాజు

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**



సంత్ రవిదాస్ 649 వ జయంతి కార్యక్రమం భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గొటివాడ సామ్సన్ కుమార్ ఆధ్వర్యంలో ఎం. పి. కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని సంత్ గురు రవిదాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటే అనే నినాదంతో ప్రజల్లో తన కవితలు ద్వారా చైతన్య పరుస్తూ అనేక భక్తి ఉద్యమాలు చేపట్టారని,ఈ దేశంలో అణగారిన వర్గాలకు గౌరవం, హక్కులు కల్పించాలన్న భావనకు సంత్ రవిదాస్ బోధనలు బలమైన ఆధారమని అన్నారు. అదేవిధంగా సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా దళితుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ చింతాడ సూరిబాబు, బీజేపీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతిరెడ్డి నాగేశ్వరావు, రత్న భరత్, పలకా రవి, కంచిపాటి వెంకట సన్యాసి రావు, భూపతి అప్పారావు, కర్రి శ్రీను, సిద్దాన రమేష్, తోమండ్రు అప్పారావు, ఎర్ర అచ్చిం నాయుడు, భానుమతి,సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**అనకాపల్లి ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**



రాష్ట్రవ్యాప్తంగా తిరుమల స్వామి వారి లడ్డు కల్తీ పై నిరసనలు వ్యక్తం అవ్వడంతో జగన్ రెడ్డి అండ్ గ్యాంగ్ కావాలనే లడ్డు కల్తీ విషయం మరిచిపోవాలని డైవర్షన్ పాలిటిక్స్ మొదలు నుండి అలవాటు పడిన జగన్ రెడ్డి కనుసన్నల్లో అంబటి రాంబాబు తెలుగుదేశం శ్రేణులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాడని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం పార్క్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు నిరసనలు వ్యక్తం చేసి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పైన వారి కుటుంబ సభ్యుల పైన సభ్య సమాజం సిగ్గు పడేవిధంగా మాట్లాడం చూస్తుంటే రాష్ట్రంలో అల్ల కల్లోలం చేయడానికి కుట్రలు పన్నుతున్నట్టుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని రాజకీయ లబ్ది పొందడానికి ఇటువంటి నీచానికి ఒడిగట్టడం దుర్మార్గమని, అంబటి రాంబాబు చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, కాండ్రేగుల సత్యనారాయణ, పిళ్లా రామకృష్ణ, మళ్ల గణేష్, పోలిమేర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆడారి తులసిరావు 88వ జయంతి వేడుకలు..

**ఎలమంచిలి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త)**



స్వర్గీయ ఆడారి తులసీరావ్ 88వ జయంతి సందర్భంగా ఆదివారం తులసి ఘాటు వద్ద గల విగ్రహానికి ఆడారి జయమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లా రమాకుమారి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తులసి ఘాటు వద్ద తప్పెటగుళ్ళు, కోలాటములు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్లు కాటుముయ్య, రెడ్డి రామకృష్ణ, దాడి పవన్ కుమార్, గేదెల సత్యనారాయణ, సుందరపు గంగాధర్, శ్రీరామ్ రెడ్డి సూర్యనారాయణ, ఆడారి శ్రీధర్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొబ్బరి ఒలుపు ముఠా కార్మికులతో సిఐటియు భేటీ సమ్మెకు పిలుపు

**(రాంబిల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త)**




రాంబిల్లి మండల కేంద్రంలో కొబ్బరి ఒలుపు, ముఠా కార్మికులు, సిఐటియు నాయకులు సమావేశమయ్యారు, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జి దేవుడు నాయుడు మాట్లాడుతూ ఈనెల 12వ తారీకు నా జరుగు దేశవ్యాప్త సమ్మెకు అందరూ కలిసికట్టుగా మన హక్కుల కోసం పోరాడాలని అన్నారు, సమ్మె కరపత్రాలను విస్తృతంగా పంచారు, కార్మికులకు నష్టం చేసిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ఎంతో కాలం నుండి ముఠా కార్మికులు, కొబ్బరి ఒలుపు కార్మికులు, ఆటో కార్మికులు, మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు తమకు ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని సంక్షేమ పథకాలు అందించాలని అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి ఎటువంటి సంక్షేమ చర్యలు చేపట్టలేదు అని అన్నారు, ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వస్తు రూపంలో ను, సేవలు రూపంలోనూ, ఆర్థికంగా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఎంతో ఆదాయం వస్తున్న ఈ రంగాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి చేయూత లేదని ఆవేదన వ్యక్తం చేశారు, సమగ్ర చట్టం కల్పించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు బి. ముసలయ్య ఆది బాబు, సింహాచలం, సత్తియ, చిన్న మరియు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా చక్రస్నానం సత్కారం

**చోడవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



చోడవరంలో గల అతి పురాత శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవ స్వామివారి 753వ వార్షిక కళ్యాణ ఉత్సవంలో భాగంగా ఆదివారం స్వామివారి కి చక్రస్నానం పూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అంతకుముందు ఉదయం సుగంధ ద్రవ్యాలు తో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 175 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నాలుగో తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

# నేడు భావనా రుషి శూలాల సంబర మహోత్సవం

- ఘనంగా ఏర్పాట్లు విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న పలివెల వీధి.. తరలివస్తున్న భక్తులు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

పద్మశాలీల కుల దైవం శ్రీ భక్త మార్కెండేయ భావనా రుషి స్వామి, శూలాల సంబర మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించేందుకు మార్కెండేయ సేవాసంఘం పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పలివెల వీధిలో ఉన్న భావనా ఋషి ఆలయాన్ని ఈ సందర్భంగా విద్యుద్దీపాలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ శూలాల సంబరం సందర్భంగా ప్రభ మహోత్స కార్యక్రమం కీలకంగా నిర్వహిస్తారు. అంగరంగ వైభవంగా శ్రీ భావానా రుషి స్వామి పత్రి తేవడం జరుగుతుంది. ప్రతీ మాఘమాసం సందర్భంగా భవానా ఋషి శూలాల సంబరం ప్రతిష్టాత్మకంగా పద్మశాలీలు నిర్వహిస్తారు.అదే విధంగా ఈ ఏడాది భారీఎత్తున నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి భజన కార్యక్రమం ప్రారంభమవుతాయి. ఈ శూలాల సంబర మహోత్సవం జరుగుతుంది. పత్రి కార్యక్రమం అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధనతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పెద్దఎత్తున ఉమ్మడి జిల్లాలతో పాటు కోస్తా జిల్లాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా చేరుకొన్నారు. పలివెల వీధి, అద్దాల వీధి ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ శూలాల సంబర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నడూ చూడని విధంగా ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయకమిటీ మనంగా ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. ఈ సంబరంలో పాల్గొనేందుకు ఉత్తర కోస్తా ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి పద్మశాలీ కులసంఘ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు రానున్నారు. ఈ ఏడాది ఆలయ కమిటీ సంబరం ఘనంగా నిర్వహించేందుకు పలు సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు ఇప్పటికే ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుంచి ఈ సంబరాలు చూసేందుకు భక్తులు తరలివస్తున్నారు పలివెల వీధి అంతా సందడి వాతావరణం నెలకొంది ఈ ఉత్సవాలు జయప్రదం చేసేందుకు భక్తులు సహకరించాలని మార్కండేయ కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం రాత్రి పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు సేకరించాలని ఆలయ కమిటీ కోరింది.







## కేంద్ర బడ్జెట్ పై ఎంపీ సీఎం రమేష్ హర్షం

**అనకాపల్లి ఫిబ్రవరి 1; (ప్రభాతవార్త)**



దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 జాతీయ బడ్జెట్‌ను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా. సి.ఎం రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వృద్ధిని కొనసాగించేలా తీసుకున్న నిర్ణయాలు ప్రశంసనీయమని అన్నారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించడం దేశ నారీశక్తికి గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. హైస్పీడ్ రైల్వే కారిడార్లతో రాష్ట్రానికి మెరుగైన అనుసంధానం, అరకు, పులికాట్ సరస్సుల పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక నిధులు, అరుదైన భూ ఖనిజాల ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి అవకాశం కల్పించడం వల్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పట్టణాభివృద్ధి, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా నిధులు కేటాయించడం, మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తాయని అన్నారు.మొత్తంగా దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుతూ,అన్నివర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకున్న ఈబడ్జెట్‌ను సూపర్ బడ్జెట్‌గా అభివర్ణిస్తూ కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు "నానాజీ" పుట్టినరోజు వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల పరిషత్ ఉపాధ్యక్షులు సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం నానాజీ పుట్టినరోజు వేడుకలను అభిమానులు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉప సర్పంచ్ వీసం రాజు, అల్లాడ కొండబాబు, పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, గొడుగుల బంగార్రాజు, దేవవరపు లోవరాజు, అడ్డూరి సోమేశు, ముద్ద శ్రీనివాసరావు ముద్దా శ్రీనివాసరావు, పలువురు యువకులు ఉన్నారు.

## గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**ఎస్ రాయవరం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



కోటఊరట్ల మండలం గొట్టివాడ పంచాయతీ పరిధిలోని అణుకు గిరిజన గ్రామాన్ని రాష్ట్ర హోం మంత్రి అనిత సందర్శించి గిరిజనులకు పలు హామీలు ఇచ్చారు. ఈ సందర్బంగా ఆదివారం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి నిత్యవసర సరుకులు బియ్యం. పంచదార పంపిణీ చేశారు. అణుకు గిరిజనులు హోం మంత్రి అనిత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మా గ్రామంలో ఒకటో తేదీకి రేషన్ సరుకులు అందడం ఎంతో సంతోషంగా ఉందని.సుమారు ఆరు కిలోమీటర్లదూరం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే వారిమన్నారు. అలాగే గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేరుస్తామని .ఈ టవర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కోటవురట్ల తహశీల్దార్ ఇప్పటికే కేటాయించగా, త్వరలోనే ఈ ప్రాంతంలో ఎయిర్‌టెల్ సెల్ టవర్ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా గిరి పుత్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు

## వైభవంగా పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం..

**ఎలమంచిలి ,ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**





పట్టణంలోని పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం చంద్రమాన విశ్వావసు నామ సంవత్సర మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రామలింగేశ్వర స్వామి కళ్యాణం అతి వైభవంగా నిర్వహించారు. స్వామివారిని సాయంత్రం పల్లకిలో నగర పురవీధుల్లో ఊరేగించి అనంతరం బంగారు సత్య బంగారు శెట్టి గృహమునందు ఎదురు సన్నాహం చేసిన తరువాత పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దివ్య కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 1 ప్రభాత వార్త)**



ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు చిట్టి ఆధ్వర్యంలో కార్యక్రమంయస్. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామంలో మాఘ పౌర్ణమి జాతర సందర్భంగా ఆదివారం ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రతి ఏడాది మాఘ పౌర్ణమి జాతరలో భాగంగా పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులకు ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తారు. ఈ ఏడాది కూడా మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు బంగారు చిట్టి తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు ఈ మజ్జిగ పంపిణీ ఎంతగానో దాహార్తి తీరుస్తుందని. కార్యక్రమంలో చేపల రాజేరావు, చోడిపల్లి ఎర్రయ్య, పుసర్ల లోవరాజు, ఎరిపల్లి ముసలి, గరికిన రమణ, గరికిన అప్పలరాజు, బాలాజీ రోహిత్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబుపై మండిపడ్డ టిడిపి నాయకులు..

**( నక్కపల్లి రూరల్/ అడ్డు రోడ్డు /ప్రభాతవార్త)**




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై టిడిపి శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒక బాధ్యత గల ప్రజా ప్రతినిధి గా ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు జ్ఞానములేని వ్యక్తిగా వ్యవహరించి 40 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఒక గొప్ప వ్యక్తిని ఈ విధంగా మాట్లాడటం సమాజం తల దించుకునే విధంగా వ్యవహరించాలని, అటువంటి వ్యక్తిని క్షమించాల్సిన అవసరం లేదని ,తక్షణమే తీసుకోవాలని కోరుతూ టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి నాయకత్వంలో మండల మహిళా అధ్యక్షురాలు, సర్పంచ్ మున్నిషా బేగం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు.

## యాదవులు అన్ని రాజకీయ పదవులకు పోటీ చేయాలి

- అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ పిలుపు

**కశింకోట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త;**



యాదవులు అన్ని రాజకీయ పదవులకు పోటీ చేయాలనీ రాష్ట్ర అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ పిలుపు నిచ్చారు. కశింకోటలో ఆదివారం నూకాంబిక ఫంక్షన్ హాల్లో అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంగళరావు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో యాదవులకు ఘన చరిత్ర ఉన్నదన్నారు. యాదవ రాజులు రాజ్యాలను పాలించారని సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశంలో శ్రీకృష్ణ పరమాత్ముడు అందించిన భగవద్గీత ద్వారా రాజకీయ పార్టీలు రాజకీయం చేస్తున్నారన్నారు. యాదవులు గొర్రెలు మేకలు పెంపకం వలన సమాజానికి, వ్యక్తిగత అభివృద్ధికి దూరమయ్యారన్నారు. యాదవులు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. యాదవులలో చదువు లేకపోవడం వలన ఆర్థికంగా, రాజకీయంగా వెనక పడ్డారన్నారు. అనంతరం అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ అధ్యక్షుడిగా రెండోసారి భరణికాన బాబురావును, జిల్లా యాదవ మహిళా సంఘం అధ్యక్షురాలుగా కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం డైరెక్టర్ చల్ల కృష్ణవేణి నానాజీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు భరణికాన నరసింహమూర్తి, సబ్బి శ్రీనివాసరావు, కరక సోమునాయుడు, పంచదార్ల సూరిబాబు, ధూళి రంగనాయకులు, పంచదార్ల కన్నారావు, వియ్యపు సింహాచలం, బుచ్చి పేట ఎంపీపీ దాకరపు నాగేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**కశింకోట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త;**



మండలంలోని బయ్యవరంలో 8889 కశింకోట హైస్కూల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది.బాల్య మిత్రులు కలవగానే ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.బాల్యస్మృతులను నెమరువేసుకుంటూ కొన్నీ సంవత్సరాలు వెనక్కి వెళ్లారు. చిన్నపిల్లల్లా ఆడుతూ,పాడుతూ ఆటలతో ఆదివారం ఆనందంగా గడిపారు. అనంతరం వారు చదివిన అదే హైస్కూల్ లో అటెండర్ గా పని చేస్తున్న పల్లా రమణ ను ఘనంగా దుశ్శాలువా తో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేగి గోపీకృష్ణ,డి.గోపీనాథ్, నాగన్నదొర,కోడూరి కామేష్, గౌస్ మొహియుద్దీన్,ఓ వి ఎల్ ఎన్ మూర్తి, టి.శ్రీనివాస్, దేవా,బి.శివ రామకృష్ణ, పాలూరి లోవరాజు ఆరిపాక వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## మాఘ పౌర్ణమి సందర్భంగా మహా అన్నదానం

**చోడవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**



మాఘ పౌర్ణమి పురస్కరించుకొని చోడవరం స్వయంభు గౌరేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దాతలు కురచా నారాయణమూర్తి వెంకటలక్ష్మి, వారి కుమార్తె జ్యోత్స్న సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మాఘ పౌర్ణమి సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే ప్రతి నెల మొదటి ఆదివారం కోపరేటివ్ కాలనీలో గల ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు సుమారు 500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు ఆలయ కమిటీ చైర్మన్ వింజమూరు శంకర్, తాడిపనసారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గూనూరు సురేష్, ఈవో సత్యనారాయణమూర్తి, ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి, ప్రధాన అర్చకుడు గుంటూరు శాంతాచార్యులు, గుంటూరు వాసు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ తత్వం ద్వారా యోగవిద్య కు మరింత ఔన్నత్యం

**అనకాపల్లి,పిబ్రవరి1:(ప్రభాత వార్త)**



పోటీ తత్వం పెంపొందడం ద్వారా యోగ విద్య ఔన్నత్యం మరింత పెరుగుతుందని యోగా,స్పోర్ట్స్ అషోషియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు గొట్టిపాటి రామకృష్ణ అన్నారు. యోగాను క్రీడలకు అనుసందానం చేస్తూ జాతీయ క్రీడాబివృద్ధి సంస్థ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. మండల ,జిల్లా స్తాయిలో యోగా, స్పోర్ట్స్ అషోయేషన్ బలోపేతం చేసే చర్యల్లో బాగంగా అనకాపల్లి లో ఆదివారం సంస్థ సభ్యులతో ఆయన సమేషమయ్యారు. అషోషియేషన్ బలోపేతం చేసేందుకు స్తానిక ప్రతినిదులు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఒలింపిక్ స్తాయిలో యోగా పోటీలు జరగనున్నపరిణామం, అసన్నమైందన్నారు. యోగ విద్యలో అనకాపల్లి జిల్లాలో పాఠశాల విద్యార్థులు సాదిస్తున్న ప్రగతిని ఈ సమావేశానికి అద్యక్షత వహించిన అనకాపల్లి జిల్లా యోగాసన, స్పోర్ట్స్ అసోసియేషన్ అద్యక్షులు రవిశంకర్ ఆంజనేయులు వివరించారు.యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ కి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చే గుర్తింపు రావడం ,భవిష్యత్ కార్యచరణలపై సమావేశంలో పాల్గొన్న పలువురు సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి అసోసియేషన్ కి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు మంచి గుర్తింపుని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత స్వామి ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యక్షులు శ్రీ దుర్గారావు , ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.రామ్మూర్తి, ప్రముఖ యోగ గురువు చలం , అనకాపల్లి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కెఎం నాయుడు , ప్రముఖ వ్యాపార వేత్త కొవ్వూరు గంగిరెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మోటూరు నాగేశ్వరావు , నగర ప్రముఖ యోగ ప్రోత్సాహకులు , వివిద ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఉత్సవాల్లో" బోడపాటి"

**(నక్కపల్లి ,ప్రభాతవార్త )**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా మొట్టమొదటిసారిగా అనకాపల్లి జిల్లా కేంద్రంగా నిర్వహించిన అనకాపల్లి ఉత్సవ అత్యంత విజయవంతంగా జరిగింది. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ సిహెచ్. అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ,ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో పాటు పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు నాయకులతోపాటు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అస్వస్థకు గురైన సిపిఎం నాయకురాలు

**కసింకోట, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త;**

కశింకోటకు చెందిన సీనియర్ సిపిఎం నాయకురాలు బొడ్డేడ సూర్యలక్ష్మీ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో ఇంటికి పరిమిత కావడంతో ఆదివారం పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ,, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం, ఐద్వా జిల్లా మాజీ నాయకురాలు ఎం పద్మజా సుమిత్ర, 5వ జిల్లా ప్రధాన కార్యదర్శి డిడి వరలక్ష్మీ, కోశాధికారి సూర్యప్రభ సుభాషిని మనీ, దాకారపు శ్రీనివాసరావు తదితరులు సూర్యలక్ష్మినీ పరామర్శించారు.

ong-6_ong-6.qxd 2/2/2026 12:47 AM Page 1






# ఎస్.ఆర్.శంకరన్ ఆడిటోరియం ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**- ఎస్.సి.ఏ నిధులతో**

**అత్యాధునిక హంగులతో నిర్మాణం**

**పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త:**

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఎస్.ఆర్ శంకరన్ ఆడిటోరియంను గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా చింతలవీధి గ్రామంలో ఎస్.సి.ఏ (ప్రత్యేక కేంద్ర సహాయ ) నిధులు రూ. 1.50 లక్షల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన ఎస్.ఆర్. శంకరన్ ఆడిటోరియాన్ని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి అట్టహాసంగా రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి,అల్లూరి జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా, అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్, రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల షిరిసా దేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన బిడ్డల, ఉపాధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి నూతన ప్రతిపధనలతో ఐ టి డి ఏ లు ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి ఎస్.ఆర్. శంకరన్ అని, వారి పేరు మీద ఈ ఆడిటోరియం నిర్మించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఆడిటోరియం స్థానిక ప్రజలకు, విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, విద్యా సంబంధిత కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా రూపుమాపి, యువత కు ప్రత్యామ్యాయంగా స్కాల్ డెవలప్మెంట్, అంతర్ పంటలు, కాఫీ, మెరియాలు పంట వైపు మొగ్గు చూపేలాప్రోత్యహిస్తున్నమన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వాల సామాన్యంతో ప్రతి గ్రామనికి రోడ్డు, మంచినీటి ఏర్పాట్లు చేస్తూ డోల్ మోత రహిత గ్రామాలుగా,జిల్లాగా రూపు దిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావన్, గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బొర్రా నాగరాజు, జానపద అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య, పాడేరు ఎంపీపీ సోనారి రత్నకుమారి, చింతల వీధిగ్రామ సర్పంచ్ వంతల సీతమ్మ,లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ,మాజీ ఏంపిపి బోర్ర విజయరాణి,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ డేవిడ్ రాజు,డిఇ ట్రైబల్ వెల్ఫేర్ సింహాచలం,ఏఇ దుర్గాప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పదోతరగతి పరీక్షలు వ్రాయడానికి 513 మంది సిద్ధం: యంఇఓ

**రాజవొమ్మంగి, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో 10 ఉన్నత పాఠశాలల నుండి 513 విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్షలను వ్రాయడానికి సిద్ధంగా ఉన్నారని యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణ దొర అన్నారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత అశ్రమ పాఠశాల, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత అశ్రమ పాఠశాల, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఉన్నత పాఠశాల, రాజవొమ్మంగి జడ్పీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను వ్రాయడానికి అవసరమైన సౌకర్యాలను ఇప్పటికే పరిశీలించా మన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ. 2 టి. సూరయ్య రెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది ఉష, సుజాత, ఏసుబాబు పాల్గొన్నారు.

## ఘనంగా నంది దేవుడి పండుగ

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 01:( ప్రభాతవార్త:)**



మూడేళ్లకొమారు జరిగే నంది దేవుడు పండుగ కోసంగి గ్రామంలో ఘనంగా జరిగింది. గిరిజన సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్న నంది దేవుడు పండుగకు గిరిజనులు భారీగా తరలివచ్చారు. గిరిజన ఆచార సాంప్రదాయల నడుమ నిష్టతగా గిరిజనులు పండుగను జరుపుకోవడం తరతరాలుగా ఆనావయితిగా వస్తోంది. ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల గిరిజన ప్రజానిక పూజలతో నిర్వహించే పండుగకు ప్రత్యేక సంతరించుంది. చుట్టు పక్కల గ్రామాల గిరిజనులతో కోసంగిలో పండుగ వాతరణం నెలకొంది. రెండో రోజు జరిగిన పండుగలో గిరిజన సంప్రదాయ నృత్యం థింసాతో గిరిజనులు పండుగను ఘనంగా స్థానిక సర్పంచ్ వెంకట్రావు నేతృత్వంలో పండుగలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## 2,100 మేకలు గొర్రెలకు వైద్య సేవలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో ప్రభుత్వ పశువైద్య శిభిరాలు 31తేదీతో ముగిసాయని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా. తరుణ్ కుమార్ తెలిపారు. 19 పంచాయితీ కేంద్రాల్లో జరిగిన పశువైద్య శిభిరాల్లో 1,100 గొర్రెలకు మాసూచి వ్యాధి సోకకుండా టీకాలు వేయడం జరిగిందని అన్నారు. 1,000 మేకలు, గొర్రెలల్లో వచ్చే నట్టల నివారణకు మందులు వేశామన్నారు. తెలుపు, నల్ల జాతి పశువులు, కోళ్లకు కూడా వైద్య సేవలను అందించినట్లు వివరించారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు ఒక టీమ్ కు పర్యవేక్షణ విధులను నిర్వహించిన్నట్లు తెలిపారు. ప్రతీ రైతు పశువులు బీమాను చేయించుకోవాలని అన్నారు. 19 పశు వైద్య శిభిరాల వద్ద 12 మంది సచివాలయ సహాయకులు వైద్యసేవలను అందించారని డా. తరుణ్ కుమార్ అన్నారు.

## కింద్ర.. కాకరపాడు రోజూ రెండుసార్లు బస్సు సర్వీసులు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**




ఏలేశ్వరం నుండి లబ్బర్తి మీదుగా కాకరపాడు వరకూ బస్సు సర్వీసులు ఆదివారం నుండి ప్రతీ రోజూ రెండు సార్లను కొనసాగిస్తున్నట్లు ఏలేశ్వరం డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు ఏలేశ్వరం డిపోలో బయలు దేరి లబ్బర్తి, కింద్ర మీదుగా కాకరపాడు చేరుకొని అక్కడ నుండి రాజవొమ్మంగి మీదుగా ప్రత్తిపాడు, సామర్లకోట వెళుతుందన్నారు. మరలా సామర్లకోట నుండి అదే రూటులో రెండోసారి 4 గంటలకు ఏలేశ్వరం డిపోలో బయలు దేరుతుందన్నారు. ప్రతీరోజు ఏలేశ్వరం డిపో నుండి ఉదయం 7 గం., సాయంత్రం 4 గం. లకు బస్సు సర్వీసులు ఉన్నాయన్నారు. మారుమూల గ్రామాల వారికి నర్సీపట్నం, విశాఖ పట్నం వెళ్ళడానికి ఈ బస్సు సర్వీసు ఉపయోగపడుతుందని మేనేజర్ అన్నారు.

## మొల్లిమెట్లలో వనమూలికా వైద్య కేంద్రం శంకుస్థాపన

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం లబ్బర్తి పంచాయితీ మొల్లిమెట్ల గ్రామంలో 31 తేదీ శనివారం లయ సంస్థ తోబీసా ఆధ్వర్యంలో వనమూలికా వైద్య కేంద్రం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో తోబీసా మాట్లాడుతూ అనేక వ్యాదులు నుండి కాపాడుకోవడం కోసం వనమూలికలను కాపాడుకోవాలని అన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను వివరించారు. జర్మనీ దేశస్తులు కార్యక్రమానికి వచ్చారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, గంపా నాగరాజు, వజ్రపు అప్పారావు, ఈపూరి రమణ, గుమ్మడి లోవప్రసాద్, అనేక గ్రామాల నుంచి యువత, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

## అరకలోయలో మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**- పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో వైసీపి కాలగర్భంలో కలిసిపోతుంది చైర్మన్ దొన్ను దొర**

**అరకులోయ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నాయకుడు మాజీమంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అరకులోయలో ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర నేతృత్వంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం అంబటి రాంబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు . ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు ఎలాంటి స్థానం లేదన్నారు. అంబటి రాంబాబు పిచ్చేక్కి మాట్లాడుతున్నారని, తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గురించి ఇస్తానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలో వైసిపి అభివృద్ధి సంక్షేమాన్ని మర్చిపోవడం వలనే ప్రజలు ఆ పార్టీకి 11 స్థానాలు ఇచ్చారని, భవిష్యత్తులో ఆ స్థానాలు కూడా రావని, వైసీపీ పార్టీ భవిష్యత్తులో కాలగర్భంలో కలిసిపోతుందని చైర్మన్ దొన్ను దొర అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతుందని చెప్పారు. ఎంతోమంది నిరుద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొరి బొరి లక్ష్మి, టిడిపి అరకు మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, పార్టీ డుంబ్రిగూడ మండల అధ్యక్షులు ఆనంద్, టిడిపి నాయకులు వెంకట్, నాగరాజు, ఆనంద్, మోహన్ దాస్, వార్డు సభ్యులు త్రినాథ్, మహిళ నాయకులు ద్రౌపతి, నూక రత్నం, జనసేన పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి చిరంజీవి, సమర్ధి రఘునాథ్, బిజెపి ఏఎస్ఆర్ జిల్లా విజిలెన్స్ సభ్యులు వంతల దేవదాసు, రాం చందర్ తదితరులు పాల్గొన్నారు.

## పొదల్లో దొరికిన పసిబిడ్డ కేసును చేదించిన చింతూరు పోలీసులు.

**చింతూరు ఫిబ్రవరి 1 ప్రభాత వార్త**



గత నెల 23 న కల్లేరు వద్ద పోదల్లో దొరికిన మగ శిశువు కేసును ఆదివారం చింతూరు పోలీసులు చేదించారు. ఆ పసి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి స్వగ్రామం ఒరిస్సా లోని మల్కానిగిరి జిల్లా దయల్తాంగ్ గా గుర్తించారు. ఆటో డ్రైవర్స్ ఇచ్చిన సమాచారం తో కూపి లాగిన పోలీసులు వారిని ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో స్టేషన్ కు పిలిచి కౌన్సీలింగ్ ఇచ్చారు. దాంతో పసిబిడ్డ కేసు సుఖాంతం అయింది.

## నిజమైన పేదవారికి సహాయం చేయడమే అసలైన మానవత్వం

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**



కష్టాల్లో ఉన్న నిజమైన పేదవారికి సహాయం చేయడమే అసలైన మానవత్వం అవుతుందని, ఎంపిపి కారం లక్ష్మి అన్నారు. ఆదివారం మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోగల సోడేరుపాడు గ్రామంలో, తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, వైరా పట్టణానికి చెందిన సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వారు, ఎంపిపి లక్ష్మి చేతుల మీదుగా గిరిజనులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. సుమారు 200 కిమీ దూరంలోని వైరా పట్టణం నుండి, పేద గిరిజనులకు దుస్తులు పంపిణీ చేయటానికి అత్యంత మారుమూల గిరిజన గ్రామానికి రావటం అభినందనీయమన్నారు. సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి సభ్యుల ఆలోచనను ఆమె అభినందించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో, కనీసం రహదారి సౌకర్యంలేని మారుమూల గ్రామాల్లోని నిరుపేద గిరిజనులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే, వారు సహాయం చేసిన వారిని జీవితాంతం గుర్తించుకుంటారన్నారు. తమ సంపదలో నుండి కొంత పేద ప్రజలకు ఏదో ఒక రూపంలో సహాయం అందించాలని భావించేవారు, ఇటు వంటి నిరుపేదలను ఎంచుకొని సహాయం చేయాలని ఆమె సూచించారు. అటువంటి వారికి సహాయం చేయటం ద్వారా తాము చేసిన సహాయానికి మనస్సుకు తృప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాలవీదాస్, తల్లాడ ఎంపిఒ ఏనుగు.సురేష్ బాబు, ఆ సంస్థ ప్రతినిధి, బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు.సుమన్ బాబు, ప్రతినిధి శోభన్ బాబు, వి.ఆర్.పురం మండలం, శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం పోలవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పులి.సంతోష్ కుమార్, వి.ఆర్.పురం సీనియర్ పాత్రికేయులు ఎస్.కె.ఇబ్రహీం (వార్త), సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సోయం.చిన్నబాబు, ఆ పార్టీ మండల కమిటి సభ్యులు కారం.సుందరయ్య, సీనియర్ నాయకులు కుంజా.నాగిరెడ్డి, స్థానిక నాయకులు గొర్రె.రాజు, కుంజా.సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## దూషణల రాజకీయాలు ఖండనీయం

**- అంబటి వ్యాఖ్యలకు మద్దతిచ్చిన జగన్, బొత్సలపై రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీవ్ర విమర్శలు**

**పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలోని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో కిడారీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వ్యక్తిగత దూషణలకు దిగడం రాష్ట్ర రాజకీయ సంస్కృతిని దిగజార్చే చర్య అని తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబు చేసిన దూషణాత్మక వ్యాఖ్యలు ప్రజలు వినడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని, ప్రజా జీవితంలో ఉన్న నాయకులు ఇలాంటి భాష ఉపయోగించడం అస్సలు సమంజసం కాదని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు శాసనసభ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తప్పు సందేశం ఇస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై చర్చించాల్సిన సమయంలో వ్యక్తిగత దూషణలను సమర్థించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఇలాంటి దూషణల రాజకీయాలు చేయడం వల్లే ప్రజలు తగిన తీర్పు ఇచ్చి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి వైఖరి కొనసాగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మరింత కఠినంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాజకీయాల్లో మర్యాద, సంస్కారం, బాధ్యత ఉండాలని, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి దూషణల రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే అసలు లక్ష్యంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, దారెలా సర్పంచ్ పాండు రంగ స్వామి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ సర్పంచ్ వాసుదేవ్, టీడీపీ నాయకులు త్రినాథ్, అచ్చిబాబు, మల్లేష్, రామారావు, తదితరులు ఉన్నారు.

## కూటమి పాలనలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యం..

**- రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషాదేవి**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షేమాలతో పాటు సంస్కృతి సంప్రదాయాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరకు చలి ఉత్సవాలు ముగింపు రోజైన ఆదివారం రాష్ట్ర గిరిజన శాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి వారసత్వ సంపద లాంటిదన్నారు. అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఆర్ట్, క్రాఫ్ట్ ప్రదర్శన, ప్రముఖ పద్మాపురం గార్డెన్ వారు నిర్వహించిన పూల ప్రదర్శన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆసక్తికరంగా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఏ. ఎస్.దినేశ్ కుమార్, సంయుక్త కలెక్టర్ శ్రీ పూజ పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ మండల విభాగాల నూతన సారదులు వీరే..

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల వైస్సార్సీపీ వివిధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఉత్వర్థులను జారీ చేసింది. రాజవొమ్మంగి మండల యువజన అధ్యక్షులుగా రాజవొమ్మంగి మండల కేంద్రానికి చెందిన నాగులపల్లి కుశరాజుకు నాలుగోసారి అవకాశం వచ్చింది. మహిళ విభాగం అధ్యక్షురాలుగా పప్పుల పైడమ్మ, మండల రైతు విభాగం ముప్పన సుదర్శన కుమార్, మండల బీసీ సెల్ మంతెన ముసలయ్య, ఎస్సీ సెల్ ముల్లారపు ఏసుబాబు, ఎస్టీ సెల్ ఈక శ్రీను, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ ఇమ్రాన్ బాయి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ బొడ్డు విజయ బాబు, స్టూడెంట్ వింగ్ నేతల విజయరాజు, పంచాయతీ వింగ్స్ సవిరాల చంద్రుడు(సర్పంచ్, గడుఓకుర్తి), ఆర్టిఐ వింగ్ కలువపల్లి రాంబాబు, గ్రీవెన్స్ సెల్ కూండ్రు అర్జున్, వాణిజ్య విభాగం మాడా మల్లికార్జునరావు, వీవర్స్ వింగ్ శేషగిరి, అంగన్వాడీ వింగ్ ఆవూరి రాజేశ్వరి, కల్చరల్ వింగ్ సుండ్రు లోవ లక్ష్మీ, సోషల్ మీడియా వింగ్ కొప్పిశెట్టి దుర్గ బాబు, దివ్యాంగుల విభాగం నూకరాజు, వాలంటీర్స్ వింగ్ జుర్రా బంగారాజు, ఐటీ వింగ్ సువర్ణ ప్రసాద్, ఇంటలెక్చువల్ ఫోరం కన్నబాబు, బూత్ కమిటీస్ అడపా కామేశ్వరరావు, పబ్లిసిటీ వింగ్ జుర్రా జాన్ బాబు, డాక్టర్స్ వింగ్ కంచిపెట్టి రాణి మహేశ్వరి, వైయస్సార్ టియుసి పల్లి రామకృష్ణలు నియమించబడ్డారు.

## ఐక్యతతోనే హక్కుల సాధ్యం..! ఏపీఎన్జీజీవో అధ్యక్షులు పాత్రుడు

**పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీ ఎన్జీ జీవో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం పాడేరు ఎన్జీవో హోం లో జిల్లా అధ్యక్షులు ఎల్ .ఆర్ .బి పాత్రుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు పాత్రుడు మాట్లాడుతూ ఏపీ ఎన్జీ జీవో సంఘానికి రాష్ట్రస్థాయిలో బలమైన నాయకత్వం తోనే అన్నింటినీ సాధించుకోవచ్చునీ ఆయన అన్నారు. త్వరలో జరగనున్న సంఘం రాష్ట్ర ఎన్నికలలో అధ్యక్ష కార్యదర్శులుగా విద్యాసాగర్,డి.వి. రమణ ప్యానల్ కు మద్దతునిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశామని జిల్లా అధ్యక్షులు పాత్రుడు అన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్ .సంజీవ రాజు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ లో అల్లూరి సీతారామరాజు జిల్లాను జూన్ 2 లో చేర్చియున్నారనీ కావున ఉద్యోగులు మరియు స్థానిక యువత కోరికపై ఈ జిల్లాను జోన్ 1 లోనే కొనసాగించాలని అయన కోరారు. గిరిజన ప్రాంతంలో పనిచేస్తూ బదిలీ అయిన ఉద్యోగులకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా రిలీవ్ చేయాలని ఆయన కోరారు. అలాగే గిరిజన ప్రాంతంలో వివిధ శాఖల పనితీరుపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా చేస్తున్నటువంటి సర్వే వల్ల వస్తున్నటువంటి నెగటివ్ రిపోర్టు ఆధారంగా ఉన్నతాధికారులు ఉద్యోగులపై తీసుకున్నటువంటి చర్యలు గురించి పునర్ సమీక్షంచాలన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రజల యొక్క అవగాహన మొబైల్ ఫోన్లో ఉపయోగంలో వారికి ఉన్న అవగాహన వంటి కారణాలు అన్నింటిని పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ సంఘం తీర్మానించాలన్నారు. రాబోయే రోజులలో గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని ఉద్యోగ సంఘాలతో కలిసి ఉద్యోగుల సంక్షేమంపై వారి యొక్క హక్కుల సాధన కొరకు ఏపీ ఎన్జీ జీవో సంఘం ప్రయత్నం చేస్తుందని చింతపల్లి యూనిట్ అధ్యక్షులు బి.చిట్టిబాబు, అన్నారు. ఈ కార్యవర్గ సమావేశానికి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గుల్లేలి సింహాద్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్,కె. సుబ్రహ్మణ్యం,పాడేరు యూనిట్ అధ్యక్షులు, బి.చిట్టిబాబు, చింతపల్లి యూనిట్ అధ్యక్షులు, మజ్జి భద్రయ్య, అరకు యూనిట్ అధ్యక్షులు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న సమారాధన

**పాడేరు,పిబ్రవరీ1, ప్రభాతవార్త**

పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ,గబలంగి శంకర్రావు, కిల్లు చంద్రమోహన్, కొణతాల సతీష్, లకే రత్నబాయ్, పలాసి రమణమ్మ, కూర రాము , జంపరంగీ సత్తిబాబు, మోద స్వరూప, అమ్మవారి సేవకులు సచివాలయ సిబ్బంది గొల్లూరి సదానంద్, తిరుపతి, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో ఘనంగా అడవిరాజుల బాబు పండుగ

**అడ్డతీగల , ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



పైడిపుట్ట గ్రామంలో లక్ష్మీ గణపతి మోటార్ యూనియన్ ప్రెసిడెంట్ మాన్ శీను ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా అడవిరాజులబాబు పండుగ నిర్వహించినారు ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా డి.టి.ఓ ఆర్. రాజేష్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసినారు వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్య పేట గ్రామంలో ముందుగా అడవిరాజులు ఆలయం వద్ద ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మరుసటి రోజునుండి గిరిజన ప్రాంతంలో అడవిరాజులు బాబులు పండుగలను చేస్తారు. ప్రతీ ఇంటి వద్ద పసుపు, కుంకుమ, పళ్ళు, ఫలహారాలను వారు తెచ్చిన బుట్టల్లో వేసి పూజలను చేస్తారు. సాయంత్రం వరకూ ఇలా చేస్తారు. ఒక చెట్టు వద్ద పసుపు కుంకుమ జల్లి వెదురుతో బాణాలు చేసి అరటి పళ్ళు కొబ్బరికాయ, వండిన వంటకాలు నైవేద్యంగా పెట్టి మొక్కులను చెల్లించుకొని వారి వారి వాహనాలు ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఉండాలని వాహనదారులు దేవున్ని కోరుకుంటారు అలాగనే గిరిజన గ్రామాల్లో అడవి రాజులుబాబు పండక్కి ఒక ప్రాముఖ్యత ఉంది ప్రతీ రైతు వారి పొలాల్లో అడవి రాజులు పండుగలను చేసుకొంటారు. గిరిజన ఆచార పండుగల్లో అడవిరాజులు పండుగ ప్రధానంగా చెప్పవచ్చు. పండుగ లో పురుషులు మాత్రమే పాల్గొంటారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల నాలుగున గిరిజన ఉద్యోగుల సంఘం మండల బాడీ ఎన్నికలు

**ముంచంగిపుట్టు, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల గిరిజన ఉద్యోగుల సంఘం మండల బాడీ ఎన్నికలు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా బాడీ ఆదేశాల మేరకు ఈనెల ఫిబ్రవరి 4వ తారీఖు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు మండల కేంద్రంలో గల ఆదివాసీ విద్యా ఫౌండేషన్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. మాలయ్య,మరియు గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ అన్ని శాఖల గిరిజన ఉద్యోగులు అంతా తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.

## గంజాయి మహమ్మారి నుండి యువతను కాపాడుకుందాం

**అడ్డతీగల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



యువత భవిష్యత్తును చిదిమేస్తున్న గంజాయి మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) పిలుపునిచ్చింది. యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా, ఆదివారం అడ్డతీగల మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల మరియు ఏపీ టీ డబ్ల్యూ ఆర్ పాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. గాంధీ రెడ్డి, కె.వి. రాఘవులు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన ఆరోగ్యాన్ని, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఆరోగ్యం పాడు చేసుకోవడమే కాకుండా, మత్తులో పడి సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని వారు హెచ్చరించారు. గంజాయి, మద్యపానం వంటి దుర్వ్యసనాలను తరిమికొట్టే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది అని విద్యార్థులు తమ స్నేహితులకు, గ్రామాల్లోని యువతకు గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి అని వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన, నేరరహిత సమాజం సాధ్యమవుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నేతలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి గుల్లు ఏక్‌నాథ్‌కు వైఎస్సార్సీపీ యువజన అధ్యక్ష బాధ్యత



రామభద్రపురం,ప్రభాతవార్త

విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గం పరిధిలోని రామభద్రపురం మండలంలో వైఎస్సార్సీపీ పార్టీ యువజన అధ్యక్షుడిగా పత్తి గుల్లు ఏక్‌నాథ్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం నుంచి అధికారిక ఆదేశాలు వెలువడ్డాయి. పార్టీ బలోపేతం, యువతను సంఘటితం చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పత్తి గుల్లు ఏక్‌నాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా పార్టీ అధ్యక్షుడు చిన్న శ్రీను, స్థానిక మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వల్లే ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు.భవిష్యత్తులో పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను యువతలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, మండలంలో వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఏక్‌నాథ్ తెలిపారు. మండలంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## ముగిసిన తోటపల్లి కళ్యాణ మహోత్సవములు



గరుగుబిల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానములు-తోటపల్లి గ్రామం ఘనముగా ముగిసిన శ్రీ స్వామి వార వార్షిక కళ్యాణ మహోత్సవములు. శ్రీ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవములలో భాగముగా శ్రీ స్వామి వారికి పవిత్ర నాగావళి నది యందు అశేష భక్త జనంతో శ్రీ చక్ర తీర్థ స్నానం నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామి వారికి విశేష హోమములు నిర్వహించబడింది.. తదుపరి శ్రీ స్వామి వారి తిరువీధి మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది.. తదుపరి అశేష భక్త జన కోలాహలం మధ్య శ్రీ స్వామి వారికి శ్రీ చక్ర తీర్థ స్నానం అత్యంత ఘనముగా నిర్వహించబడింది. భక్తులకు ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమం టి.టి.డి.యస్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది..శ్రీ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవములు ఇంత ఘనముగా నిర్వహించడానికి సహకరించిన వారందరికి పత్రికా ప్రకటన ద్వారా కృతజ్ఞతలు చైర్మన్ ఎం ఫకీర్ నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి బి శ్రీనివాసరావు, ధర్మ కర్తల మండల సభ్యులు తెలిపారు.

## తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



గరుగుబిల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలంలో రెండవ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాఘ శుద్ధ భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ మహోత్సవ కార్యక్రమానికి కురుపాం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తమ దంపతులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణాన్ని కన్నుల పండుగగా వీక్షించిన ఎమ్మెల్యే భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎమ్మెల్యే గారు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ అంబటి రాంబాబు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనంజయరావు గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ అక్కేన మధుసూదన్ రావు, గరుగుబిల్లి మండల కన్వీనర్ మరడాన నారాయణ స్వామి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అశేష భక్తజన వాహిని పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పుణ్యఫలం పొందారు.

## 10వ తరగతి ఫలితాల్లో శత శాతం సాధించాలి.. హెచ్, డబ్ల్యు ఓ. సత్యనారాయణ



చీపురుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాత వార్త

వసతి గృహములో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు రానున్న పరీక్షల్లో శత శాతం ఫలితాలను సాధించాలని చీపురుపల్లి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఆర్ సత్యనారాయణ కోరారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వసతి గృహ ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడుతూ వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థుల బాగోగులపైన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడించారు. అదేవిధంగా అమలు జరుగుతున్న మెనూపైన కూడా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. వసతి గృహంలో ప్రత్యేక తరగతులను నిర్వహించి 10వ తరగతి ఫలితాల కొరకు కృషి జరుపుతున్నామన్నారు. వసత గృహ అభివృద్ధి పనుల పైన విద్యార్థులు తల్లిదండ్రులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన కోరారు. విద్యార్థుల భద్రత దృశ్య వసతి గృహం ప్రాంగణం చుట్టూ అధికారుల ఆదేశాలతో ప్రహరీ గోడను కూడా నిర్మించడం జరిగిందని ఆయన వివరించారు అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు వసతి గృహ సిబ్బందిపాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో రోష్ణకు ద్వితీయ బహుమతి



నెల్లిమర్ల, ఫిబ్రవరీ 1 ప్రభాతవార్త

విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామానికి చెందిన తాలాడ రోష్ణ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సాధించింది. పోటీల ముగింపు కార్యక్రమంలో ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ డా. కృష్ణారెడ్డి చేతుల మీదుగా రోష్ణ, తన తండ్రి తాలాడ సత్యనారాయణతో కలిసి అవార్డ్ ను, ప్రశంస పత్రాన్ని స్వీకరించింది. మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న రోష్ణ మండల జిల్లా స్థాయి స్పెల్ బి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఆ పోటీల్లోనూ రాణించింది. రాష్ట్రస్థాయి బహుమతిని సాధించిన రోష్ణకు గ్రామ పెద్దలు నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఏఎంసి డైరెక్టర్ ఎం. ఎం. నాయుడు, కౌన్సిలర్ ఆవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, నల్లి శ్రీను తుమ్ము నారాయణమూర్తి, టిడిపి, జనసేన, వైసిపి నాయకులు వివిధ స్వచ్ఛంద సంస్థలు, సతివాడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మలత, యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాదరావు,ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామ కమిటీల ఏర్పాటు కోసం రచ్చబండ కార్యక్రమం..మాజీ ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట,ఫిబ్రవరి1,ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు గ్రామ కమిటీల ఏర్పాటు కోసం రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైసీపీ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. ఆదివారం ఎస్.కోటలోని సచివాలయం-3 పరిధిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం వలన ప్రజల యొక్క సమస్యలు తెలుస్తాయని ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 20నెలలు కావస్తున్నా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని ఎన్నికల్లో లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారని ఆయన ఆరోపించారు.అనంతరం గ్రామ కమిటీలను అలాగే గ్రామ అనుబంధ కమీటీల నియమాలను కార్యకర్తలు,ప్రజలు చేతులు ఎత్తే పద్ధతి ద్వారా కమిటీలు నియమించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మీ, రాష్ట్ర మాజీ ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,వైస్ ఎంపీపీ పి.వెంకటరమణ, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు ఎం.కుమార్,నాయకులు జగదీష్, అప్పారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు అంబటి రాంబాబు పతనానికి నాంది

### టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అంబటి రాంబాబు పతనానికి నాంది అని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి వ్యాఖ్యానించారు. నెల్లిమర్లలో ఆమె ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మాజీమంత్రి అంబటి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, కానీ మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనదని వనజాక్షి పేర్కొన్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి "బూతు పురాణం" అందుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని అన్నారు..అంబటి రాంబాబు వాడిన పదజాలం కేవలం రాజకీయ విమర్శ మాత్రమే కాదని, అది వ్యక్తిగత దూషణ అసభ్యతతో, సంస్కారహీనమైన భాషతో కూడుకున్నదని వనజాక్షి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తెలుగు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉందన్నారు.ముఖ్యమంత్రి అనే వ్యక్తి ఒక పార్టీకి మాత్రమే కాకుండా, రాష్ట్రం మొత్తానికి ప్రతినిధి అని. అటువంటి గౌరవమైన పదవిలో ఉన్న వ్యక్తిపై బహిరంగంగా బూతులు మాట్లాడటం వ్యవస్థలను అగౌరవపరచడమేనని పేర్కొన్నారు. అంబటి కి అధికార మదం ఇంకా దిగినట్టు లేదని ఆమె విమర్శించారు. ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పినా వారే అధికారంలో ఉన్నారేమో అనే విధంగా కొందరు వైసీపీ నేతలు ఇంకా ప్రవర్తిస్తూ ఉన్నారని వనజాక్షి ఆరోపించారు .ప్రజల మధ్య విద్వేషాలను ప్రేరేపించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరమన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణిని అరికట్టాలంటే, ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు.రాజకీయ నాయకులు మాట్లాడే ప్రతి మాట సమాజంపై ప్రభావం చూపుతుందన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా, భాషలో హుందాతనం పాటించడం కనీస ధర్మమని ఈ విషయం అంబటి రాంబాబు తెలుసుకోవాలని ఆమె హితవు పలికారు.

## అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకో



పార్వతీపురం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:

సంబరాల రాంబాబు.. ఆంబోతు రాంబాబు.. నీ పని సరి అంటూ వైసీపీ నేత అంబటి రాంబాబు తీరు పై స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని మండిపడ్డరు. చంద్రబాబు అంటేనే రాష్ట్ర ప్రజల గౌరవానికి, హుందాతనానికి ప్రతీక అని అన్నారు. అయనపై అవాకులు చావాకులు పేలితే సహించేది లేదని అన్నారు. పాలన అంటే ఆంబోతులా గెంతులేయడం కాదు ప్రజలకు సేవ చేయాలని తెలుసుకోవాలని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే రాజకీయ భవిష్యత్ ఉండదుని హెచ్చరించారు. అంబటి రాంబాబు చంద్రబాబు చరిత్ర తెలుసుకుని మాట్లాడలని హితవు పలికారు. మా మంచితనాన్ని అలుసుగా తీసుకొని మీరు రెచ్చిపోయి ఇంట్లో దాక్కొని మాట్లాడటం సరికాదని అన్నారు. గూండా రాజకీయాలు చేసింది మీ వైసిపియే అని అన్నారు. ప్రజల రక్షణ తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని అన్నారు. ప్రజాసంక్షేమం ఎంత ముఖ్యమో శాంతి భద్రతలు పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి ఈ విషయం లో నిబద్ధతతో వున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని అడ్డుకుంటామంటే మా నాయకులు, కార్యకర్తల విశ్వరూపం చూస్తారని హెచ్చరించారు. రాజకీయాల్లో విమర్శలుంటాయి కానీ బూతులు వుండకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు డీవీఎల్ విద్యార్థి..

శృంగవరపుకోట,జనవరి1, ప్రభాతవార్త..



రాష్ట్ర స్థాయి పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలకు మండలంలోని భవానీ నగర్ లో డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో ఎనిమిదివ తరగతి చదువుతున్న ఎ.లోకేష్ ఎంపికయ్యాడు.ఇటీవల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగిన ఎంపిక పోటీల్లో లోకేష్ మంచి ప్రతిభను కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు.ఈనెల 7,8,9 తేదీల్లో విశాఖలో జరగనున్న రాష్ట్ర స్థాయి పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో లోకేష్ పాల్గొననున్నాడు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన లోకేష్ కు స్కూల్ యాజమాన్యం డాక్టర్ పి.వరలక్ష్మి, రాజేంద్రప్రసాద్,స్కూల్ ప్రిన్సిపాల్ జానకీ దేవి,స్కూల్ వ్యాయమ ఉపాధ్యాయులు జి.రాము,పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పై అసభ్య వ్యాఖ్యలను ఖండించిన విప్ జగదీశ్వరి



కురుపాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్య, అవమానకర వ్యాఖ్యలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ప్రపంచం మొత్తం గౌరవించే నాయకుడు, భారతదేశంలోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకులలో ఒకరైన నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్న ఈ తరుణంలో, వైఎస్ఆర్సీపీ పార్టీకి చెందిన కొందరు నాయకుల ముఖ్యంగా అంబటి రాంబాబు అసభ్య పదజాలంతో, సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడడం అత్యంత దురదృష్టకరమని ఆమె అన్నారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు సమాజంలో విభేదాలను పెంచడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు, శాంతిభద్రతలకు తీవ్ర హానిని కలిగిస్తాయని హెచ్చరించారు. ప్రజాజీవితంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కాబట్టి, ముఖ్యమంత్రి పై అసభ్య వ్యాఖ్యలు చేసిన సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ డిమాండ్ చేశారు.

## పాచిపెంట జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం సస్పెన్షన్ : డిప్యూటీ డీ.ఈ.వో రాజకుమార్ వెల్లడి

పాచిపెంట,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట, జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీరావు ఆకస్మికంగా సందర్శించారు. పాఠ శాలలో అవకతవకలు, విధుల పట్ల నిర్లక్ష్యం గుర్తించి ఆ మేరకు స్థానిక హైస్కూల్ హెచ్ఎంబి ఈశ్వరరావును జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు సస్పెండ్ చేసినట్లు డిప్యూటీ డీఈవో రాజకుమార్ శర్వాణి ద్వారా ప్రభాత వార్తకి తెలియజేశారు. తనిఖీ సమయంలో క్రిందిఅమలవుతున్న ప్రతిష్టాత్మక ముస్తాబు కార్యక్రమం పాఠశాలలో సక్రమంగా అమలు కాకపోవడం పాఠశాల ముస్తాబు, తరగతి గదుల శుభ్రత, ఆకర్షణీయతపై ఉన్నతాధికారులు సూచనలను పాటించక పోవడం, తరగతి గదుల్లో ఉపయోగించదగిన పాత ఫర్నిచర్‌ను బయటకు వేసి నిరుపయోగంగా చేయడం వలన ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగంమరుగుదొడ్లు సరిగా నిర్వహించకపోవడం వలన దుర్గంధం వెలువడి, విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమైన పరిస్థితి ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్వహణకు అవసరమైన సామగ్రిని సరఫరా చేసినప్పటికీ, వాటిని వినియోగించకుండా నిర్లక్ష్యంగా,పాఠశాల ఆవరణ మొత్తం ఎండిన ఆకులతో కనిపించడం పలు అంశాలు అలాగే 2023-24 సంవత్సరంలో సరఫరా చేసిన ఐఎఫ్‌బీలు ఉప యోగించ కుండా పలు అంశాలను జిల్లా విద్యాశాఖ అధికారి గుర్తించారని, హెచ్ఎం పై దర్యాప్తు అయ్యేవరకు తాత్కాలికంగా హెచ్ఎంను సస్పెన్షన్ చేసినట్లు ఆదేశాలు జారీ అయ్యావని డిప్యూటీ డీఈవో తెలిపారు.

## కాపునేతలను అంతమొందించడమే చంద్రబాబు లక్ష్యం.. వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి

చీపురుపల్లి ఫిబ్రవరి 1ప్రభాత వార్త



రాష్ట్రంలో కాపు నేతలను అంతం అందించడమే ప్రధాన లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఆదివారం చీపురుపల్లి పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, లోకేష్ సూచనలు ప్రకారమే మాజీ మంత్రి కాపునేత అంబటి రాంబాబు మీద హత్యాప్రయత్నం, జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే వారిని రెడ్బుక్ రాజ్యాంగంతో అంతమొందించడానికి ప్రణాళికలు చేసుకున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తుందని ఆయన ఆరోపించారు. బీహార్ రాష్ట్రం కంటే దారుణంగా దాడులు జరపడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద హత్యాయత్నాలు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ కూటమి పాలకులు పరిపాలన కొనసాగించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి పాలకుల భయానక పాలన కారణంగా ప్రజలు రోడ్ల పైన తిరగడానికి భయపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపైన కూటమి పాలకులు కక్షగట్టి మరి దాడులు జరుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంస పాలన పట్ల ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని ఆయన కోరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్ధన్, ఎంవిఎస్ఎన్ రాజు, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, రాంకీ, పాల్గొన్నారు.

## శ్రీరాం పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గరివిడి ఫిబ్రవరి,1 ప్రభాత వార్త



నలభై ఏళ్ల క్రితం కలసి చదువుకున్న వారంతా తాము విద్యాభ్యాసం చేసిన చదువుల తల్లి బడి ఒడిలో ఒడిగిపోయారు . ఒకరిని ఒకరు కలుసుకొని ఆనంద పరవశులయ్యారు. ఆప్యాయతలు పంచుకొని కొత్త అనుభూతులను పొందారు. ఏరా, ఏమే అంటూ వారు పలుకరించుకొని తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. తాము చదివిన బడి ప్రాంగణాన్ని చూసి పులకించి పోయారు. 1985 వ సంవత్సరంలో శ్రీరాం ఉన్నత పాఠశాల లో విద్యాభ్యాసం చేసిన 110 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం అదే వేదికగా కలుసుకొని గత మదురస్మృతులను నెమరువేసుకున్నారు. ఆట పాటలతో ఆనందాన్ని పొందారు. ఆప్యాయతలు పంచుకొని పరవశించి పోయారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక లో ఉప్పు శ్రీను,వాకాడ శ్రీను, కంబాల శివ, రాంభట్ల జ్యోతి, బొంతా శ్రీను, ఆదినారాయణ, పక్కి శ్రీను,అల్లం కనకేశ్వర రావు, బుద్ధరాజు, వాసు, రాజప్పడు పూర్వ విద్యార్థులు కలసుకొని ఆనందాన్ని పంచుకున్నారు.

## నిర్మలమ్మది ప్రజల బడ్జెట్.. జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం, ఫిబ్రవరి 1 ((ప్రభాతవార్త ప్రతినిధి



ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి సముచిత స్థానం కల్పించారన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింబించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసింద న్నారు. జాతీయ సౌభాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 3,300 కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించడం హర్షణీయమన్నారు. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విదానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించిందని, వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉందన్నారు. 2047 వికసిత్ భారత్ డెవలప్డ్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. పర్యాటకానికి, హాస్పిటాలిటికి కూడా ప్రాధాన్యం ఇచ్చారని, మన రాష్ట్రంలో అరకులో టూరిజం పెరగడానికి ఇది దోహదం చేస్తుందని అన్నారు. కొబ్బరి, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతమిచ్చేలా చర్యలు ఉన్నాయన్నారు. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టారని తెలిపారు. దీని వల్ల పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## అంబటి వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది.. ఏపీ మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారురాజు



భోగాపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసీపీ నాయకుడు, మాజీమంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగారాజు తీవ్రంగా ఖండించారు. మండలంలోని పోలిపల్లి గ్రామంలో తన స్వగృహం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంగారాజు మాట్లాడుతూ " ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యం సిగ్గ పడేలా ఉందన్నారు.ఎగ్గ సిగ్గలు వదిలి దుర్భాషలతో ఒక మహానేతని నోరు పారేసుకోవడం ప్రపంచం సిగ్గుపడేటట్లు ఉన్నాయన్నారు. ఆయన వ్యాఖ్యలను బట్టి అంబటి రాంబాబును రాష్ట్రము నుండి తరిమి కొట్టాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. స్వంత కుటుంబీకులు సైతం అంబటి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తున్న పరిస్థితి ఉందని బంగారాజు వివరించారు. క్రమశిక్షణతో కూడిన వ్యక్తి, పాలనాదక్షుడు అయిన చంద్రబాబునాయుడు ఎప్పుడు ఇటు వంటి మాటలు మాట్లాడలేదని అన్నారు. గతంలో వైసిపి ఆదినాయకుడిని సైకో అన్నందుకే మావాళ్ళకి కోపం రాదా అని అప్పట్లో వైసీపీ శ్రేణులు విరుచుకుపడ్డారని, మరి ఇప్పుడు తమ నాయకుడు చంద్రబాబును నీచంగా నీతిమాలిన మాటలు మాట్లాడినందుకు కోపం రాకుండా ఉంటుందా" అని బంగారు రాజు ప్రశ్నించారు.

## పేదలకు చీరలు, నిత్యావసర సరుకులు పంపిణీ

గజపతినగరం, ఫిబ్రవరి 1 ((ప్రభాతవార్త)



మండలంలోని ఎం.గుమడాశీ గ్రామంలో విజయనగరానికి చెందిన అమ్మ సేవా సొసైటీ ఆధ్వర్యంలో 80 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు, చీరలు ఆదివారం పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు ఎన్. ఝాన్సీ లక్ష్మీబాయి చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎన్.సాంబశివరావు, సీతా మహాలక్ష్మి, సూర్యనారాయణ మాస్టర్, పాల్గొన్నారు.

## రహదారి సమస్యను పరిష్కరించాలని రైల్వే డిఆర్ఎమ్‌కు వినతి పత్రం...



కొత్తవలస ఫిబ్రవరి 1 ((ప్రభాతవార్త)

కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలో సాయి నగర్ కాలనీ రైల్వే కాలనీ కు ఆనుకొని ఉన్నందున దశాబ్దాలుగా రైల్వే స్థలం గుండా రాకపోకలు సాగిస్తున్నారు ఈ కాలనీవాసులకు మరో ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడం రైల్వే కాలనీ రాకపోకలు సాగిస్తున్నారు. శనివారం అకస్మాత్తుగా రైల్వే అధికారులు రహదారిని మూసి వేసేందుకు ప్రయత్నించడంతో కాలనీవాసులు మాకు ప్రత్యామ్నాయ మార్గం లేదని రహదారిని మూసి వేయొద్దని అభ్యర్థిం చడంతో పై అధికారుల ఆదేశాల ప్రకారంగా మేము పనులు చేస్తున్నామని చెప్పడంతో ఆదివారం ఉదయం కొత్తవలస పర్యటనకు వచ్చిన డిఆర్ఎంకు సాయి నగర్ కాలనీ వాసులు పిడబ్ల్యూఐ కార్యాలయంలో కలిసి రహదారి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు ఇదే సమస్యపై 2017లో అప్పటి విశాఖ పార్లమెంట్ ఎంపీ కంభంపాటి హరిబాబు శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి రైల్వే అధికారులతో చర్చించి రహదారి సమస్య లేకుండా అప్పుడు పరిష్కరించిన మళ్లీ రైల్వే అధికారులు ఇప్పుడు తోవల మోసివేస్తామనడంతో సాయి నగర్ రహదారి సమస్య లేకుండా చూడాలని రైల్వే అధికారులకు వినతి పత్రం ఇచ్చారు

## రాష్ట్రంలో అరాచక పాలన

### మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య విమర్శ అంబటి" పై దాడి అమానుషం

గజపతినగరం, ఫిబ్రవరి 1 ((ప్రభాతవార్త)



రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందని మాజీ శాసనసభ్యులు, వైకాపా నేత బొత్స అప్పల నరస య్య విమర్శించారు. ఆదివారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ, ప్రశ్నించే గొంతుకని ఈ ప్రభుత్వం నొక్కేస్తుందని అన్నారు. అంబటి రాంబాబు పై దాడి అమానుష చర్యని పేర్కొన్నారు. అంబటి ఇంటి పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ,రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిబిఐ ఎంక్వయిరీలో తిరుపతి లడ్డూలో కల్తీ జరగలేదని తేలడంతో టిడిపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆ అక్కసుతోనే వైకాపా నాయకులు పై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు .ప్రజల్లో రోజురోజుకు కూటమి పాలన పట్ల వ్యతిరేకత ఎక్కువవుతుందన్నారు. ఇది తెలిసి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా అరాచకాలు, అలజడులు రాష్ట్రంలో సృష్టిస్తున్నారని అన్నారు. అధికారశీ కోసం చంద్రబాబు నాయుడు ఏమైనా చేస్తాడని, ఎంతకైనా తెగిస్తాడని విమర్శించారు. ఈ దాడులపై సమగ్ర కార్యాచరణ పై తమ పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. గవర్నర్ ను కలిసి రాష్ట్ర పరిస్థితలపై నివేదిక ఇస్తామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాల్సిన పరిస్థితిలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు , సర్పంచ్ కె. పైడుపునాయుడు, ఉజ్జూరు శ్రీను, కర్రీ లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నీ విజేత కల్లేపల్లి

లక్కవరపుకోట-ఫిబ్రవరి-1((ప్రభాతవార్త

మండలంలోని కల్లేపల్లి గ్రామంలో శ్రీ సదానందేశ్వర విజయకేశవ అభయ ఆంజనేయ స్వామివార్ల తీర్థమహోత్సవం సందర్భంగా పదిరోజులు పాటు నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కల్లేపల్లి నిలిచింది. మొత్తం 35 టీములు పాల్గొంటే అందులో మొదటి స్థానం కల్లేపల్లి,ద్వితీయ స్థానం కరిచిన్నయ్యపాలెం, మూడువ స్థానం కొత్తూరు జట్లు సంపాదించాయి. విజేతలకు నిర్వాహక కమిటీ పదివేలు, ఐదువేలు, మూడువేలు చప్పున నగదు బహుమతి అందజేసారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : ఏపిటీఎఫ్ నాయకులు

లక్క వరపు కోట ఫిబ్రవరి 1) ప్రభాత వార్త



రాష్ట్రములోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపిటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం వారు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలం నాయకులు ప్రతి పాఠశాలను సందర్శించి సహచర ఉపాధ్యులకు యూనియన్ కెలండర్ అందించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పి ఆర్ సి కమిటీ వేయాలి ఆని జడ్పీ పి ఎఫ్ ఖాతాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి ఆని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం కోసం కృషి చేయాలి ఆని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు మండల బాద్యులు పెంటపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని నెల్లిమర్ల ఎస్సై బి గణేష్ సూచించారు. మండలంలోని బొప్పడం గ్రామంలోని బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఎస్ఐ గణేష్ ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులను వారికి హాస్టల్లో అందించే ఆహారం, ఇతర సౌకర్యాలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశలో చక్కగా చదువుకొని వారి తల్లిదం డ్రులు కలలను నెరవేర్చాలని, ప్రధానంగా సెల్‌ఫోన్‌కు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలియపరిచారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు జోలికి ఎట్టి పరిస్థితులను వెళ్లకూడదని,హాస్టల్ నుంచి ఊళ్ళకి వెళ్ళేటప్పుడు లైసెన్స్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని ఆయన హెచ్చరించారు.

## కార్యకర్తలే వైకాపా బలం

గరివిడి ఫిబ్రవరి,1 ప్రభాత వార్త



కార్యకర్తలే వైకాపా బలం అని గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు అన్నారు. ఆదివారం మండలంలోని రేగటి అగ్రహారంలో నిర్వహించిన వైకాపా గ్రామ,అనుబంధ కమిటీలు ఏర్పాటు సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మీసాల మాట్లాడుతూ పార్టీ కి కార్యకర్తలు వెన్ను,దన్ను అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, డాక్టర్ బొత్స అనూష, యడ్ల అప్పారావు, కడుముల రాంబాబు, కొనిసి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త





## పిజిఆర్ఎస్ అర్జీలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు

### జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

వీరఘట్టం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్‌లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## రాజాం ఎఎంసి వైస్ చైర్మన్ లచ్చుభుక్త ధనలక్ష్మి, కృష్ణమూర్తి

### అంబటి రాంబాబు వ్యాఖ్యలు సిగ్గుచేటు - బేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందే...

రాజాం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు ఆయన సంస్కారహీనతకు పరాకాష్ఠ. ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి, వీధి రౌడీ కంటే హీనంగా మాట్లాడటం అత్యంత హేయం. విజనరీపై విమర్శలా?: నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగి, ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉన్న చంద్రబాబుపై ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేయడం సూర్యుడిపై ఉమ్మివేయడమే. గత ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పినా, వైసిపి నాయకుల డీఎన్ఏలో ఉన్న "బూతుల సంస్కృతి" మారలేదని నేటి ఘటన నిరూపిస్తోంది. మా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని చూసి తట్టుకోలేక, ప్రజల దృష్టి మరల్చడానికే అంబటి ఇలాంటి నీచమైన విమర్శలకు దిగుతున్నారు. అంబటి రాంబాబు, ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో, ప్రజా ఆగ్రహాన్ని మీరు చవిచూడాల్సి వస్తుంది.పోలీసు శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని దూషించినందుకు సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని రాజాం నియోజకవర్గ ఎఎంసి వైస్ చైర్మన్, మహిళా అధ్యక్షురాలు లచ్చుభుక్త ధనలక్ష్మి, కృష్ణమూర్తి అన్నారు.

## సొండిపూడి స్మశానవాటికకు, బోర్ వెల్ మంజూరు :

పలాస /మందస, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త



సొండిపూడి గ్రామ ఎస్.సి స్మశానవాటిక లో ఈ రోజు సర్పంచ్ శ్రీ నళిని శ్రీనివాస్ మరియు టీడీపీ అధ్యక్షులు మిష్క గణపతి, కన్వీనర్ బుసకల మురళీ గారు, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు అవ గానా ఈశ్వర్ రావు, మిష్క మోహన్, యానాది వాసు, రంజిత్, గ్రామ పెద్దలు,గ్రామ యువత... తదితరులు సమక్షంలో శుభ్రం చేయటం జరిగింది, మరియు బోర్ వెల్ ను కూడా మంజూరు చేసారు, వారందరికీ సొండిపూడి అంబేద్కర్ యువజన అభ్యుదయ కమిటీ సొసైటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఈ ఈ మెరిట్ టెస్ట్‌లో మెరిసిన బైపల్లి రణదీప్

సోంపేట ఫిబ్రవరి 01 ప్రభాతవార్త




ఈ ఈ మెరిట్ టెస్ట్ -2026 పోటీ పరీక్షల్లో శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం ఎర్రముక్కం ఉన్నత పాఠశాలకు చెందిన బైపల్లి రణదీప్‌కు తృతీయ బహుమతి లభించింది. ఫిబ్రవరి 1 విజయవాడలోని విబి విజ్ఞాన వేదికలో జరిగిన రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బైపల్లి రణదీప్ గుంటూరు అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అమితి. హనుమంతురావు చేతుల మీదగా అవార్డులు స్వీకరించారు. విద్యార్థి తండ్రి బైపల్లి మురళి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఓపెన్ విధానంలో జరిగిన ఈ పోటీ పరీక్షలో నెగ్గి బహుమతి పొందడం ఎంతో ఆనందంగా ఉందని మరిన్ని విజయాలు సాధించేందుకు విద్యార్థుల్లో ప్రేరణ కల్పించారని అవార్డుల కమిటీని కొనియాడారు. సదరు విద్యార్థి తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులు కావడం కోసమెరుపు.ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలోచీఫ్ గెస్ట్ లు అమితి హనుమంత, అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గుంటూరు మరియు జేఎన్టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ ఎస్ఆర్కెవి ప్రసాద్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం గుర్తింపునిస్తుంది : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కవిటి ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



విధి నిర్వహణలో అంకితభావం గుర్తింపునిస్తుందని ప్రభుత్వ విప్ డాక్టర్ బంధాల అశోక్ అన్నారు. శనివారం నాడు పదవీ విరమణ పొందిన తాసిల్దార్ బెహరా మురలీమోహన్‌ను ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్పు బెందాళం అశోక్ తో పాటు పలువురు తాసిల్దార్ మురలీమోహన్ ను ఘనంగా సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మురలీమోహన్రావు విధుల్లో అంకితభావంతో పనిచేసే కవిటి మండలంలో అందరి మన్ననలు పొందారని అన్నారు. అయినా పదవీకాలంలో మండలంలో ఉన్న ఉద్యోగులతో బేధాభిప్రాయాలు లేకుండా హెచ్చుతగ్గులు లేకుండా అందరినీ సమాన దృష్టితో చూస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు నేడు పదవి విరమణ పొందుతున్న మురలీమోహన్ ప్రజాసేవకు అంకితమై ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జి వెంకటేష్ మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్ ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్ పిఏసిఎస్ అధ్యక్షులు బాస్ దేవ్ ప్రధాన్, ఇన్చార్జి తాసిల్దార్ కృష్ణమూర్తి , ఐషు ఎస్సై రవివర్మ,ఆర్ఐ లోకనాథం, సీనియర్ అసిస్టెంట్ రమణమూర్తి, ఉషోదయ అధ్యక్షులు ఆ రంగి కృష్ణారావు మాజీ సర్పంచ్ ఆరంగి మధు ఉపాధ్యక్షులు బెందాళం చక్రి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, కార్యదర్శి పల్లాయి రుద్రయ్య , మాజీ అధ్యక్షులు అరంగి త్రివిక్రమ రావు, పుల్లయ్య లక్ష్మణమూర్తి,రైల్వే నెంబర్ శ్రీనివాసరావులో ఎంపీటీసీ సంతోష్ పట్నాయక్ లతోపాటు పలువురు వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనముగా లక్ష్మీ నరసింహ స్వామి 63వ వార్షికోత్సవం

జలుమూరు, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



మండలంలోని చిన్నదుగాం గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి 63వ వార్షిక కళ్యాణ (జాతర) మహోత్సవం ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, పురోహితులు వారి పేరు మీదుగా గోత్రనామాలు చదివి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం ఈ ఐదు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలాకి, చల్లవానిపేట పిఏసిఎస్ అధ్యక్షులు బైరి భాస్కరరావు, దుంగ స్వామిబాబు, సర్పంచి పీస పద్మావతి, గుండ మన్మధరావు, తర్ర పార్థివరా వు, గుండ రామకృష్ణారావు, గుండ సిమ్మన్న, సురపు సింహాచలం, కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీధిలో 9వ గ్రామీణ యూత్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ శ్రీ శ్రీ మీటదుర్గ సహిత మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణం 9వ గ్రామీణ యూత్ ఫెస్టివల్ పోస్టర్ను ఆదివారం సిధిలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 15 నుండి 19 వరకు ఐదు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి అని గేదెల జనార్ధనరావు తెలిపారు. ఫెస్టివల్‌లో భాగంగా యువతను ప్రోత్సహించేందుకు వివిధ క్రీడలు సాంస్కృతిక పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా. గేదెల రవి అసిస్టెంట్ ప్రొఫెసర్ చైర్మన్, మన్య ప్రగతి.మీనాక ఉమామహేశ్వర రావు, గేదెల వినయ్ ఆరిక శశికర్, నిమ్మక సాయి, ఆరిక కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సీసీ రోడ్డు పనులు

కంచిలి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త



కంచిలి మండలంలో ఎక్కల గ్రామంలో సుమారు 420మీటర్ల సీసీ రోడ్డు పనులు 24 లక్షలతో సెరవేగం గా జరుగుతున్న పనులు తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమం టీడీపీ కంచిలి మండలం అధ్యక్షులు మాదిన రామారావు, ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, స్టేట్ కార్యదర్శి హరిబాబు,కాతిల. చందు, కొణతాల. శివ,తల గాన. దామోదర్, కాతిల.వసంత్ తదితరులు పాలుగున్నారు. ఈ రోడ్డు కి కృషి చేసిన ఇచ్చాపురం శాసన సభ్యులు మరియు ప్రభుత్వం విప్ డాక్టర్ శ్రీ బేందాళం అశోక్ బాబు గారు కి ధన్యవాదములు తెలియజేసారు

## రూ. 8.15 లక్షలు చోరి చొత్తును పట్టుకున్న పోలీసులు

### - మూడు సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతున్న నింధితులు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 01 (ప్రభాతవార్త)



మండలంలోని జాతీయ రహదారి జర్జంగి ధరి గత మూడు సంవత్సరాలుగా దొంగ తనాలకు పాలుపడుతు తప్పించుకు తిరుగుతున్న 6గురు నిందితులను స్థానిక ఎసఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో కలిసి ఆదివారం మధ్యాహ్నం పట్టుకున్నారు. స్థానిక స్టేషన్‌లో టెక్కలి డీఎస్పీ డి. లక్ష్మణరావు విలేకర్ల సమావేశం నిర్వహించి నిధుతులను విలేకర్లుముందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా బోగాపురం, పుసపాటిరేగ మండలాలకు చెందిన ఎం. రాము, నెల్లి మోహనరావు, పోతుల శ్రీను, ఎం. నాగరాజు, ఎం. శ్రీనివాస్, నెల్లి రాఘుబాబులు వీరిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తలగించారు. వీరితో రాము ఎలక్ట్రికల్ పనులు బాగా తెలిసిన వాడు కావడంతో పలు మండలాలకు చెందిన విద్యుత్ ట్రాన్సుఫార్మర్‌కు చెందిన కాపర్, అల్యూమిన్యయం దొంగతనంగా తీసేవారు. అయితే పట్టుబడిన నిందితులనుంచి 607 కేజీలు రాగి, 20 కేజీలు సిల్వర్‌లును ఆరు సెల్‌పోన్లు స్వాదీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. అయితే కోటబొమ్మాళిలో ఎక్కువగా ఏడు కేసులు నమోదుకాగా లావేరు, జలుమూరు, టెక్కలి, మందస మండలాలలో వీరు పై మూడేసి చొప్పున్న కేసులు అలాగే జేఆర్ పురం రెండు, నందిగాం, ఎచ్చెర్ల, పాతపట్నం, కవిటి ఒక్కక్కటి కేసులు వీరిపై నమోదు అయ్యాయి. అయితే నిందితులు వారు వినియోగించే ఆటోను, ద్విక్రవాహనంపై ఎలాంటి అనుమానాలు లేకుండా నెంబర్లు కూడా కనిపించకుండా తిరిగేవారు. గ్రామ శివారు గల ట్రాన్సుఫార్మల్‌లు గుర్తించి దొంగతనాలకు పాల్పడి ఎక్కువ రేటు ఉన్నప్పుడు అమ్ముకోవాలని ఉద్దేశంతో దాచి ఉంచారు. అయితే ఆదివారం కూడా ఎక్కడెక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లును గుర్తించేందుకు రిక్కి వేస్తుంగా వారు పట్టుబడ్డారు.వీరు అరుగురు పైన కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని డీఎస్పీ తెలిపారు. వీరిని పట్టుకున్న ఎసఐ సత్యన్నారాయణ, కానిస్టేబుల్ బాలరాజు, చంద్రశేఖర్‌లను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో టెక్కలి రూరల్ సిఐ కె. శ్రీనివాసరావు ఉన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 01 (ప్రభాతవార్త)



నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 11 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 10,63,450 విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, వారి సంక్షేమం మరియు ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స అందించేందుకు అవసరమైనంత నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనేక నిరుపేద కుటుంబాల్లో ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని తెలిపారు. రాష్ట్రంలో వైద్య విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కింజరాపు హరివర ప్రసాద్‌తో పాటు నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రేమ అనే రెండు అక్షరాల భవిష్యత్తు చీకటిమయం..కేజీబీవీ దత్తత అధికారి చిరంజీవులు

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



ప్రేమ అనే రెండు అక్షరాలతో బంగారు భవిష్యత్తు చీకటిమయం చేసుకోవద్దని కస్తూరిబా బాలికల పాఠశాల దత్తత అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు. ఆదివారం సీతంపేట కేజీబీవీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకుంటున్న విద్యార్థినిలు లేనిపోని ప్రేమ అనే ఆకర్షణలకు లోనై బంగారు భవిష్యత్తు చీకటిమయం అవుతుందని బాల్య వివాహాల వల్ల నష్టపోతున్నారని తెలిపారు. పాఠశాలలో 8 9 10, ఇంటర్ మొదటి సంత్సరం, ద్వితియ సంత్సరం విద్యార్థినులకు విద్యార్థి దశలో ప్రేమ అనే రెండు అక్షరాలకు ఆకర్షితులైతే జీవితంలో జరిగే పరిణామాలపై దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎం.స్పందన, ఉపాధ్యాయులు డి.యమున, ఆర్.నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పై అంబటి అనుచిత వ్యాఖ్యలు క్షమాపణ చెప్పాలి.. ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆమదలవలస, ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త)



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో అంబటి రాంబాబు తీరుపై ఘాటుగా విమ ర్శించారు. రాజకీయాల్లో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమని కూన రవికుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నోరు పారేసుకున్న కారణంగానే ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, ఘోర పరాజయం ఎదురైనా అంబటి రాంబాబుకు సిగ్గు రావడం లేదని మండిపడ్డారు. వైసీపీ మళ్లీ బూతుల సంస్కృతిని రాజకీయాల్లోకి తెస్తూ రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేస్తోందని ఆరోపించారు. గొడవలు, హత్యలకు ప్రయత్నించే ధోరణిని ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని విమర్శించారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అంబటిని రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు. తన నోరును అదుపులో పెట్టుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

## ప్రేమ అనే రెండు అక్షరాల భవిష్యత్తు చీకటిమయం

### కేజీబీవీ దత్తత అధికారి చిరంజీవులు

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



ప్రేమ అనే రెండు అక్షరాలతో బంగారు భవిష్యత్తు చీకటిమయం చేసుకోవద్దని కస్తూరిబా బాలికల పాఠశాల దత్తత అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు. ఆదివారం సీతంపేట కేజీబీవీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చదువుకుంటున్న విద్యార్థినిలు లేనిపోని ప్రేమ అనే ఆకర్షణలకు లోనై బంగారు భవిష్యత్తు చీకటిమయం అవుతుందని బాల్య వివాహాల వల్ల నష్టపోతున్నారని తెలిపారు. పాఠశాలలో 8 9 10, ఇంటర్ మొదటి సంత్సరం, ద్వితియ సంత్సరం విద్యార్థినులకు విద్యార్థి దశలో ప్రేమ అనే రెండు అక్షరాలకు ఆకర్షితులైతే జీవితంలో జరిగే పరిణామాలపై దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎం.స్పందన, ఉపాధ్యాయులు డి.యమున, ఆర్.నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి ప్రమీల

ఆమదాలవలస, ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త)



మండలంలోని వంజంగి, కొత్తవలస, కంచరపు వానిపేట గ్రామాలకు చెందిన పలువురుకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి మాజీ ఎంపీపీ కూన ప్రమీల పంపిణీ చేపట్టారు. వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి అందించాలని పలువురు ఎమ్మెల్యే రవికుమార్ కు విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించారు. ఈ దరఖాస్తులు పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం సహాయనిధి మంజూరు చేశారు. కొత్తవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి అన్నపూర్ణ కు 1 లక్ష 36 వేల 596, కొమరగిరి మనోజ్ కు రూ. 52800, కలివరం పంచాయతీ కంచరపు వాని పేట గ్రామానికి చెందిన దవల కృష్ణకు రూ. 68,280 వంజంగి గ్రామానికి చెందిన మెండ రమణారావు కు రూ. 88516 పైడి భవాని కి రూ. 47700 రూపాయల విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కులను ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సతీమణి ప్రమీల అందజేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ సనపల డిల్లేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గురుగుబెల్లి అప్పలనాయుడు మాజీ సర్పంచులు గురుగుబెల్లి మోహనరావు, ఎండ అప్పలనాయుడు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసివై ఇచ్ఛాపురం నియోజకవర్గ కన్వీనర్‌గా బడ్డీ మురళి నియామకం

ఇచ్ఛాపురం,ఫిబ్రవరి 01 (ప్రభాతవార్త)



భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) శ్రీకాకుళం జిల్లా పరిధిలోని ఇచ్ఛాపురం నియోజకవర్గ కన్వీనర్‌గా బడ్డీ మురళిని నియమించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న బలమైన అనుబంధం, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, నిరంతర ప్రజాసేవను పరిగణలోకి తీసుకుని బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ కీలక బాధ్యతను ఆయనకు అప్పగించారు. ఈ నియామకం పట్ల బడ్డీ మురళి హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ లక్ష్యాలు, ఆశయాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పోరాటం చేయడమే తన ప్రధాన లక్ష్యమని, యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేస్తూ బిసివై పార్టీని ప్రజల మధ్యకు తీసుకెళ్లే బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని బడ్డీ మురళి స్పష్టం చేశారు.

## మన్యం నుంచి పట్నబాటపడుతున్న ఆదివాసీలు

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



సీతంపేట మన్యంలో ఉపాధి పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆదివాసీలు ఉపాధి పనులకు పట్టణ బాటపడుతున్నారు. ఆదివారం వీరంతా పనులు కోసం గుడివాడ ఏలూరు భీమవరం వ్యవసాయ పనులకు తరలి వెళ్లారు. ఆ ప్రాంతంలో రబి పంట రెండో వ్యవసాయ చేపల చెరువులు పనుల్లో ఉపాధి లభించడంతో ఈ ప్రాంతంలో ఉపాధి పనులు ప్రారంభం అయినంతవరకు ఆ ప్రాంతంలో వ్యవసాయ పనులు చేసుకోవడానికి వెళ్తున్నారు రోజుకు అన్ని ఖర్చులు పెట్టుకొని ఒక వ్యక్తికి 600 రూపాయలు కూలి లభిస్తుందని ఇక్కడ పనులు దొరకడం లేదని అందుకే ఆ ప్రాంతం వెళ్లడం జరుగుతుందని వెళ్తున్న ఆదివాసీలు స్పష్టం చేశారు.ఇక్కడ నుండి కూలీలు తీసుకువెళ్లడానికి ప్రత్యేక వాహన సౌకర్యం కూడా కల్పించారు.

## లక్షలు ఖర్చు వృధాగా పడి ఉన్న నీళ్లు ట్యాంకు

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



గిరిజనులు త్రాగునీటి అవసరాలు తీర్చడానికి ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేసినప్పటికీ దానిని వినియోగంలోకి తీసుకురావడంలో అధికారులు లు వైఫల్యం చెందారు. దీంతో గత ఏడు నెలలుగా వృధాగా మంచినీటి ట్యాంకు వదిలేసారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. కుడ్డపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న దిగువకారి మానుగూడ ఎగువకారి మానుగూడలో 200 ఆదివాసీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. వీరికి నీటి అవసరాలు తీర్చాలని ఉద్దేశంతో మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. అయినాప్పటికీ నీటి అవసరాలు తీర్చుకున్న వృధాగా పడి వేయడంతో ఆ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ సవర బాపయ్య అధికారులు తీరును తప్పుపడుతున్నాడు. వేసవి కాలం సమీపిస్తుండడం తాగునీటి అవసరాలు ఇబ్బందులు ఉంటాయని ఐటీడీఏ పీవో దృష్టిసారించి వృధాగా పడి ఉన్న మంచినీటి ట్యాంకు వినియోగంలోకి తీసుకురావాలనే కోరుతున్నారు.

## అంగన్వాడీలను మరింత బలోపేతం చేయాలి : ప్రభుత్వ విప్ బెందాల అశోక్

కవిటి ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)



అంగన్వాడీలను మరింత బలోపేతం చేయాలంటూ ప్రభుత్వ విప్పు డాక్టర్ బెందాళం అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం మునుపుట్టిక గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలతో పాటు బాలింతలకు కూలింతలకు అందిస్తే వారి ఆరోగ్యము మెరుగుపడుతుందని అన్నారు ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని గంటాపదంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం జనసేన సమన్వయకర్త దాసరి రాజు,మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్ వందల కృష్ణారావు ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్ పిఏసిఎస్ అధ్యక్షులు బాస్ దేవ్ ప్రధాన్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పిలి నాగమణి కుటుంబానికి అన్నపూర్ణ అమృతహస్తం

రామయ్యపుట్టుగ, ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)



మండలంలోని రామయ్యపుట్టుగ గ్రామానికి చెందిన కుప్పిలి నాగమణి కుటుంబానికి కుసుంపురం కేంద్రంగా పనిచేస్తున్న మాతృమూర్తి యువజన సేవా సంఘం అండగా నిలిచింది. అన్నపూర్ణ అమృతహస్తం పేరుతో నెలలకు సరిపడ నిత్యాసర సరుకులు అందించింది. ఆమె కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతుందని తెలిసి వైద్య పరీక్షలు నిమిత్తం రూ. 6000 నగదు అందజేసింది. కార్యక్రమంలో పూడి సత్యనారాయణ పాండవ శేఖర్ ,మోహన్, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలే ఇల్లు- వృత్తే దైవం

జలుమూరుఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)



పాఠశాలే ఇల్లు- వృత్తే దైవముగా భావించిన జలుమూరు మోడల్ స్కూల్ నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులు మెండ రామారావు. ఈయన ఉదయము పాఠశాలకు 8:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు బోధనా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉంటారు. అంకితభావంతో సెలవు దినాలలో సైతం పాఠశాలలోని మొక్కలను సంరక్షిస్తూ పాఠశాలను పరిశుభ్రముగా, ఆహ్లాదకరముగా సుందరముగా తయారు చేశారు. రెండు సంవత్సరముల క్రిందట మండలములోనే అపరిశుభ్రముగా ఉన్న పాఠశాలను నేడు రాష్ట్రస్థాయిలో జలుమూరు మోడల్ ప్రైమరీ స్కూల్ ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్ద గలిగారు అనటంలో సందేహం లేదు. ఆయన కృషి ఘ ణనీయమైనదని గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారులు కొనియాడుతూ ఉంటారు.

## కిడ్నీ రోగికి పూర్వ విద్యార్థుల వితరణ

కవిటి ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



కిడ్నీ రోగికి కవిటి ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1990 బి91 వ సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థులు ఆర్థిక సహకారాన్ని అందించిన సంఘటన ఆదివారం జరిగింది. మండలం డి జిపుట్టిగ పంచాయతీ వడ్డి జళు ్ళ పుట్టు గా గ్రామానికి చెందిన డోలాయి హరి ఇటీవల కిడ్నీ కిడ్నీ వ్యాధి బారినపడి అనేక సమస్యలతో సతమతమవుతున్నాడు. సమాచారం తెలుసుకున్న పూర్వ తోటి విద్యార్థులు ఆదివారము నాడు గ్రామానికి వెళ్లి హరికి 10000 రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా నీకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

## మద్దువలసలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం

మద్దువలస, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

జగన్నాధవలస గ్రామం మద్దువలస పంచాయతీ పర్యాటక ప్రాంతంలో 31 అడుగులు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం జరుగుచున్నది. ఈ ఆలయం రాజాం నియోజకవర్గంలో అతి పెద్ద విగ్రహంగా గుర్తించబడుతుంది ముఖ్యంగా ఆలయ సమీపంలో పాండవుల కొండ బోడికొండ సంజీవ్ కొండ మరియు మద్దువలస రిజర్వాయర్ అనుకొని ఉన్నవి పైవన్నీ యూ పర్యాటక ప్రాంతంగా గుర్తించబడినవి. ముఖ్యంగా ఈ ఆలయ నిర్మాణానికి జగన్నాధవలస గ్రామ ప్రజలు మరియు గ్రానైట్ కంపెనీ వారు ఇతరులు ధన సహాయముతో నిర్మించబడుతున్నది సత్తిరాజు ఎల్ఐసి ఏజెంట్ జగన్నాధవలస ఆలయ నిర్మాణం దగ్గర తెలిపారు

ong-8_ong-8.qxd 2/2/2026 12:45 AM Page 1



## నిలబెట్టుకున్న నమ్మకం.. నేరాన్ని అడ్డుకున్న సిటీ పోలీస్

- ఆపదలో ఉన్న మహిళకు అండగా నిలిచిన విశాఖపట్నం సిటీ పోలీసులు
- మోసగాడి ఆట కట్టించిన సీపీ డా శంఖబ్రత బాగ్చి



**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ మహిళను మోసం చేయాలన్న నేరస్థుడి కుట్రను విశాఖపట్నం సిటీ పోలీసులు చాకచక్యంగా భగ్నం చేశారు. బాధితురాలి ఫోన్ కాల్‌కు తక్షణమే స్పందించిన నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిఐ దివాకర్ యాదవ్ తన బృందంతో రంగంలోకి దిగడంతో ఓ పెను ప్రమాదం తప్పింది. నగరానికి చెందిన ఓ మహిళ భర్త అనారోగ్యంతో మంచాన పడగా, కుమార్తె కూడా సమస్యల్లో ఉండటంతో తీవ్ర మానసిక ఆందోళనలో ఉంది. ఆమె వద్ద విలువైన ఆస్తి ఉండటాన్ని గమనించిన అజ్జాడ బాలకృష్ణ అనే వ్యక్తి, తాను సెక్యూరిటీ గార్డునని చెప్పుకుని సహాయం చేస్తానని నమ్మబలికి ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. అయితే అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన మహిళ అప్రమత్తమై నేరుగా నగర పోలీసు కమిషనర్‌ను ఫోన్ ద్వారా ఆశ్రయించింది. బాధితురాలి గోడు విన్న సీపీ డా. శంఖబ్రత బాగ్చి వెంటనే విచారణకు ఆదేశించారు.దీంతో ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అజ్జాడ బాలకృష్ణ సామాన్యుడు కాదని, 2010లో ఇద్దరు చిన్నారుల హత్య కేసులో దోషిగా తేలి పదేళ్ల జైలు శిక్ష అనుభవించిన నేరచరిత్ర ఉన్న వ్యక్తిగా గుర్తించారు. జైలు నుంచి విడుదలైన అనంతరం చిరునామా మార్చుకుని, నిస్సహాయులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నట్టు పోలీసులు తేల్చారు. సీపీ ఆదేశాలతో మహారాణిపేట పోలీసులు బాలకృష్ణను బైండోవర్ చేసి, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ ఇచ్చారు. తక్షణ చర్యలతో తన కుటుంబాన్ని పెను ప్రమాదం నుంచి కాపాడినందుకు బాధితురాలు భావోద్వేగానికి గురై పోలీసు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు."మీపై పెట్టుకున్న నమ్మకం నిజమైంది సార్.. మమ్మల్ని నరకం నుంచి కాపాడారు" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా సిటీ పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. అపరిచితులను నమ్మే ముందు వారి వివరాలు పూర్తిగా పరిశీలించాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఆస్తిపాస్తుల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. నగర ప్రజలు తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా 79950 95799 నంబరుకు తెలియజేయాలని సీపీ శంఖబ్రత బాగ్చి సూచించారు.

## అన్ని వర్గాలకూ మేలు చేసేలా కేంద్ర బడ్జెట్

- రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి హర్షం



**గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 202627 వార్షిక బడ్జెట్ దేశాన్ని ఖివికసిత్ భారత్ఖి దిశగా పయనింపజేసేలా ఉందని రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి కొనియాడారు. ఆదివారం బడ్జెట్ ప్రతిపాదనలపై స్పందించిన ఆయన, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు ఆదాయపు పన్నులో ఊరటనివ్వడం,పన్ను నిబంధనలను సరళీకరించడం హర్షణీయమన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం ఏఐ ఆధారిత పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయడం భవిష్యత్ భారత్ నిర్మాణానికి దిక్సూచిలా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎంఎస్ఎంఈలు, తయారీ రంగానికి అవసరమైన క్రెడిట్ సౌకర్యాలు కల్పించడం ద్వారా పారిశ్రామికాభివృద్ధి మరింత ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ ఒక బలమైన పునాది అని శ్రీరామమూర్తి స్పష్టం చేశారు.

## ఆరోగ్య అవగాహనపై పెన్ స్కూల్ చిన్నారుల మినీ మారథాన్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

నగరంలోని ఆర్కే బీచ్ వద్ద ఆదివారం పెన్ స్కూల్ ఆధ్వర్యంలో పిల్లల్లో ఆరోగ్య అవగాహన, శారీరక దృఢత్వం మరియు మనోహరత్వం పెంపొందించాలన్న లక్ష్యంతో మినీ మారథాన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్ స్కూలుకు చెందిన చిన్నారులు మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరముల వయసు గల 301 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ రాధాకృష్ణ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి జెండా ఊపి మారథాన్ను ప్రారంభించారు. మారథాన్ వైఎంసిఏ నుండి అంబికా సీ గ్రీన్ వరకు బీచ్ రోడ్డును అనుసరించి సాగింది. పిల్లల ఆరోగ్యం పై, శారీరిక దృఢత్వం పై అవగాహన కలిగించే నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పరుగులు తీశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షురాలు అనిత పెరేరా మేడం మాట్లాడుతూ పిల్లలు నిత్యం వ్యాయామం చేయడం ద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా మారుతారని చరవాణి వినియోగాన్ని తగ్గించి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు హేయం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత హేయమని, బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని టీడీపీ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, మరి జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ శ్రీమతి తిరుమల దేవి చక్రవర్తి 33 వ వార్డు పార్టీ ఆఫీసులో హెచ్చరించారు. చక్రవర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోలికొస్తే తాట తెస్తామని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. అసభ్య వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. క్షమాపణ చెప్పేవరకు రాజకీయంగా, ప్రజాస్వామ్యంలో పోరాటం కొనసాగిస్తామని విల్లూరి డాక్టర్ చక్రవర్తి హెచ్చరించారు.

## లక్ష్మణ్ దేవ్‌ను అభినందించిన ఎంపీ శ్రీ భరత్





**విశాఖపట్నం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త**

ప్రాచీన విద్య కర్రసామును నేటి విద్యార్థులకు నేర్పిస్తున్న బి. ఎ లక్ష్మణ్ దేవ్ ను విశాఖ ఎంపీ శ్రీ భరత్ అభినందించారు. ఏయూలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ పార్క్ లో అనేక ఏళ్ల నుండి విద్యార్థులకు కర్ర సాము కత్తి సాము విద్య నేర్పించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేసి నేటి తరానికి అందిస్తున్నారన్నారు. సుమారు 40 మంది ట్రైబల్ విద్యార్థులకు కీ కర్రసాము ట్రైనింగ్ జరిగిందని చెప్పారు.

## సింహాద్రి అప్పన్నను సేవలో రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు



**గోపాలపట్నం ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ప్రజల ఆధ్యాత్మిక ఆధారంగా, భక్తుల కోర్కెలను తీర్చే దివ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచల శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు ఆదివారం ఉదయం సకుటుంబ సమేతంగా దర్శనం చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ పర్యవేక్షణలో ఆలయ అధికారులు కమిషనర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి బి. సత్య శ్రీనివాస్ పి.ఆర్.ఓ నాయుడు, అర్చక స్వాములు నాదస్వర మంగళ వాయిద్యాలనడుమ వేదమంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం అందించారు. ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం కమిషనర్ దంపతులు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి భక్తిశ్రద్ధలతో గర్భగుడికి ప్రవేశించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, స్వామివారి దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించి ఆధ్యాత్మిక పరవశాన్ని అనుభవించారు. దర్శనానంతరం వేద పండితులు కమిషనర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రంతో కమిషనర్‌ను ఘనంగా సత్కరించి, స్వామివారి జ్ఞాపికగా స్వామివారి ఫోటో ప్రసాదాలు అందజేశారు.

## భక్తి పారవశ్యంతో సాగిన శ్రీ కృష్ణ అర్పణం

ఆనందపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠ మందిరంలో నిర్వహించిన శ్రీకృష్ణార్పణం కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో హరే కృష్ణ వైకుంఠంలో శ్రీ శ్రీ రాధా మధన మోహన్ మందిరంలో ఆదివారం నాట్యరాదానా ఆర్ట్స్ అకాడమీ కళాకారులు నంబాల జ్యోతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ లీలలు నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను డాక్టర్ నిష్కించిన భక్త దాస అభినందిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి కార్యక్రమాలు రూపొందించామని చెప్పారు.

## వైభవంగా మాఘ పౌర్ణమి వేడుకలు

**మాధవధార ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**





ఎంతో విశిష్టత కలిగిన మాధవధారలో గల లీలా మాధవస్వామి దేవాలయంలో ఆదివారం వైభవంగా మాఘ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సనపల వరహానరసింహం,సనపల శ్రీనివాసం,సనపల గోవింద,సనపల రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో మాఘ మాసంలో వచ్చే రెండవ ఆదివారం,మాఘ పౌర్ణమి సందర్భంగా మాధవస్వామి ఆలయం వద్ద వేకువ జాము నుంచే విశేష పూజలు నిర్వహించారు.వేకువ జాము నుంచే వేలాది మంది భక్త జనం పోటెత్తారు.ఏటా మాఘమాసంలో ఈ ఆలయంలో ఉత్సవాలు జరగడం సంప్రదాయంగా వస్తోంది.తెల్లవారు జాము నుంచి మాధవధార జలదార వద్ద పుణ్యస్నానాలతో జలధార ప్రాంతం అంత జనసంద్రంగా మారి కొలహాలంగా మారింది.మాఘమాసం రెండవ ఆదివారం,పౌర్ణమి కావడంతో ఒరిస్సా,విజయనగరం, ఉమ్మడి విశాఖ జిల్లాల నుండి స్వామి వారిని దర్శనం కోసం భక్త జనం వేలాదిగా తరలి వచ్చి లీలా మాధవ స్వామి వారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో సనపల సూర్యనారాయణ, అన్నపూర్ణ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు సనపల సత్యనారాయణ,పద్మావతి దంపతుల దంపతులు ఉదయం సుమారు 1500 మంది భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.మధ్యాహ్నం చౌదరి రమేష్,పద్మశ్రీ దంపతులు 2000 మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సనపల బంగార్రాజు,51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పాల్గొని వారి చేతులు మీదుగా అన్నసమారాధన ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ పురాణాలు ప్రకారం మాఘ పౌర్ణమి రోజున తెల్లవారు ఝామున వెళ్లి సముద్రస్నానము,జలధార స్నానం చేయడం మంచిదని,మాఘమాసం,కార్తీక మాసం,వైశాఖ మాసలలో దేవతారాధన మరింత శ్రేష్టమైనదన్నారు.ఈ రోజున ఏ నియమాన్ని పాటించినా అది విశేష ఫలితం ఇస్తుందని భక్తుల విశ్వాసం అని పేర్కొన్నారు.సాయంత్రం నుంచి ఉత్సవ విగ్రహాలను మాధవధార పురవీధులలో తిరువీధి నిర్వహించారు. భక్తులు తిరువీధిలో స్వామిని చూసి పులకరించిపోయారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది,దేవస్థానం సిబ్బంది,మాధవధార గ్రామ స్థానికులు పలు ఏర్పాట్లు చేసి పర్యవేక్షణ చేసారు. ఈ కార్యక్రమంలో సనపల సత్యనారాయణ,పద్మవతి,పప్పల వరహానరసింహం, పప్పల సునీత,మూల రాము,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పిన్నాకిల్‌లో జూమ్ ఎండోస్కోపీపై జాతీయ వర్క్ షాప్

- ముఖ్య అతిథిగా లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పూరందేశ్వరి



**ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

రిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న పిన్నాకిల్ హాస్పిటల్స్‌లో శనివారం క్యాన్సర్‌ను వ్యాపించే ముందే గుర్తించే ప్రాణరక్షక సాంకేతికతలపై కేంద్రీకృతమైన న్యారో బ్యాండ్ ఇమేజింగ్, జూమ్ ఎండోస్కోపీపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్కుషాప్ కు ముఖ్య అతిధిగా లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి హాజరై ఆమె చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిన్నాకిల్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ కుమార్ కొర్రపాటి మాట్లాడుతూ.. సాధారణ ఎండోస్కోపీలు వైట్ లైట్‌ను ఉపయోగిస్తే, ఈ వర్క్‌షాప్‌లో చర్చించిన (ఎన్బిఐ), జూమ్ ఎండోస్కోపీ సాంకేతికతలు జీర్ణవ్యవస్థకు హైడెఫినిషన్ మైక్రోస్కోప్‌లా పనిచేస్తాయని, ఎన్బిఐ ప్రత్యేక కాంతి ఫిల్టర్లను ఉపయోగించి దాగి ఉన్న క్యాన్సర్ కణాలు, రక్తనాళాలను స్పష్టంగా చూపిస్తుందని, జూమ్ ఎండోస్కోపీ కడుపు, పేగుల పొరలను రియల్ టైమ్‌లో సూక్ష్మస్థాయిలో పెద్దదిగా చూపిస్తుందని, ఈ రెండు సాంకేతికతలు కలిసి క్యాన్సర్‌ను అత్యంత ప్రారంభ దశలోనే గుర్తించడానికి సహాయపడతాయని తెలిపారు. దీని వల్ల పెద్ద శస్త్రచికిత్సలు లేదా పునరావృత పరీక్షల అవసరం తగ్గి, చికిత్స మరింత సులభంగా మారుతుందన్నారు. జపాన్‌లోని ఒసాకా ఇంటర్నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డా. నోరియా ఉయెడో ఆన్‌లైన్ లెక్చర్ ఇచ్చారని తెలిపారు. ఈ తరహా వర్క్ షాప్ ఆంధ్ర ప్రదేశ్ లో తొలిసారిగా నిర్వహించడం జరిగిందని, రోగులకు మెరుగైన ఫలితాలు, ప్రపంచంలోని ఉత్తమ సాంకేతికతను అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పుణేకు చెందిన డా. అమోల్ బాపాయే, హైదరాబాద్ ఎఐజీ కు చెందిన డా. జహీర్ నబీ పాల్గొన్నారు.

## ముస్తఫా ముస్లిం సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయం

- నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చీ

**ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. ఈ మేరకు ఆదివారం ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే పలు సేవాకార్యక్రమాల్లో భాగంగా ఆరిలోవ డ్రైవర్స్ కోలని షాదీఖానాలో పేదలకు ఉచితంగా దుపట్ల పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విచ్చేసి ఆయన చేతులు మీదుగా పేద మహిళలకు, వృద్ధులకు దుప్పట్లను పంపిణి చేశారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కాలిషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల ట్వైకాండో ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. చిన్నతనం నుండే ఆత్మరక్షణ విద్యను అభ్యసిస్తున్న బాలికలను సీపీ అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. ఈ తరహా సేవలు మరింతమందిని ప్రేరేపించి సేవకులుగా మారుస్తాయన్నారు. భవిష్యత్ లో అసోసియేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా విద్యార్థులకు ఉన్నతమైన విద్యావకాశాలు అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాకి గంగరాజు, ముగడ రాజారావు, విశిష్ట అతిధులు హాజీ అబ్బాస్ హుస్సేన్, అహ్మద్, హాజీ హబీబ్, యాసిన్ బాబా, మహ్మద్ అబ్దుల్ సహా అసోసియేషన్ సభ్యులు, కమల్ భాషా, అక్బర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల తీర్థ మహోత్సవ పత్రికా ఆవిష్కరణ

**గాజువాక,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డు పరిధిలోని హరిజన జగ్గయ్య పాలెంలో రానున్న ఫిబ్రవరి 14వ తేదీన నిర్వహించ తలపెట్టిన శ్రీ సీతారాముల పరస తీర్థ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. హరిజన జగ్గయ్యపాలెం అరుంధతీ సేవ సంఘం ప్రతినిధులు 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా తీర్థ మహోత్సవ పత్రికను విడుదల చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. భక్తులందరూ ఈ తీర్థ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సేవా సంఘం సభ్యులు పెట్లి అప్పారావు, పెట్లి రవికుమార్, తెగేటి రాము, రమణ, పెద్దాడ రాజు, కణితి కోటిశ్వరరావు, కొత్తలంక భాస్కరరావు, ఆనంద్, జి కళ్యాణ్ రామాంజనేయులు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సంస్థలో.. ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**



వీఎంఆర్డీఏ మాజీ ఛైర్మన్, స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు 65వ జయంతి సందర్భంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సహకారంతో ద్రోణంరాజు శ్రీవత్సవ ఆధ్వర్యంలో ఆదివారం వన్ టౌన్ లో వున్న స్వామి వివేకానంద సంస్థలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, మరో 30 మందికి ఉచితంగా సర్జరీ చేయడానికి ఎంపిక చేసారు. అనంతరం జరిగిన అన్న దానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తైనాల విజయకుమార్, సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల దేవానరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షులు పేడాడ రామణికుమారి, స్వామి వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, కార్పొరేటర్లు బిపిన్ జైన్, వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జాన్ వేస్లీ, పల్లా దుర్గారావు, వంకాయల తాతాజీ, మాజీ కార్పొరేటర్లు జగ్గూపిల్లి అప్పలరాజు, సంస్థ అధ్యక్షులు సురాడ అప్పారావు, వార్డు ప్రెసిడెంట్లు, అనుబంధ సంఘాల నాయకులు, దక్షిణ నియోజకవర్గ సీనియర్ నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్: కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే"మీ కోసం" కాల్ సెంటర్ 1100 సేవలు, వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## అధునాతన సాంకేతికకు కిమ్స్ పెద్దపీట

- విజయవంతంగా అంతర్జాతీయ సదస్సు.. దేశ, విదేశాల నుండి 300పైగా హాజరు

**విశాఖపట్నం, ప్రభాతవార్త**




కిమ్స్ హాస్పిటల్స్, సీతమ్మధారా, కిమ్స్ ఐకాన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో అడ్వాన్స్డ్ పల్మనరీ నోడ్యూల్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన నిపుణులతో పాటు దేశవ్యాప్తంగా 300 మందికి పైగా పల్మనాలజిస్టులు, వైద్యులు, ఆంకాలజిస్టులు హాజరయ్యారు.ఈ సమావేశంలో ఊపిరితిత్తుల్లో ఏర్పడే నోడ్యూల్స్ (ఊపిరితిత్తుల్లో ఏర్పడే గడ్డలు)ను గుర్తించడం, చికిత్స చేయడంలో ఆధునిక విధానాలపై చర్చించారు. రేడియల్ ఎండోబ్రోంకియల్ అల్ట్రాసౌండ్ (నితీగెళీ), కోన్ బీమ్ కంప్యూటెడ్ టోమోగ్రఫీ, బాడీ విజన్ నావిగేషన్, ఆగ్మెంటెడ్ ఫ్లోరోస్కోపీ, రోబోటిక్ బ్రోంకోస్కోపీ, బ్రోంకోస్కోపిక్ ట్రాన్స్‌పారెంకైమల్ నోడ్యూల్ యాక్సెస్ (తీగిశివితి), క్రయో బయాప్సీ, రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి అత్యాధునిక నిర్ధారణ, చికిత్సా పద్ధతులపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ విశాఖట్నంకు చెందిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ కన్సల్టెంట్ డా. భారత్ చుక్క, డా. కెఎస్. ఫణీంద్రలు మాట్లాడుతూ, ఊపిరితిత్తుల నోడ్యూల్స్‌ను తొలిదశలోనే ఖచ్చితంగా గుర్తించడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. వేగంగా మారుతున్న సాంకేతికతను రోజువారీ వైద్య విధానాలతో అనుసంధానం చేయడమే ఈ సదస్సు లక్ష్యమని చెప్పారు.సదస్సులో భాగంగా కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధారలో ఊపిరితిత్తుల బయాప్సీల కోసం కోన్ బీమ్ సీటీ సదుపాయం అందుబాటులోకి వచ్చినట్లు ప్రకటించారు. ఈ సదుపాయం కలిగిన తొలి ఆస్పత్రిగా ఆంధ్రప్రదేశ్ లో కిమ్స్ హాస్పిటల్స్ నిలిచిందన్నారు. దీని ద్వారా ఊపిరితిత్తుల నోడ్యూల్స్ నిర్ధారణలో మరింత ఖచ్చితత్వం, భద్రత సాధ్యమవుతుందని వైద్యులు తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని తెలిపారు. ఈ సదస్సులో కిమ్స్ ఐకాన్ ఎండీ డా. సతీష్ కుమార్ పెతకంశెట్టి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. టి. సాయి బలరామకృష్ణ, కిమ్స్ వైజాగ్ రీజినల్ సీఈఓ డా. నాగేష్, మెడికల్ డైరెక్టర్ డా. గోపాలరాజు, డా. రవీంద్రబాబు, అంతర్జాతీయ ఫ్యాకల్టీ డాక్టర్ పిపెటియస్ క్వా (వుడ్‌ల్యాండ్స్ హెల్త్, సింగపూర్), డాక్టర్ చింగ్ కై లిన్ పాల్గొన్నారు.

## చంద్రబాబు జోలికొస్తే సహించేది లేదు

- అంబటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానం: కర్రి సాయికృష్ణ

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన పరుష, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ తెలిపారు. మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయికృష్ణ మాట్లాడుతూ, రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమైనవేనని, అయితే వ్యక్తిగత దూషణలు మరియు అసభ్య పదజాలం ఉపయోగించడం సభ్య సమాజం తలదించుకునేలా చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవిని అవమానించే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థపైనే దాడి చేసినట్టేనని పేర్కొన్నారు. నాయకులు రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం దురదృష్టకరమని సాయికృష్ణ విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయటమే కాకుండా పెట్టుబడులు, అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న సమయంలో ఇలాంటి అనవసర వివాదాలు సృష్టించడం ప్రజలకు నష్టం కలిగిస్తుందని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆరోగ్యకరమైన చర్చలు జరగాలని, విధానాలపై విమర్శలు చేయవచ్చుగానీ వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. అసభ్య పదజాలంతో రాజకీయ చర్చను దిగజార్చడం వల్ల ప్రజల్లో రాజకీయాలపై విరక్తి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సభ్య సమాజం ఇటువంటి చర్యలను సహించదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశం లో మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, కార్పోరేషన్ డైరెక్టర్లు భీమరశెట్టి శ్రీనివాసరావు, దొక్కా నాగభూషణం, క్లస్టర్ ఇంచార్జులు శంకర్, దొడ్డి రమేష్, ఉల్లింగల గోవింద్, పెతకం శెట్టి రాజు నాయుడు, ఎంవీఆర్ నాయుడు, మల్ల శేషు, దొడ్డి సాంబశివ, భీసెట్టి నగేష్, ఎదురు రామ అప్పల నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ పునర్వినియోగంపై అవగాహన శిబిరం

**ఆనందపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



మండలంలోని ముచ్చర్లలో ఆదివారం విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా శిబిరంలో భాగంగా పొడి, తడి వ్యర్థాలను పారవేసే పద్ధతులను వివరించారు. ప్రమాదకరమైన, బయోడిగ్రేడబుల్ వ్యర్థాల రీసైక్లింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గ్రామ పరిసరాలను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తొలగించారు. అనంతరం కలరా, మలేరియా, డెంగ్యూ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి దూరంగా ఉండటానికి వ్యర్థాల నిర్వహణ (పొడి, తడి చెత్త) గురించి గ్రామస్తులకు వివరించారు. అందరూ అవగాహన కలిగిఉంటే పరిశుభ్రతను కాపాడుకోవచ్చని ప్రజలకు వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామిని, పి.దుర్గ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## సమాజాభివృద్ధిలో పాత్రికేయులది కీలక పాత్ర

**ఆనందపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



సమాజాభివృద్ధిలో పాత్రికేయులు కీలక పాత్ర పోషించాలని ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి చెప్పారు. ఆనందపురం మండలం వేములవలసలో ఉన్న ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఆనందపురం ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జంగం జోషి మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గాలను చూపాలన్నారు. గ్రామీణ వైద్యుల సేవలను వెలుగులోకి తీసుకువచ్చేది పత్రికలేనని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా పత్రికలు నిలుస్తున్నాయని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డబ్బీర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి దొంతల చిన్న శ్రీను, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రెడ్డి విజయ్ లక్ష్మయ్య, కోశాధికారి రౌతు నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందించి గ్రామీణ వైద్యులు సమాజం పట్ల తమకు గల బాధ్యతాలను నెరవేర్చు తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ అడ్వైజర్, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ కార్యదర్శి కోన ప్రకాష్, జోనల్ కోశాధికారి పచ్చిపులుసు కనకారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, జె. నాగేశ్వరరావు, పడాల వినోద్ కుమార్, గొట్టుముక్కల రఘు, శ్రీనివాస్, వాసు, పద్మ, సరస్వతి, కేశవ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఎరుకొండ అప్పలరాజు, కార్యదర్శి దళాయి శివ, సభ్యులు రెడ్డి విజయ రామయ్య, నరసింహ మూర్తి, ఉప్పాడ నవీన్, వెన్ని అప్పల రాజు, ముడసల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్‌ని ప్రకటించిన అపోలో

**ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

బోయే హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్‌ను అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి ప్రకటించారు. అపోలో ఆరోగ్య వ్యవస్థను రూపొందించడానికి బాధ్యత వహిస్తుందని, బాధ్యతాయుతమైన ఏ ఐ, కొలవగల భద్రతా ఫలితాలలో ఎంకరేజ్ చేయబడిందన్నారు. ఈ మేరకు అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ హెల్త్ డైలాగ్ (ఐ హెచ్ డిక్) 2026 శనివారం ముగిసింది. అపోలో యొక్క తదుపరి దశ సాంకేతికతతో కూడిన పరివర్తనను ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజులలో 27 వేల మందికి వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో చేరారన్నారు. గ్లోబల్ వాయిస్‌ల థీమ్‌తో ఒక విజన్. ఇందులో హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్ త్వరలో రాబోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య రంగానికి చెందిన పలువురు జాతీయ అంతర్జాతీయ నిపుణులు, ఆయా రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.